




# న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com






సంపుటి : 21 | సంచిక : 364 వెల : 4 బుధవారం 11 డిసెంబర్ 2024 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12

## మరోసారి హస్తినకు
# సీఎం రేవంత్

- పలువురు కేంద్ర మంత్రులను కలిసే అవకాశం
- రాష్ట్రానికి రావాల్సిన నిధుల గురించి చర్చించే అవకాశం
- గ్రాంట్ల విడుదల చేయాలనీ కేంద్ర మంత్రులను కోరే అవకాశం



**హైదరాబాద్,డిసెంబర్ 10:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీ పర్యటనకు వెళ్తున్నారు. ఈసారి ఒంటరిగా కాకుండా.. కుటుంబ సమేతంగా హస్తినకు వెళ్తున్నారు రేవంత్ రెడ్డి. మొదట ఢిల్లీకి వెళ్లి.. అటు నుంచి రాజస్థాన్‌లోని జైపూర్‌కు వెళ్లనున్నారు. 11, 12, 13 తేదీల్లో సీఎం రేవంత్ రెడ్డి.. అక్కడే ఉండనున్నట్టు అధికారిక వర్గాలు

మిగతా 2లో...

## 17న తెలంగాణలో
# రాష్ట్రపతి పర్యటన



**హైదరాబాద్,డిసెంబర్ 10:** ఈ నెల 17 నుంచి తెలంగాణలో రాష్ట్రపతి పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో సమావేశ మయ్యారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా ఈ నెల 17 నుంచి 21 వరకు రాష్ట్రపతి హైదరాబాద్‌లో ఉంటారని సీఎస్ తెలిపారు. రాష్ట్రపతి పర్యటనను సంతృప్తికరంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. తగిన రీతిలో విస్తృత ఏర్పాట్లు చేయాలని అధికారులను శాంతికుమారి ఆదేశించారు. పాములు పట్టేవారిని నియమించి పాము పట్టే పనిని ముందుగానే పూర్తి చేయాలని అటవీశాఖ అధికారులకు సూచించారు. రాష్ట్రపతి నిలయంలో 24 గంటలూ పాములు పట్టే బృందాన్ని ఏర్పాటు చేయాలని సీఎస్ ఆదేశించారు. అలాగే, GHMC సమన్వయంతో

మిగతా 2లో...

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం
# ప్రజా ప్రభుత్వం

- ఎన్ని ఇబ్బందులొచ్చినా ప్రజావాణి కొనసాగిస్తాం
- కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం 70 ఏళ్లు వెనక్కి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**/హైదరాబాద్,డిసెంబర్ 10:** ప్రజావాణి కార్యక్రమాన్ని భవిష్యత్తులో మరింత మెరుగుపరుస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేసిన ఏడాది పూర్తయిన సందర్భంగా లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. వారి నుంచి పలు సూచనలు స్వీకరించారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం 70

మిగతా 2లో...



## గ్రూప్ 2 పరీక్షలు యథాతథం

- వాయిదాకు హైకోర్టు నిరాకరణ

**/హైదరాబాద్,డిసెంబర్ 10:** తెలంగాణ గ్రూప్ 2 పరీక్షలు మరో నాలుగు రోజుల్లో జరగనున్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే హాల్ టికెట్లు కూడా టీజీపీఎస్సీ విడుదల చేసింది. అయితే గ్రూప్ 2 పరీక్ష వాయిదా వేయాలని కోరుతూ కొందరు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. వీటిని సోమవారం విచారించిన హైకోర్టు వాయిదాను తిరస్కరించింది. డిసెంబరు 15, 16 తేదీల్లో జరగనున్న పరీక్షలకు ఇప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని, ఈ పరిస్థితుల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది.

మిగతా 2లో...

# కేటీఆర్ ఇప్పుడు ఒక ఎమ్మెల్యే మాత్రమే

- కేటీఆర్, కవితకు కుక్క కూడా ఓటు వేయదు
- బీజేపీ ఎంపీ అర్వింద్ తీవ్రవ్యాఖ్యలు



**హైదరాబాద్,డిసెంబర్ 10:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బీజేపీ నేత, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈరోజు ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ... కేటీఆర్, కవితలకు వచ్చే ఎన్నికల్లో కుక్క కూడా ఓటు వేయదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ ఇప్పుడు ఒక ఎమ్మెల్యే మాత్రమేనని గుర్తుంచుకోవాలని సూచించారు. తాను ఎప్పుడూ ఫైర్ బ్రాండ్‌నే అని మీడియా ప్రతినిధులు అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. నా బండి నా చేతిలోనే ఉందని... సమయాన్ని బట్టి తాను గేర్ మారుస్తానని, అప్పుడే స్పీడ్ మారుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో తెలంగాణ తల్లి విగ్రహం పేరుతో పిచ్చి రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు.

మిగతా 2లో...

## ఇది ప్రజాపాలన కాదు..
# ప్రజాపీడిత పాలన

- కాంగ్రెస్ ఒక్క హామీని సక్కగా నిలబెట్టుకోలేదు : కేటీఆర్



**హైదరాబాద్,డిసెంబర్ 10:** కాంగ్రెస్ ఎలాగైనా అధికారంలోకి రావాలని ఇష్టంవచ్చినట్లు హామీలు ఇచ్చి ఇప్పుడు అమలు చేయటానికి నానా కారణాలు చెబుతుందని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. ఇది ప్రజా పాలన కాదు.. ప్రజా పీడిత పాలన అని మాజీ మంత్రి కేటీఆర్ మండి పడ్డారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజల వేదన అరణ్య రోదనగానే మిగిలిందని విమర్శించారు. రైతులను చెరబట్టారని, పేదల ఇండ్లు కూలగొట్టారని ధ్వజమెత్తారు. రైతుబంధు ఎత్తేశారని, రైతు బీమాకు పాతరేశారని, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ మాయం చేశారని, అమ్మవడిని ఆగం చేశారని దుయ్యబట్టారు. నిరుద్యోగుల ఉసురు పోసుకున్నారని, ఏక్ పోలీస్ అన్న పోలీసులను అణగదొక్కారని చెప్పారు. హామీల అమలు అడిగిన ఆడబిడ్డలు, ఆశాలను అవమానించారని మండి పడ్డారు. టీఎస్ టీజీగా చేసి చార్మినార్, కాకతీయ కళాతోరణాలను తొలగించారన్నారు. తెలంగాణ బిడ్డలు లాఠీలకు, తూటాలకు ఎదురొడ్డి ఆత్మ బలిదానాలతో ఉద్యమిస్తు న్నప్పుడు.. సమైక్య వాదుల పంచనచేరి వంచన చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార అహంకారంతో ఇప్పుడు ఏకంగా అమ్మనే మా ర్చారని విమర్శించారు. చరిత్రను చెరిపేస్తామన్న భ్రమలో తెలంగాణ ప్రజలను ఏమారుస్తాం అనుకుంటే పొరపాటేనని చెప్పారు. తెలంగాణ అన్నీ గమనిస్తున్నది, కాలంబు రాగానే కాటేసి తీరుతుందన్నారు.

## ఆటో డ్రైవర్లకు రూ.10 లక్షల ఇన్సూరెన్స్

- ఏడాదికి రూ.5000, ఆడపిల్లల పెళ్లిళ్లకు రూ.1 లక్ష సాయం
- ఆటో డ్రైవర్లపై అరవింద్ కేజ్రీవాల్ హామీల వర్షం



వివరాలు 2లో

## 46 జీవోపై
# ప్రభుత్వ వైఖరి ఏంటి?

- పోస్టుల భర్తీ విషయంలో అవలంబించిన విధానం ఏమిటి?
- సరైన కౌంటర్ దాఖలు చేయండి
- తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశం
- తదుపరి విచారణను జనవరి 27కు వాయిదా



**హైదరాబాద్,డిసెంబర్ 10:** రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సర్వోన్నత న్యాయ స్థానం సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. తెలంగాణలో 5010 పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ కోసం రేవంత్ రెడ్డి సర్కార్ జీవో నెంబర్ 46ను సవాలు చేస్తూ.. సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు కాగా.. ప్రతివాది అయిన తెలంగాణ ప్రభుత్వానికి ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. ప్రభుత్వం జారీ చేసిన 46 జీవోను సవాలు చేస్తూ.. కొందరు అభ్యర్థులు మొదట హైకోర్టును ఆశ్రయించగా.. వారి వాదనలను రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ మేరకు ఆగస్టు 28వ తేదీన ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వెలువరించింది. దీంతో.. హైకోర్టు తీర్పును సవాలు చేస్తున్న మాటూరి శ్రీకాంత్ సహా.. 74 మంది అభ్యర్థులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. అభ్యర్థులు దాఖలు చేసి న పిటిషన్‌పై.. జస్టిస్ అభయ్ ఎస్

మిగతా 2లో...

## కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి ఎస్ఎం కృష్ణ కన్నుమూత

- సంతాపం తెలిపిన ప్రధాని మోదీ, ప్రముఖులు



వివరాలు 2లో

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక

www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# 17న తెలంగాణలో రాష్ట్రపతి పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

RP నిలయం పరిసరాల్లో కోతుల బెడదను ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలను నియమించాలన్నారు. తేనెటీగలను పట్టుకో వడం ముందుగానే జరిగేలా చూడాలని GHMC అధికారులను ఆదేశించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రాష్ట్రపతి నిలయం సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని, జారీ చేసినవన్నీ ముం దుగానే పరిష్కరించేలా చూడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. పోలీసు శాఖ తగిన భద్రతా ఏర్పాట్లు, సరైన ట్రాఫిక్, బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని సూచిం చారు. అగ్నిమాపక శాఖ అవసరమైన సిబ్బందితో ఫైర్ టెండర్ల ను ఏర్పాటు చేయాలని కోరారు. వైద్యారోగ్యశాఖ సహాయక సిబ్బందితోపాటు అర్హులైన వైద్యుల సేవలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అవసరమైన బారికేడ్లు, ఇతర ఏర్పాట్లు చేయాలని R & B శాఖను ఆదేశించారు. రాష్ట్రపతి బస చేసే ప్రదేశం పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని MAUD శాఖను ఆదేశించారు. అన్ని వేదికల వద్ద అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖకు చెప్పారు.

# రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

ఏళ్లు వెనక్కి పోయిందని.. భట్టి విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రజల సమస్యలను నేరుగా తెలు సుకుని పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామని భట్టి వివరిం చారు. అధికారంలో వచ్చిన వెంటనే ప్రజావాణి ఏర్పాటు చేశామ ని.. నిరంతర పర్యవేక్షణతో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతుందని భట్టి అన్నారు. అదిలాబాద్‌లో పోడు భూముల పట్టాలకు పరిష్కారం తమ ప్రభుత్వం చూపిందన్నారు. అటవీ ప్రాంతాల్లో నివసించే వారికి సోలార్ పవర్ ఇస్తాం అని భట్టి పేర్కొన్నారు. ప్రజల కోసం నిరంతరం తమ ప్రభుత్వం పని చేస్తుందని హామీ ఇచ్చారు. ప్రజా వాణి మొదలై నేటికీ ఏడాది పూర్తయింది. ఏడాది కాలంలో అనేక సమస్యలకు పరిష్కారం చూపిన ప్రజావాణి.. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో సమస్యలకు పరిష్కారం చూపింది. ఏ శాఖలో సమస్య ఉన్న ప్రజావాణి పరిష్కారం చూపుతుందన్నారు. ఆరోగ్య సమస్యలకు కూడా ప్రజావాణి ద్వారా సంబధిత హాస్పటల్‌కి పంపి చికిత్స చేసుకోవచ్చన్నారు. స్కాలర్షిప్ సమస్యలను ప్రజావాణి తీర్చిందని భట్టి తెలిపారు. గల్ఫ్ కార్మిక బాధితులకు ప్రజావాణి ద్వారా సహాయం అందిందన్నారు.

# 46 జీవోపై ప్రభుత్వ వైఖరి ఏంటి?

(మొదటి పేజీ తరువాయి)

ఓక, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. ఈ క్రమంలోనే.. ప్రతివాదులైన తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. 46 జీవోపై తమ వైఖరి, పోస్టుల భర్తీ విషయంలో అవలం బించిన విధానంపై కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను జనవరి 27వ తేదీకి వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో.. బాధి తుల తరఫు న్యాయవాది ఆధిత్య సోండీ.. కేసు పరిష్కారమయ్యే వరకు ఖాళీగా ఉన్న 900 పోస్టుల భర్తీని నిలిపేయాలని వాధించారు. స్పందించిన సుప్రీం కోర్టు.. తదుపరి విచారణ వరకు వేచిచూడాలని స్పష్టం చేసింది. బాధితుల పక్షాన విచారణకు బీఆర్ఎస్ నాయకులు దాసోజు శ్రవణ్, ఏనుగుల రాకేష్ రెడ్డి కూడా హాజరయ్యారు. అయితే.. పోలీస్ ఉద్యోగాల భర్తీ కోసం జోవో నెంబర్ 46ను తెలంగాణ ప్రభుత్వం జారీ చేయగా.. దాన్ని డిమాండ్ చేస్తూ.. ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థు లు నిరసనకు దిగిన విషయం తెలిసిందే. జీవో నెంబర్ 46ను రద్దు చేయాలంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ధర్నాలు నిర్వహిం చారు. కాగా.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాటి పరిస్థితులకు అనుగుణంగా జీవో 46 ను తీసుకొచ్చింది. అయితే దీని వల్ల చాలా మంది అర్హులు ఉద్యోగాలు కోల్పోవాల్సి వస్తుందని పోలీసు ఉద్యోగార్థులు పెద్ద ఎత్తున ఉద్యమం చేశారు. జీవో 46ను రద్దు చేయాలని తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేయడంతో భాదితులు.. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

# ఇండియా కూటమికి మమతాబెనర్జీ నాయకత్వాన్ని సమర్థిస్తున్నా : లాలూప్రసాద్‌యాదవ్

న్యూఢిల్లీ,డిసెంబర్ 10: ఇండియా కూటమికి నాయ కత్వాన్ని వహించే విషయంలో బెంగాల్ సీఎం మమతా బెనర్జీకి సపోర్టు ఇస్తున్నట్లు ఆర్జేడీ నేత లాలూ ప్రసాద్ యాదవ్ తెలిపారు. ఇండియా కూటమిని నడిపించే బాధ్యత ఆమెకు అప్పగించాలన్నారు. కూటమికి నాయకత్వం వహించేందుకు రెఢీ ఉన్నట్లు తృణమూల్ కాంగ్రెస్ నేత మమతా బెనర్జీ ఇటీవల పేర్కొన్నారు.

# మరోసారి హస్తినకు సీఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. కాగా.. మంగళవారం సాయంత్రమే శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఢిల్లీకి పయనం కానున్నారు. అక్కడి నుంచి జైపూర్‌కు వెళ్లనున్నారు. జైపూర్‌లో తమ బంధువుల వివాహ వేడుక ఉండగా.. దానికి రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా హాజరుకానున్నారు. జైపూర్‌లో వివాహ కార్యక్రమానంతరం.. రేవంత్ రెడ్డి మళ్లీ ఢిల్లీకి చేరుకోనున్నట్టు తెలుస్తోంది. ఓవైపు.. బంధువుల పెళ్లికి హాజరవటమే కాకుండా.. మరోవైపు రాజకీయ వ్యవహారాల్లో కూడా రేవంత్ రెడ్డి పాల్గొననున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో.. పలువురు కేంద్ర మంత్రులను కలిసేందుకు ఇప్పటికే రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్లు కూడా తీసుకున్నట్టు సమాచారం. వివిధ పథకాల కింద రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ఆయా శాఖల నుంచి గ్రాంట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రులను కోరే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. మరోవైపు.. ఈ మూడు రోజుల పర్యటనలో భాగంగానే.. సీఎం రేవంత్ రెడ్డి ఏఐసీసీ నేతలతో కూడా భేటీ అయ్యే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. పీసీసీ కార్యవర్గం ఏర్పాటుపై చర్చించే అవకాశం ఉండటంతో.. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ దీపా దాస్‌మున్షీ కూడా ఢిల్లీలో అందుబాటులో ఉండన్నట్టు సమాచారం. వీటితో పాటు.. రేవంత్ రెడ్డి ఎప్పుడు ఢిల్లీకి వెళ్లినా వినిపించే.. ఇప్పుడో అప్పుడో అంటూ ఊరించే.. మంత్రివర్గ విస్తరణ అంశం కూడా అధిష్ఠానం దగ్గర ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉండొచ్చన్న చర్చ కూడా జరుగుతోంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో.. ఈ నెలాఖరులోగా మంత్రివర్గ విస్తరణపై ఈసారైనా ఓ నిర్ణయం వెలువడుతుందని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. అటు ఫ్యామిలీ టూర్.. ఇటు పొలిటికల్ టూర్ రెండూ కలిపి మూడు రోజుల పాటు రేవంత్ రెడ్డి బిజీబిజీగా గడపనున్న నేపథ్యంలో ఈ పర్యటనకు సర్వత్రా ప్రాధాన్యత సంతరించుకుంది.

# గ్రూప్ 2 పరీక్షలు యథాతథం

(మొదటి పేజీ తరువాయి)

రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్ఆర్‌బీ) పరీక్షలున్నందున గ్రూప్ 2ను వాయిదా వేయాలని కోరుతూ టీజీపీఎస్సీకి ఇచ్చిన వినతిపత్రంపై స్పందించకపోవడాన్ని సవాలు చేస్తూ ఆర్.జ్యోతి అనే అభ్యర్థితోపాటు వివిధ జిల్లాలకు చెందిన సుమారు 22 మంది అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ పుల్లా కార్తీక్ ఇరు పక్షాల వాదనలు విన్నారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ డిసెంబర్ 16న గ్రూప్ 2 కి సంబంధించి పేపర్ 3, 4 పరీక్షలు ఉన్నాయని, అదేరోజు ఆర్ఆర్‌బీ పరీక్ష కూడా ఉందని అన్నారు. రెండింటికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఒక పరీక్ష రాస్తే మరో పరీక్షను కోల్పోవల్సి వస్తుందని, అందువల్ల గ్రూప్ 2 పరీక్షలను రీషెడ్యూల్ చేయమని కోరుతూ టీజీపీఎస్సీకి నవంబరు 25న వినతిపత్రం ఇచ్చినా పట్టించుకోలేదన్నారు.ఇక మరోవైపు టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది రాజశేఖర్ వాదనలు వినిపిస్తూ.. 783 పోస్టులకు 5.51 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని, ఇప్పటికే హాల్‌టికెట్లు కూడా డౌన్‌లోడ్ చేసుకున్నారని తెలిపారు. పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయన్నారు. కేవలం 22 మంది కోసం పరీక్ష వాయిదా వేస్తే కొందరికే ప్రయోజనం ఉంటుందని, మిగతా లక్షల మంది అభ్యర్థులు నష్టపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి పరీక్ష ఏర్పాట్లన్నీ పూర్తయినందున.. ఈ స్థాయిలో పరీక్షలు వాయిదా వేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని స్పష్టం చేసింది. ఈ పిటిషన్‌పై వివరణ ఇవ్వాలంటూ టీజీపీఎస్సీకి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 6కు వాయిదా వేసింది.కాగా తెలంగాణలో గ్రూప్ 2 పరీక్షల హాల్ టికెట్లు తాజాగా విడుదలయ్యాయి. డిసెంబర్ 15, 16 తేదీల్లో జరగనున్న ఈ పరీక్షల హాల్‌టికెట్లను టీజీపీఎస్సీ తన అధికారిక వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకునేందుకు అందుబాటులోకి లింక్ తీసుకు వచ్చింది. మొత్తం 4 పేపర్లకు ఈ పరీక్షలు ఉంటాయి. ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో ఈ పరీక్షలు జరగనున్నాయి. ఈ పోస్టుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 5.51లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీరంతా పరీక్షకు హాజరుకానున్నారు. ఇతర సమాచారం కోసం టీజీపీఎస్సీ హెల్ప్‌లైన్ నంబర్లు 040-22445566/ 23542185/23542187ను సంప్రదించవచ్చు.

# ఆటో డ్రైవర్లకు రూ.10 లక్షల ఇన్సూరెన్స్

- ఏడాదికి రూ.5000, ఆడపిల్లల పెళ్లిళ్లకు రూ.1 లక్ష సాయం
- ఆటో డ్రైవర్లపై అరవింద్ కేజ్రీవాల్ హామీల వర్షం



/న్యూఢిల్లీ,డిసెంబర్10: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆటో డ్రైవర్లపై ఆమ్? ఆద్మీ పార్టీ-ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ హామీల వర్షం కురిపించారు. ఢిల్లీ ఆటో డ్రైవర్లకు రూ.10 లక్షల వరకు లైఫ్? ఇన్సూరెన్స్? ప్రకటించారు. దీంతో పాటు రూ.5 లక్షల వరకు ప్రమాద బీమా కూడా ప్రకటించారు. అంతేకాకుండా ఆటో డ్రైవర్ల కూతుళ్ల పెళ్లిళ్లకు రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆటోవాలాలకు యూనిఫాం అలవెన్స్? కింద ఏడాదికి రెండు సార్లు రూ.2,500 చొప్పున ఇస్తామని చెప్పారు. ఆటో డ్రైవర్ల పిల్లలకు ఉచిత కోచింగ్ అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు సోమవారం కోండ్లి నియోజకవర్గంలోని ఓ ఆటో డ్రైవర్ కుటుంబ సభ్యులతో కేజ్రీవాల్ మధ్యాహ్న బోజనం చేశారు. అనంతరం ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం హామీలు ప్రకటించారు. ఈ సందర్భంగా 'పూచో' యాప్?ను ప్రారంభించారు అరవింద్ కేజ్రీవాల్. రిజిస్టర్డ్? ఆటో డ్రైవర్ల మొబైల్? నంబర్స్?తో ఓ డేటాబేస్?ను ఢిల్లీ? ఇంటిగ్రేటెడ్ మల్టీ మోడల్ ట్రాన్సిట్ సిస్టమ్? అభివృద్ధి చేసింది. ఈ యాప్ ద్వారా ప్రయాణికులు డ్రైవర్? నంబర్?కు కాల్? చేసి రైడ్ బుక్? చేసుకోవచ్చు.ఇదిలా ఉండగా, ఢిల్లీలో ఉన్న 70 అసెంబ్లీ స్థానాలకు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఎన్నికలు జరగనున్నాయి. బీజేపీ, కాంగ్రెస్?తో హోరాహోరీగా పోరాడుతున్న ఆప్?, వరుసగా మూడోసారి అధికారాన్ని దక్కించుకోవాలని తహతహలాడుతోంది.

# తెలంగాణ నేతన్నలకు శుభవార్త

- త్వరలోనే చేనేత రుణమాఫీ
- మంత్రి తుమ్మల కీలక ప్రకటన



హైదరాబాద్,డిసెంబర్ 10: తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని వ్యవసాయ, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇప్పటికే రూ.2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేసినట్లు చెప్పారు. మ్మొత్తం 4 విడతల్లో దాదాపు 25 లక్షల రైతుల అకౌంట్లలో రూ.22 వేల కోట్ల నగదు జమ చేసినట్లు చెప్పారు. తాజాగా... తెలంగాణలోని నేతన్నలకు సైతం మంత్రి శుభవార్త చెప్పారు. రాష్ట్రంలో చేనేత రంగం సమగ్రాభివృద్ధికి రూ.238 కోట్లతో చేనేత అభయహస్తం పథకాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. అన్నదాతల మాదిరిగానే చేనేత కార్మికులకూ రుణమాఫీకి ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించామన్నారు. ఆర్థిక శాఖ నుంచి ఆమోదం రాగానే చేనేత రుణమాఫీ అమలుచేస్తామన్నారు. ' చేనేత కార్మికులకు నిరంతర ఉపాధి కల్పనకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. అన్ని ప్రభుత్వశాఖలు తమ అవసరాల కోసం చేనేత వస్త్రాలను టెస్కో ద్వారానే కొనుగోలు చేయాలి. ప్రైవేటుసంస్థల వద్ద కొనుగోలు చేస్తే కఠినచర్యలు తీసుకుంటాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేనేత, జౌళి శాఖకు సంబంధించిన బకాయిలను చెల్లించలేదు. దాంతో ఆ భారం మా ప్రభుత్వంపై పడింది. రాష్ట్రంలోని కార్మికుల సంక్షేమం కోసం బతుకమ్మ చీరలు, ఇతర పథకం కింద రూ.428 కోట్లు విడుదల చేశాం. నేతన్నకు చేయూత పథకం కింద మరో రూ.290.09 కోట్ల బకాయిలు విడుదల చేశాం. మరమగ్గాల పథకం కింద చేనేతలను ఆదుకునేందు్న రూ.5.45 కోట్లు, 10 శాతం నూలు సబ్సిడీ కింద మరో రూ.37.49 కోట్లు, పావలావడ్డీ కింద రూ.1.09 కోట్లు చేనేతల సంక్షేమానికి విడుదల చేశాం.' అని మంత్రి తుమ్మల వెల్లడించారు. చేనేత కార్మికుల ఉపాధి కోసం.. ప్రతి ఏడాది 64.70 లక్షల మంది స్వయంసహాయక సంఘాల మహిళలకు రెండు చొప్పున ఏకరూప చీరల పంపిణీ పథకాన్ని చేపట్టనున్నట్లు చెప్పారు. జాతీయ చేనేత సాంకేతిక సంస్థ కి త్వరలోనే శాశ్వత క్యాంపస్ నిర్మాణాన్ని ప్రారంభిస్తామని స్పష్టం చేసారు. చేనేతలను ఆదుకుంటామని.. వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి తుమ్మల వెల్లడించారు.

# కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి ఎస్ఎం కృష్ణ కన్నుమూత

- సంతాపం తెలిపిన ప్రధాని మోదీ, ప్రముఖులు



బెంగళూరు,డిసెంబర్10: కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి ఎస్ఎం కృష్ణ (92) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మంగళవారం తెల్లవారుజామున బెంగళూరులోని సదాశివనగర్‌లో తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన స్వగ్రామం మద్దూరులోని సోమనహళ్లిలో బుధవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఎస్?ఎం కృష్ణ మృతి నేపథ్యంలో కర్ణాటక ప్రభుత్వం 3 రోజులు సంతాప దినాలుగా ప్రకటించింది. పూర్తి అధికారిక లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు తెలిపింది. ఎస్?ఎం కృష్ణ మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం తెలిపారు. 'కృష్ణ ఒక అద్భుమైన నేత. అన్ని వర్గాల ప్రజల నుంచి అభిమానాన్ని అందుకున్నారు. తన జీవితాంతం ఇతరుల కోసం పాటు పడ్డారు. కర్ణాటక సీఎంగా అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుంటాయి. ప్రత్యేకంగా మౌలిక సదుపాయల కల్పనపై ఆయన ఎక్కువ దృష్టి సారించారు. ఎస్ఎం కృష్ణలో గొప్ప పాఠకుడు, ఆలోచనాపరుడు ఉన్నారు' అని ఎక్స్? వేదికగా తెలిపారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు పలువురు నేతలు ఎస్?ఎం కృష్ణ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మైసూర్‌లోని మహారాజా కళాశాలలో ఎస్ఎం కృష్ణ పట్టభద్రుడయ్యారు. బెంగళూరులోని ప్రభుత్వ న్యాయ కళాశాల లో చదివారు. ఆ తర్వాత కాంగ్రెస్‌లో గుర్తింపు పొందారాయన. 1971- 2014 వరకు, అతను వివిధ సమయాల్లో లోక్‌సభ, రాజ్యసభ సభ్యునిగా సేవలందించారు. డిసెంబర్ 1989 నుండి జనవరి 1993 వరకు కర్ణాటక అసెంబ్లీ స్పీకర్‌గా కూడా పని చేశారు. ఆ తర్వాత ఎస్ఎం కృష్ణ 1999-2004 వరకు కర్ణాటక 16వ ముఖ్యమంత్రిగా వ్యవహరించారు. ఆయన హయాంలో ఐటీ ఇండస్ట్రీలో అభివృద్ధిలోకి వచ్చింది. ఆ తర్వాత 2004-2008 వరకు మహారాష్ట్ర గవర్నర్‌గా, కేంద్ర విదేశాంగ మంత్రిగా పని చేసిన అనుభవం ఆయన సొంతం. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం రావడం, కర్ణాటకలో మారిన పరిస్థితుల నేపథ్యంలో 2017 మార్చిలో బీజేపీలో చేరారు. చివరిసారిగా 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీలో చేరినప్పుడు బహిరంగంగా ప్రచారం చేశారు.

# మీ పనైపోయింది బిడ్డా ..

- అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ నేతలు కలలు కంటున్నారు
- బీఆర్ఎస్ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- తెలంగాణ తల్లి విగ్రహంపై అధికార-విపక్షాల మధ్య మాటల యుద్ధం



/హైదరాబాద్,డిసెంబర్ 10: తెలంగాణ తల్లి విగ్రహంపై అధికార-విపక్షాల మధ్య మాటల యుద్ధం కంటిన్యూ అవుతోంది. బీఆర్ఎస్ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. మీరు అధికారంలోకి వస్తామని కళలు కంటున్నారని, మీ పనైపో యింది బిడ్డా తనదైన శైలిలో వ్యాఖ్యానించారు. రాజకీయం కోసం బీఆర్ఎస్ దిగజారి మాట్లా డుతోందని ఆరోపించారు యెన్నం శ్రీనివాస్ రెడ్డి. ముఖ్యంగా కవిత, కేటీఆర్ మరింత దిగజారి మాట్లాడుతున్నారని విమర్శలు గుప్పించారు. చట్టసభల ద్వారా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేశామని, విగ్రహం టచ్ చేసి చూడండంటూ కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావుకు ఛాలెంజ్ విసిరారు. తెలంగాణ తల్లి విగ్రహం ఇప్పుడు తెలంగాణ ప్రజల సొంతమన్నారు. తెలంగాణ తల్లి ఆవిష్కరణ జరిగి ప్రజలు సంతోషంగా ఉన్నారని, తెలంగాణ తల్లికి మట్టి గాజులే ఉంటాయి, ఆభరణాలు ఉండవ న్నారు. కవిత మాటలు మరోలా ఉన్నాయన్నారు. అందుకే తెలంగాణ తల్లిలో బీదరికం కనిపిస్తోం దన్నారు.కేసీఆర్ ఆనాడు ఏర్పాటు చేసిన విగ్రహం కేవలం శ్రామికవర్గానికి సంబంధం లేకుండా ఉందంటూ అభ్యంతరాలు వచ్చాయన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం విషయంలో కేసీఆర్ అధికారికంగా జీవోలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పదేళ్లలో అసెంబ్లీ అంటే ఫామ్‌హౌజ్, సెక్రటేరియేట్ అంటే ప్రగతి భవన్‌గా భావించిందన్నారు.

# సైలెన్సర్లు మార్పు చేస్తే క్రిమినల్ చర్యలు

## - ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ





**వరంగల్ :** ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను ఎలాంటి మార్పు చేసిన వాహనదారుడితో పాటు మార్పు చేసిన మెకానికిపై క్రిమినల్ చర్యలు తీసుకోబడుతాయని వరంగల్ కమిషనరేట్ ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ హెచ్చరించారు. ట్రాఫిక్ పోలీసులు బుధవారం అదాలత్ జంక్షన్ వద్ద అధిక శబ్ధం చేసే ద్విచక్రవాహన సైలెన్సర్లను రోడ్ రోలర్‌తో ధ్వంసం చేసారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ అదేశాల మేరకు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల కంపెనీ సైలెన్సర్ స్థానంలో అధిక శబ్దం వచ్చే సైలెన్సర్ల ఏర్పాటుపై ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఇందులో భాగంగా గత కొద్ది రోజులుగా ట్రై సిటీ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక తనీఖీల్లో నిబంధనలు విరుద్ధంగా అధిక శబ్ధం వచ్చే సైలెన్సర్లు ఏర్పాటు చేసిన ద్విచక్రవాహనాలను గుర్తించి వాటి నుండి మార్పు చేసిన సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు తొలగించారు. ట్రాఫిక్ పోలీసులు తొలగించిన సైలెన్సర్లను మరోమారు వినియోగించకుండా రోడ్ రోలర్ సాయంతో 263కు పైగా సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు ధ్వంసం చేసారు. ధ్వంసం చేసిన సైలెన్సర్లలో హనుమకొండకు చెందినవి 120 కాగా కాజీపేట 82 వరంగల్ 61 వున్నాయి.అనంతరం ట్రాఫిక్ ఎసిపి మాట్లాడుతూ సిపి అదేశాల మేరకు నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరిత్యా నేరమని, శబ్ద కాలుష్య నియంత్రణతో పాటు ప్రజాఆరోగ్యాన్ని దృష్టిలో వుంచుకోని అధికంగా శబ్ధం చేసే ద్విచక్రవాహనలపై ప్రత్యేక దృష్టి సారించి తనీఖీలు చేపట్టడం. జరిగింది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు తెలియజేయునది కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను మాత్రమే. వినియోగించుకోవాలి, ఎవరైన వాహనదారుడు సైలెన్సర్ మార్పు చేసే వారిపై పోలీసులు తీసులు క్రిమినల్ చర్యలు తీసుకోబడటంతో పాటు అట్టి వాహనదారులకు ఆర్టీఐ గారి ద్వారా 03 నెలలు ల్కెసెన్సు రద్దు చేయడం మరియు అట్టి వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుంది .. అలాగే తమ మెకానిక్లులు కూడా ఎట్టి పరిస్థితిలో ద్విచక్రవాహనాలకు సైలెన్సర్ల మార్పుకు ప్రోత్సహించవద్దని, ఇకపైన సైలెన్సర్ల మార్పుకు సహకరించిన మెకానిక్లపై క్రిమినల్ చర్యలు: తీసుకోబడుతాయని. ఏసిపి తెలియజేసారు.ఈ కార్యక్రమములో వరంగల్, హనుమకొండ, కాజీపేట ట్రాఫిక్ ఇన్స్‌స్పెక్టర్లు రామకృష్ణ, సీతారెడ్డి, నాగబాబు, ఎస్.ఐలు క్రాంతికుమార్, రామారావుతో పాటు ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గోన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

## -వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ



**వరంగల్ :** చాలా కాలంగా కోర్టులో పెండిరగ్‌లో వున్న కేసు పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ నెల నిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్ ప్రచార పోస్టర్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ అవిష్కరించారు. ఈ నెల డిసెంబర్ 14వ తేదిన జాతీయ న్యాయ సేవాధికార సంస్థ అధ్వర్యంలో అన్ని కోర్టు ప్రాంగణాల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడును. ఈ లోక్ అదాలత్ ద్వారా చట్టరీత్యా రాజీకి అర్హమైన క్రిమినల్ కేసులతో పాటు రాజీపడదగిన సివిల్ కేసులు, భూ వివాదాలు, వాహన ప్రమాద పరిహార కేసులు, చిట్‌ఫండ్ కేసులు, చెక్‌బౌన్స్‌కేసులు, వైవాహిక కేసులు, తగాదాలు, అన్ని రకాల ట్రాఫిక్ కేసులకు సంబంధించి జాతీయ లోక్ అదాలత్‌నందు ఇరువర్గాల కక్షీదారులు అంగీకారయోగ్యమైన సత్వర పరిష్కారం ఈ లోక్ అదాలత్ ద్వారా పొందవచ్చని. ఇరువర్గాల కక్షిదారులు లోక్ అదాలత్‌ను సద్వినియోగించుకోని సమస్యలను పరిష్కరించుకోవాలని. మరిన్ని వివరాలను కొసం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను సంప్రదించాల్సిందిగా పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమములో ఏ.ఎస్.పి మనాన్ భట్, అదనపు డిసిపి రవి, సిసిఆర్‌బి ఇన్స్‌స్పెక్టర్లు శ్రీధర్ రావు, శ్రీనివాస్, కరుణాకార్ పాల్గోన్నారు.

# మహబూబాబాద్ పట్టణంలో ని దొంగల ముఠా హల్చల్

**మహబూబాబాద్ జిల్లా:** శ్రీకాంత్ మెడికల్ షాప్ లో అర్ధరాత్రి షటర్ పగలగిట్టి 50 వేల నగదు అపహరణ..సీసీ కెమెరాలలో రికార్డ్ ఆయిన్ దృశ్యాలు..సంఘటన స్థలానికి చేరుకుని విచారిస్తున్న పోలీసులు

# క్రిస్టమస్ సెలవులు ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం

క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. పాఠశాల విద్యార్థులకు వరుసగా మూడు రోజులు సెలవులు రానున్నాయి. డిసెంబర్ 24 నుంచి 26 వరకు ప్రభుత్వం క్రిస్మస్ హాలిడేస్ గా ప్రకటించింది. డిసెంబర్ 24 న క్రిస్మస్ ఈవ్ 25 న క్రిస్మస్ 26న బక్సింగ్ డే ( జనరల్ హాలిడే) కాబట్టి వరుసగా మూడు రోజులు సెలవులు వస్తున్నాయి హైదరాబాద్ తో పాటు తెలంగాణలోని ఇతర జిల్లా లోని స్కూళ్లకు ఈ సెలవులు వర్గ%శీ%చనున్నాయి.

# తెలంగాణలో 5 రోజుల పాటు రాష్ట్రపతి పర్యటన



**తెలంగాణ :** శీతాకాల విడిది కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 17 నుంచి 21 వరకు హైదరాబాద్ లో పర్యటించనున్నారు. బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ఆమె బస చేయనున్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై సీఎస్ శాంతి కుమారి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రపతి పర్యటనలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

# మోహన్ బాబు ఇంటి వద్ద కొట్టుకున్న బౌన్సర్లు



**హైదరాబాద్:డిసెంబర్ 10**మంచువారింట్లో గొడవలు మంటలు రేపుతున్నాయి. మోహన్‌బాబు కుమారులు మంచు విష్ణు- మంచు మనోజ్ మధ్య గొడవలు ముదిరాయి. మోహన్ బాబు ఇంటి చుట్టూ విష్ణు 40 మంది బౌన్సర్లను పెడితే.. మనోజ్ 30 మంది బౌన్సర్ల ను దింపాడు. దుబాయ్ నుంచి కొద్దిసేపటి క్రితమే హైదరాబాద్ చేరుకున్న విష్ణు కాసేపట్లో మోహన్ బాబు ఇంటికి వెళ్లను న్నారు. అయితే హైదరాబాదులోనే జల్ పల్లి లోని మోహన్ బాబు ఇంటి వద్ద ఈరోజు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది, మంచు మనోజ్ బౌన్సర్లు, మంచు విష్ణు బౌన్సర్లు, మధ్య గొడవ జరిగింది, ఇంట్లోకి ప్రవేశించేందుకు ప్రయత్నించిన మంచు మనోజ్ బౌన్సర్లను విష్ణు బౌన్సర్లు అడ్డుకొని తోసే శారు. దీంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది అక్కడికి పహాడీ షరీఫ్ పోలీసులు చేరుకొని విచారిస్తున్నట్లు తెలిసింది.

# తెలంగాణ అసెంబ్లీ ఆవరణలో ఫొటోలు, వీడియోలకు నిషేధం



**హైదరాబాద్:డిసెంబర్ 10** ఈ మేరకు శాసనసభ లాబీల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. లగతంలో ఎన్నడూ లేనివిధంగా ఇప్పుడు కొత్తగా ఈ నిషేధ నిబంధనలు అమలుచేస్తున్నారు. ప్రతిపక్షాలు చేపట్టే ఆందోళనల ఫొటోలు, వీడియోలు బయటకు వెళ్లకుండా ఉండాలనే ఇలా చేశారంటూ విపక్షాలు విమర్శలు చేస్తున్నాయి...



# నేడు రాజస్థాన్‌కు వెళ్లనున్న సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్:డిసెంబర్ 10** ముందుగా ఢిల్లీ వెళ్లి.. అనంతరం ఢిల్లీ నుంచి రాజస్థాన్‌కు వెళ్లనున్న సీఎంకుటుంబ సభ్యులతో కలిసి బంధువుల పెళ్లి వేడుకలకు హాజరుకానున్న రేవంత్..ఈ నెల 13 వరకు రాజస్థాన్‌లోనే ఉండే అవకాశం...

# మన్యంలో అలజడి.. కారును తగలబెట్టిన మావోయిస్టులు



మావోయిస్టుల కదలికలు జోరందుకున్నాయా ఒడిషా, జారండ్ రాష్ట్రాల్లో మావోలకు ఎదురుదెబ్బలు తగలడంతో ఇటు వైపు ఫోకస్ చేసినట్టు కనిపిస్తోంది..అల్లూరి సీతారామరాజు జిల్లాలో మావోయిస్టులు రెచ్చిపోయారు. చింతూరు ఏజెన్సీలో మావోయిస్టుల దుశ్చర్యకు పాల్పడ్డారు. జాతీయ రహదారిపై వెళ్తున్న కారును తగుల బెట్టారు. కారులోని ప్రయాణీకులను దించి వేసి కారుకు నిప్పు పెట్టారు. మావోయిస్టుల చర్యలను ప్రత్యక్షంగా చూసిన కారులోని ప్రయాణికులు భయాందోళనలకు గురయ్యారు.తగలబడిన కారు చింతూరు నుండి భద్రాచలం వైపు వెళ్తోంది. 30వ నెంబరు జాతీయ రహదారి సరివెల ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. ఈనెల 2 నుండి 9 వరకు మావోయిస్టులు వారోత్సవాలకు పిలుపు నిచ్చారు. ఇందులో భాగంగానే ఈ దుశ్చర్యకు పాల్పడినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. సమాచారాన్ని అందుకున్న వెంటనే పోలీసులు ఘటన జరిగిన ప్రాంతానికి చేరుకుని పరిశీలించారు..

# సీఎం రేవంత్ రెడ్డి మూడు రోజులపాటు రాజస్థాన్ పర్యటన



**హైదరాబాద్:డిసెంబర్ 10 :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి,ఈ రోజు ఢిల్లీ కి వెళ్లనున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఈరోజు సాయంత్రం శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఢిల్లీకి వెళ్లి అక్కడి నుంచి రాజస్థాన్‌లోని జైపూర్ వెళ్లి అక్కడే మూడు రోజుల పాటు పర్యటించనున్నారు. ఈ నెల 11, 12, 13 తేదీల్లో మూడు రోజుల పాటు సీఎం ఫ్యామిలితో జైపూర్ లో జరిగే బంధువుల పెళ్లి వేడుకలకు హాజరయ్యేం దుకు కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లనున్నట్లు అధికా రిక వర్గాలు తెలిపాయి.

అక్కడ కార్యక్రమం ముగి సిన అనంతరం వెంటనే ఢిల్లీకి వెళ్లి.. ఏఐసీసీ నేతలతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం అవ్వనున్నట్లు తెలుస్తోంది. అలాగే పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో.. కేంద్ర మంత్రులు ఢిల్లీలో అందుబాటులో ఉన్నారు. దీంతో ఇప్పటికే పలువురు కేంద్ర మంత్రుల అపాయిం ట్మెంట్ తీసుకున్నట్లు సమాచారం అందుతుంది. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై వివిధ శాఖల కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి, సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. అలాగే రాష్ట్రంలో పీసీసీ కార్యవర్గం విస్తరణపై కాంగ్రెస్ పెద్దలతో చర్చించ నున్నట్టు సమాచారం అందుతుంది.

# పార్లమెంట్ వద్ద విపక్ష ఎంపీల వినూత్న నిరసన

**న్యూ ఢిల్లీ:డిసెంబర్ 10:** పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ప్రతిపక్షాల రగడ కొనసాగుతూనే ఉంది. ప్రముఖ పారిశ్రామి కవేత్త అదానీపై అమెరికా లో కేసు నమోదైన నేప థ్యంలో ఆయనపై



జేపీసీ విచారణ చేపట్టా లంటూ గత కొన్నిరోజులుగా పార్ల మెంటు లోపల, వెలుపల విపక్ష సభ్యులు ఆందోళ చేస్తున్న విషయం తెలిసిందే. మంగళవారంసైతం విపక్ష పార్టీల సభ్యులు తమ నిరసనను కొనసాగించారు. ప్రధాని నరేంద్ర మోదీ, అదానీ చిత్రాలతో పాటు 'మోదీ అదానీ భాయ్ భాయ్' నినాదాలతో ముద్రించిన బ్యాగులు చేత్తో పట్టుకొని పార్లమెంటు వద్ద కాంగ్రెస్, విపక్ష ఎంపీలు నిరసన తెలిపారు. ప్రియాంక చేతిలోని ఆ బ్యాగును పరిశీలించి చూడండి ఎంత క్యూట్ గా ఉందో' అంటూ రాహుల్ పేర్కొన్నారు. ఆ బ్యాగ్ పై ఒకవైపు మోదీ, మరోవైపు అదానీ బొమ్మ ఉంది. మోదీ అదానీ భాయ్ భాయ్ అని రాసిఉంది. ఇంతలో ప్రియాంక గాంధీ మాట్లాడుతూ.. సభా కార్యక్రమాల్లో మేం పాల్గొనాలనుకుంటున్నాం. కానీ, ప్రభుత్వం చర్చను కోరుకోవడం లేదని అన్నారు. ఏదో ఒక సాకుతో సభా కార్యక్రమాలను వాయిదా వేస్తున్నారని ప్రియాంక అన్నారు.

# రుణమాఫీ పేరుతో రైతులను నిండా ముంచిన కాంగ్రెస్ దోకా సర్కార్

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**వర్ధన్నపేట, డిసెంబర్ 10 (న్యూస్ 9):-** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, డిసిసిబి,బ్యాంక్ ల కు మాజీ మంత్రి ఎర్రబెల్లి స్వయానా వెళ్లి తమ శాఖ రుణమాఫీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ పరిధిలో రైతులు 450 మంది రైతులు పెండింగ్ లో ఉండగా కేవలం 22 మందికి మాత్రమే క్లియరెన్స్ వచ్చింది అని బ్యాంకు సిబ్బంది తెలిపారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ లో 456 మంది రైతులకి 356 మందికే మాఫీ అయ్యాయి అని బ్యాంక్ అధికారులు తెలిపారు. డి సి సి బి బ్యాంకులో 4000 రైతులకు 25 కోట్లు ఋణం ఉండగా కేవలం 14 కోట్లు మాత్రమే మాఫీ అయ్యియా అని బ్యాంక్ అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ.రైతు రుణమాఫీ అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రైతన్నలను మోసగించడం తప్ప ఆచరణలో మాత్రం అమలు చేయలేదని అన్నారు. రైతుబంధుకు రాం..రాం.. చెప్పి రైతు రుణమాఫీ పేరుతో అనేక ఆంక్షలు విధించి రైతులను అరిగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని రైతన్నలకు సూచించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గంటకో మాట, పూటకో మాట రోజుకో మాట మాట్లాడుతూ ప్రజా పాలన పేరుతో హామీలు ఇచ్చి రైతులను, ప్రజలను,సబ్బండ వర్గాలను మోసగిస్తున్నాడని అన్నారు.కనీసం అవగాహన లేకుండాముఖ్యమంత్రి,మంత్రులు తలా తోక లేకుండా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టివేస్తున్నారని దుయ్యబడ్డారు రాష్ట్రంలో సాగునీరు,తాగునీరు లేకుండా తెలంగాణ రాష్ట్రంను ఆగం చేస్తున్నారని మండిపడ్డారు. రుణమాఫీ కానీ రైతులకు భారత రాష్ట్ర సమితి పక్షాన అం డగా నిలబడుతుందని రైతులకు హామీ ఇచ్చారు.మాజీ మంత్రి వెంట ప్రజ ప్రతినిధులు, పార్టీ నాయకులు రైతులు ఉన్నారు...

# ప్రారంభమైన సీఎం కప్ క్రీడలు



**వర్ధన్నపేట, డిసెంబర్ 10 (న్యూస్ 9):-** పర్వతగిరి మోడల్ స్కూల్లో మండల స్థాయి సీఎం కప్ క్రీడలు మంగళవారం ప్రారంభమయ్యాయని పర్వతగిరి మండల పరిషద్ అభివృద్ధి అధికారి ఏం. శంకర్ నాయక్ తెలిపారు. ఈరోజు వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో క్రీడలు బాల,బాలికలకు నిర్వహించబడ్డయని ఈ పోటీల్లో 8 గ్రామ పంచాయతీల నుండి క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. వాలీబాల్ క్రీడలో బాలికల విభాగంలో పర్వతగిరి గ్రామ పంచాయితీ ప్రథమ స్థానం, సోమారం గ్రామ పంచాయితీ ద్వితీయ స్థానంలో నిలిచాయని తెలిపారు. మిగితా విభాగాలకు రేపు క్రీడలు నిర్వహించబడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో పర్వతగిరి మండల ప్రత్యేక అధికారిని ఎం నీరజ, ఎమ్మార్వో ఎం. వెంకటస్వామి యం ఈ ఓ గాయపు లింగారెడ్డి, ఎంపీఓ పాక శ్రీనివాస్ , ఎస్సై బి. ప్రవీణ్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీదేవీ, పర్వతగిరి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పాక రమేష్ బాబు, మండల క్రీడ కన్వీనర్ అనిల్ కుమార్, పిఈటిఏ జిల్లా అధ్యక్షులు ఏం. వెంకటేశ్వర్లు , జిల్లా పరిశీలకులు అనీల్ కుమార్, మండలం లోని వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు వివిధ గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేసిన పర్వతగిరి మండల నాయకులు



**వర్ధన్నపేట, డిసెంబర్ 10 (న్యూస్ 9):-** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో మంగళవారం రోజున తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. తెలంగాణ తల్లి విగ్రహం జాతి అస్తిత్వ ఆత్మ గౌరవ ప్రతిక ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా రైతుబంధు సభ్యులు చింతపట్ల సోమేశ్వరరావు. మాజీ మండల రైతు బంధు కోఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్. మాజీ పట్టణ రైతుబంధు గ్రామ కోఆర్డినేటర్ జూలపల్లి దేవేందర్ రావు. మాజీ మండల పార్టీ అధ్యక్షులు రంగు కుమార్ గౌడ్. మాజీ సర్పంచ్ బొట్ల కిష్టయ్య. మండల యూత్ నాయకులు బూర శ్యామ్ గౌడ్. సోషల్ మీడియా నాయకులు బొట్ల భాస్కర్. రంగు కుమార్. నాగుల బాబు. పిట్టల రాజు. దండు అశోక్. బొట్ల శ్రీకాంత్. కొండా వెంకన్న చిన్న పెల్లి శీను. దేవేందర్. లక్ష్మీనారాయణ. అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు

# మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**వర్ధన్నపేట, డిసెంబర్ 10 (న్యూస్ 9:-** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో శోభ పరమేశ్వరరావు దంపతులు నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి వెంట పిఎసిఎస్ చైర్మన్ మనోజ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ రాజేశ్వరరావు, నాయకులు శ్రీనివాస్, వెంకటరాజు శ్యామ్, రాజు, శ్రీనివాస్, విజయ్

# ప్రజా ఉద్యమ కళాకారులను గుర్తించిన ప్రజా ప్రభుత్వానికి ధన్యవాదాలు

## ప్రజా కవి జయరాజు ని సన్మానించిన జక్కి శ్రీకాంత్




**వర్ధన్నపేట, డిసెంబర్ 10 (న్యూస్ 9):-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక సన్మానానికి ఎంపికైన ప్రజా కవి స్ఫూర్తి ప్రదాత పకృతి ప్రేమికుడు ను వర్ధన్నపేట కాంగ్రెస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ సన్మానించడం జరిగింది. తెలంగాణ ప్రజా ప్రభుత్వం సంవత్సర కాలంలోనే తెలంగాణ సంస్కృతిని సంప్రదాయాలను విశ్వ వ్యాప్తం ప్రచారం చేసిన కళాకారులను ఉద్యమకారులను ప్రజా గాయకులను గౌరవించడం ఎంతో ఆనందకరమని ఇలాంటి నిర్ణయం తీసుకున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. జయరాజ్ అన్న తెలంగాణ ఉద్యమంలో నిరంతరం కొట్లాడి తెలంగాణ రాష్ట్ర సాధన ఏకైక లక్ష్యంగా విప్లవాల ఉద్యమాల నుండి తెలంగాణ తల్లి విముక్తి కొరకు ప్రజల గొంతుకై తన సాహిత్యాన్ని పాటలతో భోజనం చైతన్యం పరిచిన గొప్ప ప్రజా గాయకుడు కవి జయరాజ్ అని అన్నారు

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## శబరిమలలో వీఐపీ దర్శనంపై వివాదం.. హైకోర్టుకు వివరణ ఇచ్చిన స్పెషల్ ఆఫీసర్



**తిరువనంతపురం:** శబరిమల అయ్యప్ప స్వామి ఆలయంలో వీఐపీ దర్శనంపై వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. డిసెంబర్ 5వ తేదీన శబరిమల సన్నిధానంకు నటుడు దిలీప్ వెళ్లారు. అయితే ఆ సమయంలో ఆయనకు ప్రత్యేక దర్శన వసతులు కల్పించారు. దీని వల్ల సాధారణ భక్తులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఆ కేసులో హైకోర్టుకు స్పెషల్ ఆఫీసర్ వివరణ అందజేశారు. సన్నిధానం స్పెషల్ ఆఫీసర్ బిజోయ్ ఓ రిపోర్టును కేరళ హైకోర్టు సమర్పించారు.నటుడు దిలీప్ దర్శనం ఏర్పాట్లను దేవస్థానం బోర్డు చూసుకున్నట్లు ఆయన చెప్పారు. పోలీసులు ఆ ఏర్పాటు చేయలేదన్నారు. అయితే భక్తులకు దర్శనం సులభంగా కల్పించే రీతిలో తాము పనిచేస్తుంటామని సన్నిధానం వద్ద ఉన్న సీనియర్ పోలీసు అధికారులు తెలిపారు. ఈ ఘటన పట్ల దేవస్థానం విజిలెన్స్ ఇప్పటికే ఓ రిపోర్టును అందజేసింది. సన్నిధానం స్పెషల్ ఆఫీసర్ కూడా ఆ విషయాన్ని తన స్టేట్మెంట్‌లో తెలిపారు.


నటుడు దిలీప్ దర్శనం చేసుకున్న సమయంలో జరిగిన లోపాలపై ట్రావెన్‌కోర్ దేవస్థాన బోర్డును కేరళ హైకోర్టు తప్పుపట్టింది. నటుడికి ప్రిఫరెన్స్ ఇవ్వడం వల్లే సాధారణ భక్తులు సరైన రీతిలో దర్శనం చేసుకోలేకపోయినట్లు కోర్టు పేర్కొన్నది. హరివాసనం పూర్తి అయ్యే వరకు నటుడు దిలీప్ సోపానం వద్ద ఉండిపోయాడరని బెంచ్ తెలిపింది. వీఐపీ దర్శనం కోసం సాధారణ భక్తుల దర్శనం నిలిపివేయడం పట్ల కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. దీనిపై వివరణాత్మక రిపోర్టును ఇవ్వాలని కోర్టు కోరింది.

## ఢిల్లీలో మళ్లీ అధ్వాన స్థితికి చేరిన గాలి నాణ్యత.. 224గా ఏక్యూఐ లెవల్స్



**హైదరాబాద్ :** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం మళ్లీ సాధారణ స్థితికి చేరింది. గత వారం కాస్త మెరుగుపడిన వాయు నాణ్యత.. ఈ వారం అధ్వాన స్థితికి చేరింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి డేటా ప్రకారం.. మంగళవారం ఉదయం 8 గంటల సమయంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 224గా నమోదైంది.ఐటీవో ప్రాంతంలో ఏక్యూఐ లెవల్స్ 254గా, అలీపూర్‌లో 214గా, ఛాందినీ చౌక్ వద్ద 216, జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం ప్రాంతంలో 203గా గాలి నాణ్యత నమోదైంది. కొన్ని ఎయిర్ మానిటరింగ్ స్టేషన్లలో మోడరేట్ కేటగిరీలో గాలి నాణ్యత సూచీ నమోదైంది. డీటీయూలో 169, లోధి రోడ్డులో 123, నజఫ్‌గర్‌లో 142గా ఏక్యూఐ ఉంది. ఇక నిన్న ఢిల్లీలో గాలి నాణ్యత 231గా నమోదైన విషయం తెలిసిందే. గత వారం ఏక్యూఐ లెవల్స్ 200 లోపే నమోదయ్యాయి.గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు.

## యునైటెడ్ హెల్త్‌కేర్ సీఈవోను కాల్చి చంపింది ఇతనే.. 26 ఏళ్ల వ్యక్తిపై 5 నేరాభియోగాలు



**న్యూయార్క్:** యునైటెడ్ హెల్త్‌కేర్ సంస్థ సీఈవో బ్రియాన్ థాంప్సన్ కొన్ని రోజుల క్రితం న్యూయార్క్ నగరంలో హత్యకు గురైన విషయం తెలిసిందే. ఆ కేసులో అమెరికా పోలీసులు ప్రగతి సాధించారు. 26 ఏళ్ల నిందితుడు లుగి మాంగియోన్‌ను కస్టడీలోకి తీసుకున్నారు. పెన్సిల్వేనియాలోని అల్టూనా పట్టణంలో ఉన్న మెక్‌డోనాల్డ్స్‌లో అతన్ని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద త్రీడీ ప్రింట్ గన్‌తో పాటు చేయితో రాసిన డాక్యుమెంట్ సీజ్ చేశారు. అతనిపై అయిదు కేసులు బుక్ చేశారు. అతనికి బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించారు. మర్డర్‌తో పాటు ఫైర్ ఆర్మ్స్ అభియోగాలు నమోదు చేశారు.గత బుధవారం మన్‌హట్టన్‌లోని హిల్టన్ హోటల్ బయట .. బ్రియాన్ థాంప్సన్‌ను కాల్చి చంపారు. ఇన్సూరెన్స్ సంస్థ అయిన యునైటెడ్ హెల్త్‌కేర్ ఆ రోజు ఇన్వెస్టర్లతో మీటింగ్ నిర్వహిస్తోంది. అయితే ప్రీప్లాన్డ్‌గా హత్య జరిగినట్లు పోలీసులు అంచనా వేస్తున్నారు. షూటింగ్ ఘటన తర్వాత నిందితుడి కోసం న్యూయార్క్ సిటీలో భారీగా గాలింపు జరిగింది. ప్రపంచంలోని అత్యుత్తమ డిజిటల్ సర్వియలెన్స్ వ్యవస్థతో పాటు పోలీసు శునకాలను వాడారు. డ్రోన్లు కూడా వినియోగించారు.లైసెన్సు లేని ఆయుధంగా కలిగి ఉన్న కేసులో మాంగియోన్‌ను పెన్సిల్వేనియా జైలులో బంధించారు. పోలీసులకు తప్పుడు ఐడెంటిఫికేషన్ ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. నిందితుడి బ్యాక్‌ప్యాక్ బ్యాగులో ఓ త్రీడీ ప్రింట్ పిస్తోల్, త్రీడీ ప్రింట్ సైలెన్సర్, లోడెడ్ మ్యాగ్జిన్, ఆరు రౌండ్ల 9ఎంఎం అమ్యూనిషన్ ఉన్నాయి. అమెరికా పాస్‌పోర్టుతో పాటు పది వేల డాలర్లు ఉన్నాయి. దాంట్లో రెండు వేల డాలర్ల విదేశీ కరెన్సీ ఉంది.

## బోయింగ్ సంస్థలో ఉద్యోగుల తొలగింపు




**సియాటిల్:** అమెరికాలోని బోయింగ్ సంస్థలో భారీ స్థాయిలో ఉద్యోగుల్ని తొలగించారు. వాషింగ్టన్, కాలిఫోర్నియా రాష్ట్రాల్లో ఉన్న అదనపు ఉద్యోగుల్ని తీసివేశారు. సుమారు 17 వేల మందిని తొలగించే పనిలో బోయింగ్ సంస్థ ఉన్నది. వాషింగ్టన్ రాష్ట్రంలో 400 మంది, కాలిఫోర్నియా రాష్ట్రంలో 500 మంది బోయింగ్ ఉద్యోగుల్ని తొలగించారు. ఆర్థికపరమైన, రెగ్యులేటరీ సమస్యలతో ఇబ్బందిపడుతున్న ఆ సంస్థ ఉద్యోగుల్ని క్రమపద్ధతిలో తొలగించనున్నట్లు గతంలో ప్రకటించిన విషయం తెలిసిందే.రాబోయే కొన్ని నెలల్లో సుమారు పది శాతం మంది ఉద్యోగులను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. నవంబర్‌లోనే ఉద్యోగులకు సమాచారాన్ని అందజేశామని సీఈవో కెల్లి ఓర్ట్‌బర్గ్ తెలిపారు. ఇంజినీర్ల నుంచి రిక్రూటర్ల వరకు, విశ్లేషకులను కూడా తొలగించినట్లు చెప్పారు. దీని వల్ల కమర్షియల్, డిఫెన్స్, గ్లోబల్ సర్వీసులకు అంతరాయం ఏర్పడుతోందన్నారు.తొలగించిన ఉద్యోగులు.. పేరోల్‌లో రెండు నెలల పాటు ఉంటారన్నారు. వాళ్లకు హెల్త్ ఇన్సూరెన్సు లాంటి సౌకర్యాలు మరో మూడు నెలలు పాటు ఉంటాయన్నారు. 2018, 2019 సంవత్సరాల్లో బోయింగ్ 737 మ్యాక్స్ విమానాలు కూలిపోవడం వల్ల ఆర్లింగ్టన్, వర్జీనియాలోని సంస్థలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.

## పాదచారులపైకి దూసుకెళ్లిన బస్సు.. ఆరుగురు దుర్మరణం



**ముంబై:** మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ముంబైలోని కుర్లాలో మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన బెస్ట్ బస్సు అదుపుతప్పి పాదచారులపైకి దూసుకెళ్లింది. దీంతో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో 49 మంది గాయపడ్డారు. సోమవారం రాత్రి కుర్లా నుంచి అంధేరికి వెళ్తున్న బెస్ట్ బస్సు బుద్ధ కాలనీ వద్ద బ్రేకులు ఫెయిల్ అయ్యాయి. దీంతో అది పాదచారులు, కొన్ని వాహనాలపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు హాస్పిటల్‌లో మరణించారు.

## మహా కుంభ మేళా పుణ్య క్షేత్ర యాత్ర-తెలుగు రాష్ట్రాల నుంచి ఐఆర్‌సీటీసీ 8 రోజుల టూర్ ప్యాకేజీ

**హైదరాబాద్ :** మహా కుంభ మేళాకు ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. వచ్చే ఏడాది జనవరి 13న మొదలై, ఫిబ్రవరి 26 వరకు మహా కుంభ మేళా నిర్వహిస్తారు. ఈ కుంభమేళా ఒక పవిత్ర సంప్రదాయం. సమాజంలోని అన్ని వర్గాల ప్రజల వచ్చే అతిపెద్ద మతపరమైన కార్యక్రమం. గంగా, యమునా, సరస్వతి నదుల సంగమ ప్రదేశంలో పుణ్యస్నానం చేసిన వారికి జన్మ, పునర్జన్మల నుంచి విముక్తి లభిస్తుందని భక్తుల నమ్మకం. ఉత్తర్ ప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ వద్ద మహా కుంభమేళా నిర్వహిస్తారు. కుంభ మేళాకు వెళ్లేందుకు తెలుగు రాష్ట్రాల భక్తుల కోసం ఐఆర్‌సీటీసీ ప్రత్యేక ప్యాకేజీ అందుబాటులోకి తెచ్చింది.వారణాసి (కాశీ) - అయోధ్య - ప్రయాగ్‌రాజ్ పుణ్య క్షేత్రాలను కవర్ చేస్తూ భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు ద్వారా " మహా కుంభ పుణ్య క్షేత్ర యాత్ర " టూర్ ప్యాకేజీని ఐఆర్‌సీటీసీ అందిస్తోంది. 8 రోజుల పర్యటనలో మూడు పుణ్య క్షేత్రాలను సందర్శించవచ్చు. సికింద్రాబాద్ నుంచి బయలుదేరే ఈ రైలు తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల మీదుగా కాశీ, అయోధ్య, ప్రయాగ్ రాజ్ వెళ్తుంది.మహా కుంభ పుణ్య క్షేత్ర యాత్ర ముఖ్యాంశాలుటూర్ వ్యవధి -7 రాత్రులు/8 రోజులు



కవర్ చేసే యాత్రా ప్రదేశాలు -వారణాసి, అయోధ్య, ప్రయాగ్‌రాజ్‌పర్యటన తేదీ : 19.01.2025ప్రయాణం ఇలా : వారణాసి - అయోధ్య - ప్రయాగ్‌రాజ్‌సీట్ల సంఖ్య : 576 బోర్డింగ్ / డీ బోర్డింగ్ స్టేషన్లు : సికింద్రాబాద్, భువనగిరి, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి, విజయనగరం. టూర్ ధర (ప్రతి వ్యక్తికి) :ఎకానమీ -రూ 22635(పెద్దలకు)- రూ 21740(పిల్లలకు)స్టాండర్డ్-రూ. 31145(పెద్దలకు) - రూ. 30095 (పిల్లలకు)కంఫర్ట్ -రూ 38195(పెద్దలకు)- రూ 36935 (పిల్లలకు)టూర్ వివరాలుడే-01 (19.01.2025) - సికింద్రాబాద్ నుంచి ట్రైన్ బయలుదేరుతుంది. తెలుగు రాష్ట్రాల్లోని పలు స్టేషన్లలో బోర్డింగ్‌డే-02 (20.01.2025) - బోర్డింగ్‌డే-03 (21.01.2025) - వారణాసి (బనారస్) చేరుకుంటారు. భోజనం చేసి గంగా హారతికి వెళ్తారు.

డే-04 (22.01.2025) - రోడ్డు మార్గంలో ప్రయాగ్‌రాజ్‌కు వెళ్తారు(సుమారు 120 కి.మీ.). ప్రయాగ్‌రాజ్ వద్ద టెంట్ సిటీలో స్టే చేస్తారు. భోజనం చేసి కుంభమేళాకు వెళ్తారు. సందర్శన, కుంభ స్నానం చేస్తారు. అనంతరం టెంట్ సిటీలో రాత్రి బస చేస్తారు.డే-05 (23.01.2024) - రోడ్డు మార్గంలో వారణాసికి వెళ్తారు. కాశీ విశ్వనాథ దేవాలయం, కాశీ విశాలాక్షి, అన్నపూర్ణా దేవి ఆలయాన్ని సందర్శిస్తారు. రాత్రికి కాశీలో బస చేస్తారు.డే -06 (24.01.2025) - అయోధ్య చేరుకుంటారు. శ్రీ రామజన్మ భూమి, హనుమాన్ గర్హిని సందరిృస్తారు. సాయంత్రం 10:00 గంటలకు అయోధ్య నుంచి బయలుదేరతారు.డే-07 (25.01.2025)- - డీ బోర్డింగ్

## అద్భుతం.. యాదాద్రి రైల్వే స్టేషన్ రూపురేఖలు మారబోతున్నాయ్!

**హైదరాబాద్ :** అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా.. రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నారు. తాజాగా.. యాదాద్రికి సంబంధించి సౌత్ సెంట్రల్ రైల్వే కీలక ప్రకటన చేసింది. యాదాద్రి రైల్వే స్టేషన్ ప్రతిపాదిత డిజైన్ లను విడుదల చేసింది. ఆలయం రూపంలో ప్రతిపాదిత డిజైన్ ఉంది.యాదాద్రి రైల్వే స్టేషన్ ప్రతిపాదిత డిజైన్‌అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా.. యాదాద్రి రైల్వే స్టేషన్‌ను పునర్ అభివృద్ధి చేస్తున్నట్టు.. దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. రూ.24.5 కోట్లతో..యాదాద్రి స్టేషన్‌ను అభివృద్ధి చేయబోతున్నట్టు వివరించింది. దీనికి సంబంధించిన ప్రతిపాదిత డిజైన్‌లపై విడుదల చేసింది. ఆలయం రూపం వచ్చేలా యాదాద్రి స్టేషన్‌ను అభివృద్ధి చేయనున్నారు. ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి.దేశంలోని రైల్వేస్టేషన్ల సామర్థ్యాన్ని పెంచడం, ప్రయాణికుల అవసరాలకు తగ్గట్లుగా అధునాతన సౌకర్యాలు కల్పించడం కోసం కేంద్ర ప్రభుత్వం 'అమృత్ భారత్ స్టేషన్ల' పథకాన్ని ప్రారంభించింది. రైల్వే స్టేషన్ల అప్ గ్రేడేషన్ ప్రక్రియలో భాగంగా.. తెలంగాణలో మొత్తం 39 స్టేషన్లను రైల్వేశాఖ గుర్తించింది. వీటిని పూర్తిగా ఆధునీకరించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా మొదటి విడతలో తెలంగాణ నుంచి 21 స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నారు.మొదటి విడతలో 21..యాదాద్రి (యాదాద్రి భువనగిరి)- రూ.24.5 కోట్లుహైదరాబాద్ (నాంపల్లి) -




రూ.309 కోట్లునిజామాబాద్ - రూ.53.3 కోట్లుకామారెడ్డి - రూ.39.9 కోట్లుమహబూబ్‌నగర్ - రూ.39.9 కోట్లుమహబూబాబాద్ - రూ.39.7 కోట్లుమలక్‌పేట్ (హైదరాబాద్)- రూ.36.4 కోట్లుమల్కాజ్‌గిరి (మేడ్చల్) - రూ.27.6 కోట్లుఉప్పుగూడ (హైదరాబాద్)- రూ.26.8 కోట్లుహఫీజ్ పేట (హైదరాబాద్) - రూ.26.6 కోట్లుహైటెక్ సిటీ (హైదరాబాద్) -రూ. 26.6 కోట్లుకరీంనగర్ - రూ.26.6 కోట్లురామగుండం (పెద్దపల్లి)- రూ.26.5 కోట్లుఖమ్మం - రూ.25.4 కోట్లుమధిర (ఖమ్మం) - రూ.25.4 కోట్లుజనగాం - రూ.24.5 కోట్లుకాజీపేట జంక్షన్ (హన్మకొండ)- రూ.24.5 కోట్లుతాండూర్ (వికారాబాద్)- రూ.24.4 కోట్లుభద్రాచలం రోడ్ (కొత్తగూడెం)- రూ.24.4 కోట్లుజహీరాబాద్ (సంగారెడ్డి)- రూ.24.4 కోట్లుఆదిలాబాద్ - రూ.17.8 కోట్లుం చేస్తారు..రైల్వే స్టేషన్ల ఆధునీకరణ కోసం ప్రారంభించిన 'అమృత్ భారత్ స్టేషన్ల' పథకంలో భాగంగా.. స్టేషన్లను ఆధునీకరించడంతో పాటు స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం, స్టేషన్లో స్వచ్ఛత ఉండేలా చూడటం, ప్రయాణికుల వెయిటింగ్ హాల్స్ , టాయిలెట్స్, లిఫ్టులు, ఎస్కలేటర్లు, ఉచిత వై-ఫై సదుపాయాన్ని కల్పిస్తారు. స్థానిక ఉత్పత్తులకు సరైన గుర్తింపు కల్పించేందుకు 'వన్ స్టేషన్ వన్ ప్రొడక్ట్' షాపులు, ప్రయాణికులకు అవసరమైన సమాచారం అందించే వ్యవస్థలు, ఎగ్జిక్యూటివ్ లాంజ్‌లు, స్టేషన్ ముందు, వెనక భాగాల్లో మొక్కల పెంపకం, చిన్న గార్డెన్లు వంటివి ఏర్పాటు చేస్తారు.రైల్వే స్టేషన్ లో బిజినెస్ మీటింగ్స్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేయనున్నారు. దీంతోపాటు అవసరమైన నిర్మాణాలు చేపట్టడం, నగరానికి ఇరువైపులా ఉన్న ప్రాంతాలను అనుసంధానం చేయడం, దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు, సుస్థిర-పర్యావరణ అనుకూల పరిష్కారాలు, పట్టాలకు ఇరువైపులా కాంక్రీట్ బాటలు, రూఫ్ ప్లాజాలు, అవసరమయ్యే ఇతర వసతులను కూడా 'అమృత్ భారత్ స్టేషన్ల' పథకంలో భాగంగా చేపట్టనున్నారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో వచ్చే 40 ఏళ్ల అవసరాలు తీర్చేవిధంగా అభివృద్ధి చేసేందుకు తెలిసిందే.

## హైదరాబాద్ నగరంలో మరో 3 స్కైవాక్‌లు.. ఈ ప్రాంతాల వారికి గుడ్‌న్యూస్

**హైదరాబాద్ :** ప్రభుత్వం హైదరాబాద్ సిటీపై ఫోకస్ పెట్టింది. ముఖ్యంగా మౌలిక వసతుల కల్పనపై రేవంత్ సర్కారు పట్టుదలగా పనిచేస్తోంది. రోడ్లు, అండర్ పాస్‌లు, స్కైవాక్‌లు నిర్మిస్తున్నారు. తాజాగా నగరంలో మరో 3 స్కైవాక్‌లు నిర్మించాలని అధికా రులు ప్లాన్ చేశారు. ఉప్పల్‌లో నిర్మించింది ఉపయో గకరంగా ఉంది.ఉప్పల్ స్కైవాక్‌తెలంగాణ రాష్ట్రానికి హైదరాబాద్ నగరం వరం అనే అభిప్రాయం విస్తృతంగా ఉంది. అందుకే ఏ పార్టీ అధికారంలో ఉన్నా.. హైదరాబాద్ అభివృద్ధిపై స్పెషల్ ఫోకస్ పెడుతున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. హైదరాబాద్ నగరంలో రోడ్లు, ఫ్లైఓవర్లు, స్కైవాక్‌లు నిర్మించింది. ప్రస్తుత ప్రభుత్వం కూడా ఆ పనులను కొనసాగిస్తోంది. దీంతో హైద రాబాద్ అభివృద్ధి పరుగులు పెడుతోంది.తాజాగా.. హైదంాబాద్ నగరంలో మరో మూడు కొత్త స్కైవాక్‌లను నిర్మించాలని అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. వాటికి అనుమతి రాగానే పనులు మొదలుపెట్టనున్నారు. అల్విన్‌కాలనీ చౌరస్తా, మియాపూర్, ఆరాంఘర్ కూడళ్ల కొత్తగా స్కై వాక్‌ల నిర్మా ణానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. పరిపాలన అనుమతులు రాగానే ఇక్కడ



స్కైవాక్‌లు నిర్మించనున్నారు.ఉప్పల్‌లో ఉపయోగకరంగా..హెచ్-సిటీలో భాగంగా ఇప్పటికే ఉప్పల్ కూడలిలో స్కై వాక్ అందుబాటులోకి వచ్చింది. రూ.25 కోట్లత వ్యయంతో రామంతాపూర్ రోడ్డు, నాగోల్, వరంగల్ రోడ్డు, మెట్టుగూడ మార్గాలతోపాటు.. ఉప్పల్ మెట్రోరైలు స్టేషన్‌ను కలుపుతూ ఈ స్కైవాక్ నిర్మించారు. అన్ని వైపులా మెట్లు, లిఫ్టులు ఏర్పాటు చేశారు. రహేజా మైండ్‌స్పేస్ ప్రాంగణంలోనూ ఇలాంటి నిర్మాణం ఉపయోగకరంగా ఉందనే అభిప్రాయాలు ఉన్నాయి. అందుకే మరిన్ని స్కై వాక్‌లు అవసరమని జీహెచ్‌ఎంసీ ఇటీవల ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది .వేగంగా నిర్మాణాలు..హెచ్ సిటీ ప్రాజెక్టు కింద తాజాగా మున్సిపల్ శాఖ రూ.5,942 కోట్ల అంచనా వ్యయంతో 23 పనులు చేపట్టాలని హెచ్‌ఎండీఏకు పరిపాలన అనుమతి ఇచ్చింది. మొదట 2 కూడళ్ల వద్ద.. గచ్చిబౌలి ట్రిపుల్ ఐటీ కూడలిలో రూ.459 కోట్లతో 2 ఫ్లైఓవర్లు, 2 అండర్‌పాస్‌లు నిర్మించనున్నారు. రూ.158 కోట్లతో విప్రో చౌరస్తాలో ఓ ఫ్లైఓవర్, ఐసీఐసీఐ చౌరస్తాలో అండర్‌పాస్ నిర్మాణానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.ఫోర్త్ సిటీ..హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ నగరాలతో పాటుగా.. కొత్తగా ఫోర్త్ సిటీ నిర్మిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఆ దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. ఫోర్త్ సిటీ విషయంలో రేవంత్ గట్టి లక్ష్యాలను పెట్టుకున్నారు. ఓ ప్రణాళికాబద్ధమైన నగరంగా హైదరాబాద్ ఆధారంగా దాన్ని అభివృద్ధి చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే పలు రంగాల హబ్‌లను అక్కడ ఏర్పాటు చేయాడానికి ప్రతిష్టాత్మక సంస్థలతో చర్చలు జరిపారు. ఫార్మా రంగానికి పెద్ద పీట ఉన్నా.

## ఈ ఎలక్ట్రిక్ బైక్ కొనాలనుకునే కస్టమర్లకు జనవరి 1న షాక్.. డిసెంబర్ 31లోపు కొంటేనే బెటర్



**హైదరాబాద్ :** బెంగళూరుకు చెందిన పెర్ఫార్మెన్స్ ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ బ్రాండ్ అల్ట్రావయొలెట్ ఎఫ్ 77 మ్యాక్ 2 ధరలను 2025 జనవరి 1 నుండి పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ ఎలక్ట్రిక్ బైక్ ప్రారంభ ఎక్స్-షోరూమ్ ధర స్టాండర్డ్ వేరియంట్ రూ .2.99 లక్షలుగా ఉంటుందని కంపెనీ స్పష్టం చేసింది. కంపెనీ రెకాన్ వేరియంట్‌ను ఖరీదైనదిగా చేస్తుంది. దీని ధర రూ .3.99 లక్షలు (ఎక్స్-షోరూమ్). మోటార్ సైకిల్ ధర 5 శాతం లేదా సుమారు రూ .20,000 పెరుగుతుంది.పెరుగుతున్న ఇన్‌పుట్ ఖర్చులు, మారుతున్న మార్కెట్ డైనమిక్స్ ధరల పెరుగుదలకు కారణమని కంపెనీ ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది. ఈ నెలలో ఎఫ్ 77 రెండు వేరియంట్లపై కంపెనీ రూ .14,000 వరకు పరిమిత కాల తగ్గింపును అంది స్తోంది. అల్ట్రావయొలెట్ ఎఫ్77 ఫీచర్లు చూస్తే.. బ్లూ, ఆస్టరాయిడ్ గ్రే, టర్బో రెడ్, ఆఫ్టర్బర్నర్ ఎల్లో, స్టెల్త్ గ్రే, కాస్మిక్ బ్లాక్, ప్లాస్మా రెడ్, సూపర్‌సోనిక్ సిల్వర్, స్టెల్లార్ వైట్ కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. పాత మోడల్‌తో పోలిస్తే ఛార్జింగ్ పోర్ట్ క్యాప్ ఇప్పుడు అల్యూమినియంతో తయారైంది.ఫ్రంట్ ఫోర్క్‌లలో ఉన్న ఎఫ్ 77 గ్రాఫిక్స్‌ను కూడా కొత్త రంగులతో జోడించారు. ఇందులో మూడు రైడ్ మోడ్లు, 5 అంగుళాల టీఎఫ్టీ, ఆటో-డిమ్మింగ్ లైట్లు, హిల్ హోల్డ్, ఏబీఎస్, డైనమిక్ స్టెబిలిటీ కంట్రోల్ ఉన్నాయి. అయితే రెకాన్ వేరియంట్ నాలుగు స్థాయిల ట్రాక్షన్ నియంత్రణను కూడా అందిస్తుంది.ఎఫ్ 77 మ్యాక్‌కు శక్తిని ఇవ్వడానికి 27 కిలోవాట్ల మోటారును ఉపయో గిస్తుంది. రెకాన్ 30 కిలోవాట్ల మోటారును ఉపయోగిస్తుంది. స్టాండర్డ్ బైక్ 7.1 కిలోవాట్ల బ్యాటరీని కలిగి ఉంది. రెకాన్ ట్రిమ్ 10.3 కిలోవాట్ల యూనిట్‌తో ఉంటుంది.

# వింటర్ వైరస్‌లకు వెరవొద్దు.. సీజనల్ వ్యాధుల్ని తప్పించుకుందాం ఇలా..

**హైదరాబాద్ :** శీతకాలంలో సహజంగానే వైరస్‌ల ప్రభావం ఎక్కువ. వీటితోపాటు బ్యాక్టీరియాలు కూడా తమ ప్రతాపం చూపుతున్నాయి. కొన్ని వైరస్‌లలోని జన్యువులలో ఉత్పరివర్తనలు (మ్యుటేషన్) జరగడం వల్ల కొత్తరకం వైరస్‌లు ఏర్పడతాయి. ఇవి మందులకు తొందరగా లొంగవు. వేగంగా వ్యాప్తి చెంది విజృంభిస్తాయి. ఒక్కోసారి ఆ వైరస్ మహమ్మారి (ఎపిడిమిక్)గా ప్రబలే ప్రమాదమూ ఉంది. గతేడాది చలి కాలంలో ఎడినో వైరస్ పిల్లలపై తీవ్రంగా ప్రభావం చూపింది. ఈ సంవత్సరం ఇన్ఫ్లూయెంజా, మైకోప్లాజ్మా, ఆర్‌ఎస్ వైరస్‌లు పిల్లలకు ఎక్కువగా సోకుతున్నాయి. వీటిలో మైకోప్లాజ్మా తీవ్రమైన ప్రభావం చూపుతున్నది. చలి కాలంలో చిన్నారులు ఎలాంటి సీజనల్ వ్యాధుల బారినపడే ప్రమాదముంది? వాటివల్ల కలిగే అనర్థాలేమిటి? ఈ సీజన్‌లో మైకోప్లాజ్మా బారినపడకుండా చిన్నారులను ఎలా కాపాడుకోవాలి? ఆ వైరస్‌కు గురైతే ఎలా గుర్తించాలో నేటి 'ఊపిరి'లో తెలుసుకుందాం.చలికాలంలో అనారోగ్యం కలిగించే వైరస్‌ని 'వింటర్ వైరస్' అంటారు. వీటిలో రైనో వైరస్, ఎంటిరో వైరస్, కరోనా వైరస్, ఇన్ఫ్లూయెంజా (ఫ్లూ) పిల్లలకు ఎక్కువగా సోకుతుంటాయి. ఈ సీజన్‌లో పిల్లలపై ఆర్‌ఎస్‌వీ, మైకోప్లాజ్మా బ్యాక్టీరియా అధికంగా ప్రభావం చూపుతాయి. వీటి తర్వాత ఇన్ఫ్లూయెంజా(ఫ్లూ) వైరస్ ఎక్కువమందిపై ప్రభావం చూపుతుంటుంది. 1-5 ఏండ్ల మధ్య వయసు పిల్లలు ఎక్కువగా ఆర్‌ఎస్ వైరస్ బారినపడుతుంటారు. అలాగే ఒక్కో సంవత్సరం ఒక్కో రకమైన వైరస్ మహమ్మారి (ఎపిడిమిక్)గా మారుతున్నది. ఇలా ఏడాదికి ఒక వైరస్ పిల్లలపై ఎక్కువ ప్రభావం చూపుతుంది. నెలలు నిండకుండా పుట్టిన (ప్రీమెచ్యూర్డ్) పిల్లలు, ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్న చిన్నారులు, పుట్టుకతో గుండె సమస్యలు ఉన్న బాలలు, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న పిల్లలకు ఈ వైరస్‌లు ఎక్కువగా సోకే ప్రమాదం ఉంది. వీటి ప్రభావం కూడా అధికంగా ఉంటుంది.మైకోప్లాజ్మాజిఈ సంవత్సరం మైకోప్లాజ్మా బ్యాక్టీరియా విజృంభిస్తున్నది. ఇది పిల్లల్లో



న్యుమోనియా కలిగిస్తుంది. సాధారణంగా మైకోప్లాజ్మా ఐదేండ్లు పైబడిన పిల్లలకు సోకుతుంది. కానీ, ఈ సీజన్‌లో 5 ఏండ్లలోపు పిల్లలకు కూడా వస్తున్నది. ఈ బ్యాక్టీరియా వల్ల న్యుమోనియా బారినపడుతున్న పిల్లల సంఖ్య పెరుగుతున్నది. మైకోప్లాజ్మా ఈ స్థాయిలో విజృంభించడం దేశంలో ఇదే తొలిసారి.మైకోప్లాజ్మా లక్షణాలు జ్వరం దగ్గుజి ఆయాసం శ్వాస సమస్య శరీరంపై ఎర్రని చారలు రక్త కణాలు త్వరగా క్షీణించడంనిర్ధారణ పద్ధతులు లక్షణాల ఆధారంగా వ్యాధి అంచనా ఐజీఎం పద్ధతిలో రక్త పరీక్షలు పీసీఆర్ పరీక్షలు చికిత్సా విధానంమైకోప్లాజ్మా సోకిన రోగికి ప్రత్యేక చికిత్సా విధానమంటూ లేదు. లక్షణాల ఆధారంగా సపోర్టివ్ ట్రీట్‌మెంట్ ఇవ్వాలి. న్యుమోనియా బారినపడితే అది ఏ రకమైన వ్యాధి? దానికి కారణం ఏమిటి? తెలుసుకోవాలి. న్యుమోనియాకి కారణాన్ని గుర్తించకుండా గుడ్డిగా చికిత్స చేస్తే కోలుకోరు. కొందరికి ఐసీయూ చికిత్స అవసరం ఏర్పడవచ్చు. ఆలస్యం చేస్తే ప్రమాదకరంగా పరిణమించవచ్చు.ఆర్‌ఎస్ వైరస్‌రెస్పిరేటరీ సిన్సీషియల్ వైరస్ (ఆర్‌ఎస్‌వీ) ఒక సీజనల్ వైరస్. సీజన్ వ్యాధుల్లో మైకోప్లాజ్మా తర్వాత ఆర్‌ఎస్‌వీ రెండోస్థానంలో ఉంది. ఇది జూలై డిసెంబర్ మధ్య ప్రభావవంతంగా ఉంటుంది. గుండె సమస్యలున్న పిల్లలు, నెలలు నిండక ముందు (ప్రీ మెచ్యూర్డ్) పుట్టిన పిల్లలపై ఆర్‌ఎస్‌వీ ఎక్కువ ప్రభావం చూపుతుంది. ఈ వైరస్ ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది. దగ్గడం, తుమ్మడం, నోటి తుంపర్లు ద్వారా వైరస్ వ్యాప్తి జరుగుతుంది. రోగి వాడిని వస్తువులు వినియోగించినా వైరస్ ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది.వ్యాధి లక్షణాలు జలుబుజి దగ్గుజి స్వల్ప జ్వరం ఆయాసం ఊపిరితిత్తుల్లోని వాయు నాళాలు మూసుకుపోయి శ్వాస సమస్యలు తలెత్తుతాయి. అప్పుడు శరీరానికి కావాల్సినంత ప్రాణవాయువు అందదు.చికిత్సా విధానంఆర్‌ఎస్‌వీ బారినపడిన రోగి కోసం ప్రత్యేకంగా మందులేవీ లేవు. లక్షణాలను బట్టి చికిత్స చేస్తారు. కొందరికి ఐసీయూ చికిత్స కూడా అవసరం పడవచ్చు. సాధారణంగా ఏడాదిలోపు వయసు పిల్లల్లో వస్తున్నందున అప్రమత్తంగా ఉండాలి. ఇటీవల 1- 5 సంవత్సరాల మధ్య వయసు పిల్లల్లో కూడా కనిపిస్తున్నది. తల్లిదండ్రులు ఈ వైరస్ పట్ల అప్రమత్తంగా ఉండటం అవసరం. వ్యాధి లక్షణాలు కనిపిస్తే సకాలంలో చికిత్స చేయించాలి.ఇన్ఫ్లూయెంజాఇన్ఫ్లూయెంజా సాధారణ సీజనల్ వ్యాధి. అలాగని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాంతకంగానూ మారవచ్చు. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు, గర్భిణులు ఇన్ఫ్లూయెంజా వైరస్ పట్ల అప్రమత్తంగా ఉండాలి. దీనివల్ల న్యుమోనియా వచ్చే ప్రమాదం ఉంటుంది. పిల్లల్లో ఊపిరితిత్తులు ఇన్‌ఫెక్షన్‌కు గురవుతాయి. అప్పుడు శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడతారు. సకాలంలో సరైన చికిత్స అందించకపోతే పరిస్థితి చేయిదాటే ప్రమాదం ఉంది. ఇన్ఫ్లూయెంజా కూడా ఒక అంటు వ్యాధి. ఇది ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది. ఫ్లూ ఉన్నవారు తుమ్మినా, దగ్గినా తుంపర్ల ద్వారా గాలిలో వ్యాపిస్తూ ఇతరులకు సోకుతుంది. ఇంట్లో ఒకరికి సోకితే దాదాపు అందరినీ చుట్టే స్తుంది.లక్షణాలుజి తీవ్రమైన జ్వరం దగ్గు, జలుబు ఒంటి నొప్పులు గొంతు నొప్పి ఆయాసం చికిత్సా పద్ధతులు ఇన్ఫ్లూ యెంజాకు ప్రత్యేకమైన చికిత్స లేదు. లక్షణాలను బట్టి మం దులతో చికిత్స చేస్తారు. ఇన్ఫ్లూయెంజాను గొంతు, ముక్కు ద్వా రా స్వాబ్ పరీక్షలు నిర్వహించి ఏ రకమైన నిర్ధారించవచ్చు.


# మీ జుట్టు, చర్మం ఆరోగ్యంగా ఉండాలంటే.. ఈ సూచనలు పాటించడం తప్పనిసరి..!

**హైదరాబాద్ :** ప్రస్తుత ఉరుకుల పరుగుల బిజీ యుగంలో చాలా మంది నిత్యం అనేక సందర్భాల్లో ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. పని ఒత్తిడి, కుటుంబ సమస్యలు, ఆర్థిక సమస్యల కారణంగా తీ( వమైన ఒత్తిడి బారిన పడుతున్నారు. అలాగే అస్తవ్యస్తమైన జీవ న విధానాన్ని పాటిస్తున్నారు. దీంతో పోషకాహార లోపం ఏర్ప డుతోంది. అలాగే కాలుష్యానికి కూడా గురవుతున్నారు. దీర్ఘ కాలిక అనారోగ్య సమస్యలు కూడా చాలా మందికి వస్తు న్నాయి. అయితే వీటన్నింటి వల్ల శిరోజాలు, చర్మ సమస్యలను ఎదుర్కొంటున్నారు. జుట్టు రాలడం, చిట్లిపోవడం, చర్మం కాంతివిహీనంగా మారడం, మొటిమలు, మచ్చలు ఏర్పడడం వంటి సమస్యల బారిన పడుతున్నారు .ప్రోటీన్లు.. అయితే జుట్టు లేదా చర్మం ఆరోగ్యంగా ఉండాలంటే అందుకు ప్రోటీన్లు ఎంతగానో దోహదపడతాయి. ప్రోటీన్లు ఉన్న ఆహారాన్ని తీసుకోవడం వల్ల కెరాటిన్, కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఇవి జుట్టు, చర్మానికి ఎంతగానో అవసరం. ప్రోటీన్లను రోజూ సరిగ్గా తీసుకోకపోతే జుట్టు సమస్యలు వస్తాయి. జుట్టు రాల ుతూ చిట్లిపోతుంది. కాంతివిహీనంగా మారుతుంది. చుండ్రు సమస్య ఇబ్బందులకు గురి చేస్తుంది. అలాగే చర్మం కూడా పాలిపోయినట్లు అవుతుంది. చర్మం పగులుతుంది. కాంతి పోతుంది. కనుక ప్రోటీన్లు ఉండే ఆహారాలను రోజూ తీసు కోవాల్సి ఉంటుంది. దీంతో



శిరోజాలు, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.తీపి పదార్థాలు..చాలా మంది స్వీట్లను అధికంగా తింటుంటారు. లేదా ఇతర తీపి పదార్థాలు, పిండి పదార్థాలను అధికంగా తింటుంటారు. దీని వల్ల శరీరంలో గ్లూకోజ్ నిల్వలు పెరిగిపోతాయి. దీంతో ఇన్సులిన్ అధికంగా ఉత్పత్తి అవుతుంది. ఇన్సులిన్ శరీరంలో ఎక్కువగా ఉంటే అది చర్మం, జుట్టుపై నెగెటివ్ ప్రభావాన్ని చూపిస్తుంది. చర్మం నల్లగా అయ్యేలా చేస్తుంది. అలాగే శిరోజాలు రాలిపో తుం టాయి. జుట్టు చిట్లుతుంది. చుండ్రు సమస్య ఇబ్బందులకు గురి చేస్తుంది. దీంతోపాటు శరీరంలో వాపులు వస్తాయి. కనుక తీపి పదార్థాలన తక్కువగా తినాలి. లేదా పూర్తిగా మానేస్తే శిరోజాలు, చర్మం ఆరోగ్యంగా ఉంటాయి.ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు..ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఆరోగ్యకరమైన కొవ్వుల జాబితాకు చెందుతాయి. ఇవి ఎక్కువగా అవకాడో, నట్స్, విత్తనాలు, చేపలు వంటి ఆహారాల్లో ఉంటాయి. కనుక ఈ ఆహారాలను తరచూ తింటుంటే శిరోజాలను, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. ఒమెగా 3 కొవ్వు ఆమ్లాలు శిరోజాలను చిట్లకుండా చూస్తాయి. జుట్టును ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో జుట్టు పొడవుగా, ఒత్తుగా పెరుగుతుంది. దృఢంగా కూడా ఉంటుంది. అలాగే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. చర్మంపై ఉండే మొటిమలు, మచ్చలు పోతాయి. చర్మం కాంతివంతంగా మారుతుంది. కనుక ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉండే ఆహారాలను తీసుకోవాల్సి ఉంటుంది.నీళు ..రోజూ తగినన్ని నీళ్లను కూడా తాగాల్సి ఉంటుంది. తగినన్ని నీళ్లను తాగకపోతే చర్మం డల్‌గా మారుతుంది. శిరోజాలు కాం తిని కోల్పోతాయి. మృదువుగా ఉండలేవు. కాబట్టి రోజుకు తగి నన్ని నీళ్లను తాగాల్సి ఉంటుంది. చాలా మంది ప్రాసెస్ చేయ బడిన ఆహారాలను తింటుంటారు. ఇవి మనకు ఏమాత్రం లాభం కలిగించవు సరికదా, నష్టాన్నే కలిగిస్తాయి. ముఖ్యంగా జుట్టు, చర్మ సమస్యలను తెచ్చి పెడతాయి. కనుక ఇలాంటి ఆహారాలకు దూరంగా ఉంటే శిరోజాలు, చర్మాన్ని ఆరోగ్యంగా ఉం చుకో వచ్చు.

# భోజనం చేసేటప్పుడు నీళ్లను తాగాలా.. వద్దా.. వైద్య నిపుణులు ఏమంటున్నారు..?



**హైదరాబాద్ :** భోజనం చేసేటప్పుడు నీళ్లను తాగవద్దని కొందరు చెబుతు ంటారు. నీళ్లను తాగడం వల్ల జీర్ణ రసాలు సరిగ్గా ఉత్పత్తి కావని, తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం కాదని, దీంతో అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు వస్తాయని అంటు ంటారు. అయితే కొందరు మాత్రం భోజనం చేసేటప్పుడు నీళ్లను తాగితేనే మంచిదని, ఇది ఆహారంతో సరిగ్గా కలుస్తు ందని, ఆహారం సులభంగా జీర్ణం అయ్యేందుకు నీళ్లు ఎంత గానో దోహదపడతాయని అంటుంటారు. అయితే వీటిలో ఏది నిజం, ఎవరు చెబుతున్నది అర్థం చేసుకోవాలి, దేన్ని పాటించాలి.. అని చాలా మంది కన్‌ఫ్యూజ్ అవుతుంటారు. అయితే ఈ విషయంలో డాక్టర్లు ఏమని సమాధానం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.అర గ్లాసు చాలు..భోజనం చేసేటప్పుడు నీళ్లను తాగితేనే మంచిదని డాక్టర్లు చెబుతున్నారు. దీంతో మనం తిన్న ఆహారం సులభంగా పేగుల్లో కదులుతుంది. దీని వల్ల ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. అలాగే మలబద్దకం అన్నది ఉండదు. అయితే భోజనం చేసేటప్పుడు మరీ ఎక్కువ నీటిని తాగకూడదు. అర గ్లాసు నీళ్లను మాత్రమే తాగాలని అంటున్నారు. దీని వల్ల మనం తినే ఆహారం పేగుల్లో సులభంగా కదులుతుంది. అలాగే గొంతు పట్టేయకుండా ఉంటుంది. కాస్త నీటిని తాగితే ఫర్వాలేదు. జీర్ణాశయం అందుకు అనుగుణంగా ఆమ్లాలను ఉత్పత్తి చేస్తుంది. అయితే ఎక్కువ నీటిని మాత్రం తాగకూడదు. అలా చేస్తే కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్తి వంటి సమస్యలు వస్తాయి.30 నిమిషాల ముందు..ఇక భోజనం చేయడానికి 30 నిమిషాల ముందు నీళ్లను తాగితే మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఇలా చేయడం వల్ల మనం తినే ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా గ్రహిస్తుంది. అలాగే మలబద్దకం సమస్య ఉండదు. ఈ విధంగా నీళ్లను తాగడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఫలితంగా ఇది బరువు తగ్గేందుకు ఎంతగానో సహాయ పడుతుంది. అలాగే భోజనం చేసిన అనంతరం నీళ్లను 30 నిమిషాలు ఆగాక తాగాలి. దీంతో తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. గ్యాస్ సమస్య ఉత్పత్తి అవకుండా ఉంటుంది. జీర్ణ సమస్యలు ఉండవు.కూల్ డ్రింక్స్, సోడాలు..అయితే చాలా మంది భోజనం చేసే సమయంలో కూల్ డ్రింక్స్, సోడా వంటి పానీయాలను సేవిస్తుంటారు. భోజనం చేసే సమయంలో ఎట్టి పరిస్థితిలోనూ వీటిని తాగరాదు. ఇవి జీర్ణ క్రియకు ఆటంకం కలిగిస్తాయి.
మనం తిన్న ఆహారంలో ఉండే పోషకాలను శరీరం శోషించుకోకుండా చూస్తాయి. దీంతో మనకు పోషకాలు సరిగ్గా లభించవు. అలాగే మనం తినే ఆహారం కూడా సరిగ్గా జీర్ణం కాదు. ఫలితంగా అది శరీరంలో కొవ్వుగా పేరుకుపోతుంది. ఇది బరువును పెంచుతుంది.
కనుక భోజనం చేసేటప్పుడు సోడాలు, కూల్ డ్రింక్స్ తాగకపోవడమే మంచిది. ఇలా ఆహారం, నీరు విషయంలో నియమాలను పాటిస్తే ఆరోగ్యంగా ఉండవచ్చు. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది.

# ఉత్తరాదిపై చలి పంజా.. పడిపోయిన ఉష్ణోగ్రతలు



**హైదరాబాద్ :** దేశంలోని ఉత్తరాది రాష్ట్రాలపై చలి పంజా విసురుతున్నది. ఢిల్లీ సహా పలు ఉత్తరాది రాష్ట్రాల ప్రజలు చలికి గజగజ వణుకు తున్నారు. దేశ రాజధాని ఢిల్లీతోపాటు జమ్మూ కశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, హర్యా ణా, యూపీలో చలి తీవ్రత పెరిగింది. పలు చోట్ల దట్టమైన పొగమంచు కమ్మేసింది. మంగళవారం ఉదయం ఢిల్లీలో కనిష్ట ఉష్ణో గ్రతలు 8.0 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి.జమ్మూ కశ్మీర్‌లో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. గరిష్టంగా 10 డిగ్రీల సెల్సియస్, కనిష్టంగా మైనస్ 2 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. ఇక ఉత్తరప్రదేశ్‌లో కనిష్ట ఉష్ణోగ్రతలు 8 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయాయి. దీంతో ప్రజలు చలి తీవ్రతకు గజగజ వణికిపోతున్నారు. చలి మంటలతో ఉపశమనం పొందుతున్నారు. పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో 19.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. అహ్మదాబాద్‌లో మంగళవారం ఉదయం 10 గంటలకు 18 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది.

# 6 లక్షల మందికి పైగా కస్టమర్లు ఉన్న ఈ ఎస్‌యూవీ సరికొత్తగా రాబోతోంది

**హైదరాబాద్ :** కియా సెల్టోస్‌కు ఇండియాలో మంచి ఫ్యాన్ బేస్ ఉంది. కియా సెల్టోస్ అమ్మకాలను పెంచే ఉద్దేశంతో కియా అప్‌డేటెడ్ సెల్టోస్‌ను తీసుకువస్తుంది. 2025లో కంపెనీ దీనిని నవీకరించబోతోంది. సెల్టోస్ ఫేస్ లిఫ్ట్ విడుదలకు ముందు ఇది మొదటిసారి భారతీయ రోడ్లపై స్పాట్ టెస్ట్ చేశారు. కొత్త సెల్టోస్ లో వినియోగదారులు అప్‌డేటెడ్ ఫీచర్లు, హైబ్రిడ్ పవర్ ట్రెయిన్, రిఫ్రెష్డ్ లుక్‌తో చూసే అవకాశం ఉంది. న్యూస్ వెబ్‌సైట్ రష్లేన్ నివేదిక ప్రకారం కొత్త సెల్టోస్ వచ్చే ఏడాది ద్వితీయార్థంలో భారతదేశంలో లాంచ్ అయ్యే అవకాశం ఉంది.సెల్టోస్ బాక్సీ, ప్రొఫైల్ చెక్కుచెదరకుండా ఉంది. కానీ ప్రధాన డిజైన్ నవీకరణలు ఉండే అవకాశం ఉంది. అదే సమయంలో ఫ్రంట్ అండ్ రియర్ బంపర్, గ్రిల్, లైటింగ్ ఎలిమెంట్స్‌కు మోడ్రన్ టచ్ ఇచ్చారు. ఇది కాకుండా ఈ కారు కొత్త అల్లాయ్ వీల్స్‌ను కూడా పొందుతుంది.మరోవైపు కొత్త కియా సెల్టోస్ పూర్తిగా కొత్త క్యాబిన్‌ను పొందుతుందని భావిస్తున్నారు. ఇందులో డ్యూయల్ టోన్ సీట్లు, డోర్ ట్రిమ్స్‌తో పాటు హెడ్ రెస్ట్‌లు, యాంబియంట్ లైటింగ్ ఉన్నాయి. అయితే డ్యాష్ బోర్డు, కాక్ పిట్‌ను దాచిపెట్టారు. ఇది కాకుండా కారుకు ఎల్‌ఈడీ యాంబియంట్ లైటింగ్, ప్రీమియం మెటీరియల్స్‌తో కూడిన మల్టీ-లేయర్డ్ డ్యాష్ బోర్డును కూడా ఇవ్వవచ్చు.పవర్ట్రెయిన్ పరంగా కియా సెల్టోస్ ప్రస్తుతం ఉన్న పెట్రోల్, డీజిల్ ఇంజన్లలాగా వస్తుంది. అయితే కొత్త సెల్టోస్ లో హైబ్రిడ్ పవర్ ట్రెయిన్‌ను కూడా వినియోగదారులు పొందే అవకాశం ఉంది. కొత్త సెల్టోస్ 1.6-లీటర్ హైబ్రిడ్ ఇంజిన్‌తో పనిచేస్తుంది. ఇది గరిష్టంగా 141 బిహెచ్‌పీ శక్తిని ఉత్పత్తి చేస్తు ంది.కియా సెల్టోస్ ఇప్పటికే 2024 ప్రారంభంలో 6 లక్షల యూనిట్ల అమ్మకాల మార్కును దా టింది. కంపెనీ 2019 సంవత్సరంలో సెల్టోస్‌ను లాంచ్ చేసింది. హ్యుందాయ్ క్రెటా, మారుతి సుజుకి గ్రాండ్ విటారా, టయోటా హైదర్ వంటి వాటికి కియా సెల్టోస్ గట్టి పోటీ ఇస్తుంది.



# రాజ్యసభ ఛైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం.. పార్లమెంటరీ చరిత్రలోనే తొలిసారి



**హైదరాబాద్ :** రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖర్ పై ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవే శపె ట్టాయి. ఎగువ సభలో ఛైర్మన్ వ్యవహరిస్తున్న తీరు ఏకపక్షంగా ఉంటోందని ఎంపీలు ఆరో పిస్తున్న విషయం తెలిసిందే. రాజ్యసభ నుంచి తాము తరచూ వాకౌట్ చేయాల్సిన పరిస్థితికి ఛైర్మన్ ధన్‌ఖర్ వైఖరే కారణమని విపక్ష ఎం పీలు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగ ళవారం ఉదయం ఛైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు.ఈ తీర్మానంపై ఇండియా కూటమి పార్టీలైన తృణమూల్, ఆమ్ ఆద్మీపార్టీ, సమాజ్ వాదీపార్టీ, డీఎంకే, ఆర్జేడీ తదితర పార్టీలకు చెందిన 50 మందికిపైగా ఎంపీలు సంతకాలు చేశారు. ఎంపీలు సంతకాలు చేసిన ఈ నోటీసులను రాజ్యసభ సెక్రటేరియట్‌కు సమర్పించారు. ఛైర్మన్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టడం భారత పార్లమెంటరీ చరిత్రలోనే ఇది మొదటిసారి.రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మాట్లాడేందుకు లేచి నిలబడినపుడు ఛైర్మన్ ఆయనకు అవకాశం ఇవ్వాలని, కాని కాంగ్రెస్ అధ్యక్షుడు, సభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే లేచి నిలబడగానే మైక్రోఫోన్‌ను ఛైర్మన్ తరచు కట్ చేస్తున్నారని విపక్ష ఎంపీలు వాదిస్తున్నారు. పార్లమెంటరీ నిబంధనలు, సాంప్రదాయాల ప్రకారం సభ నడవాలని, కాని తాము ఫిర్యాదు చేసిన ప్రతిసారి తమను ఛాంబర్‌లోకి పిలిచి సర్దుబాటు చేసేందుకు ఛైర్మన్ ప్రయత్నిస్తున్నారే తప్ప నిబంధనలను పాటించాలని భావించడం లేదని సీనియర్ ప్రతిపక్ష నాయకుడు ఒకరు తెలిపారు.

# అభివృద్ధిలో పోటీపడాలి.. విగ్రహాలు మార్చడంలో కాదు.. రేవంత్ సర్కారుపై పద్మాదేవేందర్ సెటైర్లు..

**హైదరాబాద్ :** అభివృద్ధిలో పోటీపడాలని.. విగ్రహాలను మార్చడంలో కాదంటూ రేవంత్ సర్కారుపై బీఆర్‌ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి సెటైర్లు వేశారు. కేటీఆర్ పిలుపు మేరకు మెదక్ బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డితో పాటు బీఆర్‌ఎస్ శ్రేణులు తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14 సంవత్సరా లతెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన బతుకమ్మను తీసేసి కేవలం చెయ్యి గుర్తు కోసమే తెలంగాణ అస్థిత్వమైన బతుకమ్మ, కిరీటం తీసేసి విగ్రహాన్ని మార్చారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన బతుకమ్మ ఆనవాలు లేకుండా చేశారని ఆరోపించారు. రజాకార్ల పాలన, ఉద్యమ సమయంలో కూడా ఇలాంటి పరిస్థితి లేదనా న్నరు. తెలంగాణ తల్లి దైవ స్వరూపినిగా, శక్తి స్వరూపిణిగా తీర్చిదిద్ది చర్చల తర్వాత.. మాజీ సీఎం కేసీఆర్ హయాంలో తెలంగాణ తల్లి విగ్రహం ఆమోదం పొందిం దన్నారు .చిన్నచిన్న గ్రామాలకు చెందిన వాళ్లు వివిధ సంఘాలకు చెందిన వాళ్లు చందాలు వేసుకుని తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టుకున్నారని గుర్తు చేశారు. దేశంలో ఆలిని మార్చిన వారిని చూశాం.. కానీ, తల్లిని మార్చిన వారిని చూడలేదన్నారు. దానికి తెరలేపింది కాంగ్రెస్ ప్రభుత్వమని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి కోసం తీసుకొచ్చిన జీవోను అంగీకరించేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా లేరన్నారు. రాబోయే కాలంలో 14 సంవత్సరాల పాటు ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన తెలంగాణ తల్లి విగ్రహానికి ప్రజలు మమేకమై ఉంటారని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆశా కార్యకర్తలు, సమగ్ర శిక్ష ఉద్యోగులు రోడ్డెక్కారని ఆరోపించారు. రైతులను నిండా ముంచుతూ ఇప్పటివరకు రైతుబంధు ఇవ్వలేదన్నారు. విగ్రహాలు మార్చడంలో ఉన్న శ్రద్ధ ఇచ్చిన హామీలపై దృష్టి సారించి ప్రజలకు మేలు చేయాలని సూచించారు. శాసనసభ సమావేశంలో మాజీ సీఎం కేసీఆర్ పాల్గొని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాలను ఎండ కడతారన్నారు.



# స్టాక్ మార్కెట్ లో పెట్టుబడులు, దివాళా తీసి కుటుంబం సూసైడ్ అంటెప్ట్

**హైదరాబాద్ :** స్టాక్ మార్కెట్ లో పెట్టుబడులు ఓ కుటుంబాన్ని నిండా ముంచాయి. ఆశించిన లాభాలు రాకపోవడం, అప్పులు తెచ్చిన చోట ఒత్తిళ్లు ఎక్కువవడంతో కుటుంబమంతా కలిసి ఆత్మహత్య చేసుకునేందుకు నిర్ణయించుకున్నారు. ఈ మేరకు పురుగుల మందు తాగి సూసైడ్ అటెంప్ట్ చేయగా.. గమనించిన స్థానికులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. మంచిర్యాల జిల్లా తాండూరు మండలం కాసిపేట గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకోగా.. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం మంచిర్యాల జిల్లాలో కలకలం రేపింది. బాధితులంతా ఇప్పుడు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.బాధిత కుటుంబ సభ్యులు ప్రాథమికంగా తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కాసీపేట గ్రామానికి చెందిన సముద్రాల మొండయ్య కిరాణా షాప్ నడిపిస్తుండేవాడు. ఆయనకు భార్య శ్రీదేవి, కొడుకు శివ ప్రసాద్, కూతురు చైతన్య ఉన్నారు. కాగా కొద్దిరోజులుగా శివ ప్రసాద్ స్టాక్ మార్కెట్ లో పెట్టుబడులు పెట్టాడు. ఇందుకు తెలిసిన వారి దగ్గర పెద్ద మొత్తంలోనే అప్పులు చేశాడు. కానీ లాభాలు ఆశించినంతగా లేకపోవడంతో తీవ్రంగా నష్టపోయాడు. స్నేహితులు, సన్నిహితుల నుంచి తీసుకున్న అప్పులు, వడ్డీలు



చెల్లించేందుకు వివిధ లోన్ యాప్ ల నుంచి కూడా వీలైనంత అప్పులు చేశారు. అయినా సమస్య తీరకపోవడం, అప్పులు ఇచ్చిన వ్యక్తుల నుంచి ఒత్తిళ్లు ఎక్కువవడంతో ఆత్మహత్య చేసుకునేందుకు నిర్ణయించుకున్నారు.స్టాక్ మార్కెట్ లో పెట్టుబడులు, లోన్ యాప్ ల అప్పులతో తీవ్రంగా నష్టపోయిన కుటుంబం సూసైడ్ చేసుకునేందుకు నిర్ణయించుకుంది. ఈ మేరకు మంగళవారం తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో మొండయ్య (60), సముద్రాల శ్రీదేవి(50) కూతురు చైతన్య (30) కుమారుడు శివ ప్రసాద్(26) అంతా కలిసి గడ్డి మందు తాగి ఆత్మహత్యా ప్రయత్నం చేశారు. అనంతరం సముద్రాల మొండయ్య గడ్డి మందు తాగిన విషయాన్ని తన బావమరిది రమేష్ కు ఫోన్ చేసి చెప్పాడు. దీంతో వాళ్లు హుటాహుటిన మొండయ్య ఇంటికి చేరుకోగా.. వాళ్లంతా గడ్డి మందు తాగి కనిపించారు. అనంతరం వారిని 108 వాహనంలో బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం వెంటనే మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల ఆసుపత్రికి తీసుకెళ్లారు. కానీ వారి పరిస్థితి మెరుగు పడకపోవడంతో నలుగురినీ వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.శివ ప్రసాద్ పరిస్థితి విషమంఒకే కుటుంబంలో నలుగురు గడ్డి మందు తాగగా.. వారిని ఎంజీఎం ఎమర్జెన్సీ వార్డులో అడ్మిట్ చేసి ట్రీట్మెంట్ అందిస్తున్నారు. కాగా అందులో శివ ప్రసాద్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. మొండయ్య, శ్రీదేవి, చైతన్య ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతానికి నిలకడగానే ఉండగా.. మరికొన్ని గంటలు గడిస్తేగానీ వారి ఆరోగ్య పరిస్థితిపై క్లారిటీ వచ్చే అవ కాశం ఉంది. కాగా స్టాక్ మార్కెట్ లో పెట్టుబడులు, లోన్ యాప్ లలో అప్పులతో కుటుంబం మొత్తం ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం మంచిర్యాల జిల్లాలో తీవ్ర కలకలం రేపుతోంది.

# చలికాలంలో విటమిన్ సి అధికంగా ఉండే వీటిని తప్పక తినాల్సిందే..!

**హైదరాబాద్ :** చలికాలంలో మనకు సహజంగానే పలు అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. చలి ఎక్కువయ్యే కొద్దీ శరీరం మరింతగా శ్రమించాల్సి వస్తుంది. శరీరం తనను తాను వేడిగా ఉంచుకునేందుకు యత్నిస్తుంది. దీంతో పెద్ద మొత్తంలో శక్తిని ఖర్చు చేస్తుంది. అలాగే చలికి రక్తనాళాలు సైతం కుచించుకుపోతాయి. దీంతోపాటు రక్తం గడ్డ కడుతుంది. ఫలితంగా బీపీ పెరిగి హార్ట్ ఎటాక్ వస్తుంది. చలికాలంలో చాలా మంది అందువల్లనే హార్ట్ ఎటాక్ బారిన పడుతుంటారు. అలాగే ఈ సీజన్‌లో మన ఇమ్యూనిటీ పవర్ సైతం తగ్గుతుంది. దీంతో పలు రకాల వైరస్‌లు, బ్యాక్టీరియా మన శరీరంపై దాడి చేస్తుంటాయి. అందువల్ల చలికాలంలో మనం తీసుకునే ఆహారంపై దృష్టి పెట్టాల్సి ఉంటుంది. ముఖ్యంగా విటమిన్ సి ఉండే ఆహారాలను తింటే మనకు ఎంతో మేలు జరుగుతుంది. విటమిన్ సి యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. ఇది చర్మాన్ని కాంతివంతంగా మారుస్తుంది. శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపుతుంది.విటమిన్ సి నీటిలో కరుగుతుంది..విటమిన్ సి నీటిలో కరిగే పోషక పదార్థం. అందువల్ల మనం విటమిన్ సి ని ఎక్కువగా తీసుకున్నా శరీరం తనకు కావల్సినంత విటమిన్ సి ని మాత్రమే ఉపయోగించుకుంటుంది. మిగిలిన విటమిన్ సి మూత్రం ద్వారా బయటకు వస్తుంది. మనకు రోజూ శరీరానికి తగినంత విటమిన్ సి అవసరం ఉంటుంది. కెనడాకు చెందిన మెడికల్ అసోసియేషన్ జర్నల్‌లో ప్రచురితం అయిన అధ్యయనం ప్రకారం విటమిన్ సిని మనం తగినంతగా తీసుకుంటే చలికాలంలో మనకు ఎదురయ్యే ఆరోగ్య సమస్యలకు చెక్




పెట్టవచ్చని తేలింది. కనుక ఈ సీజన్‌లో విటమిన్ సి ఉండే ఆహారాలను మనం ఎక్కువగా తినాల్సి ఉంటుంది.కివీ పండ్లు..మరో అధ్యయనం చెబుతున్న ప్రకారం విటమిన్ సి ఉన్న ఆహారాలను తీసుకోవడం వల్ల జలుబు వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయని తేల్చారు. కాబట్టి మన శరీరానికి సరిపడా విటమిన్ సి లభించేలా చూసుకుంటే జలుబు నుంచి దూరంగా ఉండవచ్చు. మనకు విటమిన్ సి అనేక రకాల ఆహారాల్లో సమృద్ధిగా లభిస్తుంది. ముఖ్యంగా కివీ పండ్లలో ఈ విటమిన్ ఎక్కువగా ఉంటుంది. ఈ పండ్లను 100 గ్రాముల మేర తింటే సుమారుగా 161.3 మిల్లీగ్రాముల మేర విటమిన్ సిని పొందవచ్చు. విటమిన్ సి మనకు కివి పండ్ల ద్వారా అధికంగా లభిస్తుంది. ఒక కివి పండును తింటే చాలు మనకు రోజుకు కావల్సిన విటమిన్ సిలో 230 శాతం వరకు అదనంగా లభిస్తుంది.

# ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు.. పెరిగిన ఐటీ, మెటల్ షేర్లు..




**హైదరాబాద్ :** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళశారం ఫ్లాట్‌గా ముగిశాయి. ఉదయం స్వల్ప లాభాలతో మొదలైన సూచీలు ఆ తర్వాత స్వల్పంగా దిగజారాయి. చివరకు స్వల్పంగా కోలుకొని ఫ్లాట్‌గా ముగిశాయి. సెన్సెక్స్ క్రితం సెషన్‌తో పోలిస్తే.. 81,575.96 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 81,726.34 పాయింట్లకు పెరిగిన సెన్సెక్స్.. చివరకు 81,182.69 పాయింట్లకు తగ్గింది. చివరక 1.59 స్వల్పంగా పెరిగి.. 81,510.05 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 8.95 పాయింట్లు తగ్గి.. 24,610.05 వద్ద ముగిసింది.ట్రేడింగ్‌లో దాదాపు 1,970 షేర్లు పెరిగాయి. 1,828 షేర్లు పతనమై.. మరో 122 షేర్లు మాత్రం మారలేదు. సెన్సెక్స్‌లో భారతీ ఎయిర్‌టెల్, అదానీ పోర్ట్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ టాప్ లూజర్‌గా నిలిచాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, విప్రో, శ్రీరామ్ ఫైనాన్స్ లాభపడ్డాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు 0.3శాతం చొప్పున పెరిగాయి. పవర్, టెలికాం, మీడియా 0.5శాతం నుంచి ఒకశాతం పతనం కాగా.. ఐటీ, మెటల్, పీఎస్‌యూ బ్యాంక్, రియల్టీ 0.4-1 శాతం మధ్య ఎగిశాయి.

# సొంత వ్యాపారాన్ని ప్రారంభించేందుకు పర్సనల్ లోన్ ఇస్తారా ఇవి తెలుసుకోండి..

**హైదరాబాద్ :** సొంత బిజినెస్ స్టార్ట్ చేయాలని కలలు కంటున్నారా లేక ఇప్పటికే వ్యాపారం ప్రారంభించి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారామరి ఈ సమయంలో పర్సనల లోన్ తీసుకోవచ్చా వ్యాపారులకు పర్సనల్ లోన్ ఇస్తారా అంటే కచ్చితంగా ఇస్తారు. కానీ వ్యాపారులు ఈ తరహా లోన్‌లు తీసుకునే ముందు కొన్ని విషయాలను పరిగణలోకి తీసుకోవాలి. అవేంటంటే..బిజినెస్ కోసం పర్సనల్ లోన్ ఎందుకు తీసుకుంటారువ్యాపార అవసరాల కోసం పర్సనల్ లోన్‌లు ఆకర్షణీయంగా ఉంటాయి. ఎందుకంటే..పూచీకత్తు అవసరం లేదు: రుణం పొందడానికి, మీరు ఎటువంటి ఆస్తులను తాకట్టు పెట్టాల్సిన అవసరం లేదు.సులభంగా పొందొచ్చు : వ్యాపార రుణాల కంటే అప్రూవల్ విధానాలు సులభంగా ఉంటాయి.క్రెడిట్ స్కోర్లపై ఆధారపడుతుంది: అర్హతకు మంచి వ్యక్తిగత క్రెడిట్ హిస్టరీ తరచుగా సరిపోతుంది.ఈ విషయంపై రెలిగేర్ ఫిన్?వెస్ట్ సీఈఓ పంకజ్ శర్మ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.“వ్యాపారం కోసం వ్యక్తిగత రుణం తీసుకోవడం మంచి ఆలోచనే. అయితే, వ్యక్తిగత రుణాన్ని వ్యాపార ప్రయోజనాల కోసం ఉపయోగించడం చాలా మంది పారిశ్రామికవేత్తలకు విలువైన ఎంపిక. ముఖ్యంగా ఎంఎస్ఎంఈలకు, వ్యక్తిగత రుణాలు నిధుల అంతరాలను పూడ్చడానికి సహాయపడతాయి. వృద్ధి అవకాశాల్లో పెట్టుబడి పెట్టడానికి, నగదు ప్రవాహాన్ని నిర్వహించడానికి లేదా ఊహించని ఖర్చులను కవర్ చేయడానికి వీలు కల్పిస్తాయి. ఇన్వెంటరీ, ఎక్విప్‌మెంట్ లేదా ఆపరేషనల్ ఖర్చులకు తక్షణ మూలధనానికి అవసరమైన నిధులకు ఇవి యాక్సెస్‌ని అందిస్తాయి. కానీ వడ్డీ రేట్లు ఎక్కువగా ఉంటాయి. తిరిగి చెల్లించే నిబంధనలు తక్కువగా ఉంటాయి,” అని అన్నారు.బిజినెస్ పర్సనల్ లోన్ కోసం అర్హత..బిజినెస్ కోసం రుణాలు ఇచ్చేవారు ఇవి చూస్తారు..మంచి క్రెడిట్ స్కోర్: మంచి



క్రెడిట్ చాలా అవసరం.తక్కువ రుణ-ఆదాయ నిష్పత్తి: అప్పులు మేనేజ్ చేసే విధంగానే ఉన్నాయా అన్నది కీలకం.డబ్బు వనరు: ఆదాయాలను ఉత్పత్తి చేసే స్థిరమైన సామర్థ్యాన్ని ఇది సూచిస్తుంది.వ్యాపార రుణం పొందడంలో ఇబ్బందులు..ఈజీ టు యాక్సెస్ అయినప్పటికీ, వ్యాపారం కోసం పర్సనల్ లోన్‌తీసుకునే సమయంలో కొన్ని అడ్డంకులు ఉంటాయి. అవి..1. క్రెడిట్ స్కోర్ అవసరాలు: చిన్న లేదా చాలా సూక్ష్మ వ్యాపారాలు, కొత్త కంపెనీల యజమానులు వ్యక్తిగత క్రెడిట్ స్కోరును కలిగి ఉండకూడదు. ఇది వారికి రుణాన్ని అందించడానికి అధికారంగా ఉంటుంది. అధిక క్రెడిట్ స్కోర్లు సాధించడానికి సరైన ఆర్థిక అలవాట్లతో సమయం, అంకితభావం అవసరం.2. ఆదాయ పరిమితులు: రుణదాతల ప్రకారం, మీ ఆదాయం రుణ చెల్లింపునకు మీ అర్హతను నిర్ణయిస్తుంది. లాభాలను నమోదు చేయని కంపెనీలకు రుణాలను పొందడం సవాలుగా ఉంటుంది.
3. బలహీనమైన బిజినెస్ ప్రొఫైల్: వ్యక్తిగత రుణం కోసం దరఖాస్తు చేసేటప్పుడు కూడా రుణదాతలు తక్కువ మూలధన పెట్టుబడి లేదా వ్యాపార అనుభవం లేకపోతే వెంచర్‌ని ప్రమాదకరంగా పరిగణించవచ్చు.4. రుణాల అసురక్షిత స్వభావం: పర్సనల్ లోన్‌లకు పూచీకత్తు అవసరం లేదు ఎందుకంటే అవి అసురక్షితమైనవి. మీ ఆస్తులు తక్కువ రిస్క్‌లో ఉన్నప్పటికీ, ఇది తరచుగా అధిక వడ్డీ రేట్లకు దారితీస్తుంది. ఇది మొత్తం రుణ వ్యయాన్ని పెంచుతుంది.వ్యాపారం కోసం పర్సనల్‌లోన్‌కి ఎలా దరఖాస్తు చేయాలి
మీ అవసరాలను అంచనా వేయండి: మీకు నిజంగా ఎంత అవసరమో, డబ్బు వస్తే కంపెనీని దాని కోరుకున్న లక్ష్యాలను సాధించే దిశగా ఎలా నడిపిస్తుందో నిర్ణయించండి.మీ అర్హతను ధృవీకరించండి: ఫైనాన్షియర్ నిర్దేశించిన ప్రమాణాలకు మీరు సరిపోతారని నిర్ధారించుకోవడానికి మీ సంపాదన, క్రెడిట్ హిస్టరీ- స్కోరును కూడా తనిఖీ చేయండి.రుణ ఆఫర్లను పోల్చండి: అందుబాటులో ఉన్న ఉత్తమ వడ్డీ రేట్లు, నిబంధనలు, ప్రయోజనాలను పోల్చడానికి వివిధ రుణదాతలను వ్యక్తిగతంగా, ఆన్‌లైన్‌లో పరిశోధించండి.డాక్యుమెంటేషన్ సేకరించండి: గుర్తింపు, బ్యాంక్ స్టేట్‌మెంట్లు, పన్ను రిటర్నులు, ఆదాయ రుజువు వంటి దరఖాస్తుకు అవసరమైన అన్ని పత్రాలను సిద్ధం చేయండి.ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ దరఖాస్తు: ఈ ప్రక్రియను పూర్తి చేయడానికి ఇది చివరి దశ.వ్యక్తిగత రుణాలు ఒక సంస్థకు సాపేక్షంగా సులభమైన నగదు ఇంజెక్షన్ కావచ్చు. ఏదేమైనా, అటువంటి రుణంలోకి ప్రవేశించే ముందు అధిక వడ్డీ రేట్లు, భారమైన రుణం, వ్యక్తిగత ఆర్థిక వ్యవస్థను నాశనం చేసే అవకాశం వంటి నష్టాలను ఎదుర్కోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లాభనష్టాలను బేరీజు వేసుకునేటప్పుడు నిపుణులైన ఆర్థిక సలహాదారుని సంప్రదించడం వల్ల దీర్ఘకాలంలో తమ సంస్థకు ప్రయోజనం చేకూర్చే మంచి నిర్ణయాలు తీసుకోవడానికి సహాయపడుతుంది.

# ఈ ఏడాది మార్కెట్‌లోకి ఎంట్రీ ఇచ్చిన తోపు కార్లు.. ఈ లిస్టులో మీ ఫేవరెట్ ఉందా?



**హైదరాబాద్ :** 2024లో కొన్ని అత్యుత్తమ బడ్జెట్ కార్లు విడుదల అయ్యాయి. ఆటోమొబైల్ పరిశ్రమలో అందరి దృష్టిని ఆకర్శించాయి. అనేక కంపెనీల నుంచి మంచి మంచి కార్లు మార్కెట్‌లోకి వచ్చాయి. ఎస్‌యూవీలు, హ్యాచ్‌బ్యాక్‌లు, ఎలక్ట్రిక్ కార్ల సందడితో ఇండియాలో ఆటోమొబైల్ మార్కెట్ దూసుకెళ్లింది. ఈ ఏడాది విడుదలైన కొన్ని ముఖ్యమైన కార్లపై ఓ లుక్కేద్దాం..మారుతి సుజుకి డిజైర్ 2024మారుతి సుజుకి ఇటీవలే డిజైర్‌ను కొత్తగా విడుదల చేసింది. ఈ సెడాన్ ఎక్స్ షోరూమ్ ధర రూ. 6.79 లక్షల నుండి రూ. 10.14 లక్షల మధ్య ఉంటుంది. కొత్త డిజైర్ 1.2-లీటర్ పెట్రోల్, సీఎన్జీ ఇంజన్‌లతో వస్తుంది. ఇది 22 నుండి 32 కిమీల మైలేజీని ఇస్తుంది. కొత్త మారుతి డిజైర్‌లో 7 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్‌ప్లే కనెక్టివిటీ, క్రూయిజ్ కంట్రోల్, ఆటోమేటిక్ ఎల్ఈడీ హెడ్‌ల్యాంప్‌లు, ఆటో ఫోల్డింగ్ పుష్ బటన్ ఇంజన్ స్టార్ట్ స్టాప్, రియర్ ఏసీ వెంట్‌లతో పాటు 6 ఎయిర్‌బ్యాగ్‌లు వంటి సేఫ్టీ ఫీచర్లు ఉన్నాయి. .మహీంద్రా థార్ రోక్స్‌మహీంద్రా 14 ఆగస్టు 2024న 5 డోర్ల థార్ రోక్స్‌ను విడుదల చేశారు. ఈ ఆఫ్ రోడింగ్ ఎస్‌యూవీ ధర రూ. 12.99 లక్షల నుండి మొదలవుతుంది. టాప్ మోడల్ ధర రూ. 22.49 లక్షల ఎక్స్-షోరూమ్ వరకు ఉంటుంది. మహీంద్రా థార్ రోక్స్ అనేది పెట్రోల్, డీజిల్ ఇంజన్‌లలో వచ్చే ఏకైక ఆఫ్ రోడ్ ఎస్‌యూవీ. 2 లీటర్ పెట్రోల్, 2.2-లీటర్ డీజిల్ ఇంజన్లు ఇందులో వస్తాయి. ఇందులో పనోరమిక్ సన్‌రూఫ్, 6-వే పవర్డ్ డ్రైవర్ సీట్, వెంటిలేటెడ్ సీట్లు, హై-క్వాలిటీ హర్మాన్ కార్డాన్ ఆడియో సిస్టమ్, 10.25-అంగుళాల డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్ వంటి ఫీచర్లు ఉన్నాయి.టాటా కర్వ్‌టాటా మోటార్స్ ఈ ఏడాది మొదటిసారిగా కొత్త కర్వ్ ఎస్‌యూవీని పరిచయం చేసింది. ఇది కూపే స్టైల్ విభాగంలోకి వస్తుంది. ఐసీఈ, ఎలక్ట్రిక్ వేరియంట్‌లలో తీసుకువచ్చారు. దాని ఐసీఈ వేరియంట్ ధర రూ. 9.99 నుండి రూ. 17.69 లక్షల (ఎక్స్-షోరూమ్) మధ్య ఉంటుంది. టాటా కర్వ్ ఈవీ ధర రూ. 17.49 లక్షల నుండి రూ. 21.99 లక్షల ఎక్స్-షోరూమ్ వరకు ఉంటుంది. ఇందులో 45 కెపాసిటీ గల రెండు బ్యాటరీ ప్యాక్‌లు వస్తాయి. ఈ ఈవీ పరిధి 500 కిలో మీటర్ల వరకు ఉంటుంది.హోండా అమేజ్‌హోండా అమేజ్‌ను కొత్త అవతార్‌లో తీసుకువచ్చారు. ఈ సెడాన్ ఏడీఏఎస్ ఫీచర్‌తో విడుదల అయింది. కొత్త హోండా అమేజ్ వీ, వీఎక్స్, జెడ్ఎక్స్ వేరియంట్‌లలో వస్తుంది. దీని ధర రూ. 7.99 లక్షల నుండి రూ. 10.90 లక్షల ఎక్స్-షోరూమ్ వరకు ఉంటుంది. కొత్త హోండా అమేజ్ 1.2-లీటర్ న్యాచురల్లీ యాస్పిరేటెడ్ 4-సిలిండర్ పెట్రోల్ ఇంజన్‌ను పొందుతుంది. ఈ సెడాన్‌లో 6 ఎయిర్‌బ్యాగ్‌లు, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్, టీపీఎంఎస్, 3 పాయింట్ సీట్ బెల్ట్‌లు ఉన్నాయి.స్కోడా కైలాక్‌స్కోడా కైలాక్ కాంపాక్ట్ ఎస్‌యూవీని విడుదల చేసింది. ఈ కారు ధర రూ. 7.89 లక్షల నుంచి రూ. 14.40 లక్షల ఎక్స్ షోరూమ్ వరకు ఉంటుంది. కొత్త కైలాక్ 1 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజన్‌తో పరిచయం చేశారు. ఇందులో 6 ఎయిర్‌బ్యాగ్‌లు, టీపీఎంఎస్(టైర్ ప్రెజర్ మానిటరింగ్ సిస్టమ్), ఈబీడీతో కూడిన ఏబీఎస్, ఈఎస్‌సీ, హిల్-హోల్డ్ అసిస్ట్, సెన్సార్‌లతో కూడిన రివర్స్ పార్కింగ్ కెమెరాతో పాటు 10వంటి ఫీచర్లతో వస్తుంది.

# ముగిసిన ఎమ్మెల్సీ ఓటర్ల గడువు, నేటి నుంచి అభ్యంతరాలపై పరిశీలన

**హైదరాబాద్ :** ఉత్తర తెలంగాణలో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదు ప్రక్రియ ముగిసింది. ఓటర్ నమోదు, అభ్యంతరాలపై దరఖాస్తుల స్వీకరణ గడువు ఈనెల 9తో ముగియడంతో నేటి నుంచి అభ్యంతరాలపై దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ చేపట్టారు.
ఉత్తర తెలంగాణలోని ఉమ్మడి కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల పరిధిలో గత నెల 23వ తేదీ నుంచి మొదలైన ఓటర్ నమోదు, అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియ సోమవారంతో ముగిసింది. ఈ నిర్ణీత వ్యవధిలో కొత్తగా ఓటరు నమోదు ప్రక్రియ కూడా కొనసాగింది. ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలో మొత్తంగా 1,117 ఫిర్యాదులను పలువురు అందజేశారు. ఇందులో పట్టభద్రులకు సంబంధించినవి 942 ఉండగా.. మిగతా 175 ఉపాధ్యాయులకు సంబంధించినవి.




ఎక్కువగా పేర్లు, వివరాలకు సంబంధించిన మార్పుల కోసం అందాయి.పెరిగిన ఓటర్లుఈ ఏడాది సెప్టెంబరు 30న ఓటరు నమోదు ప్రక్రియ ప్రారంభమై నవంబరు 6వ తేదీ వరకు కొనసాగింది. దీంతో పట్టభద్రులు 3,58,579 మంది ఓటును నమోదు చేసుకోగా, ఉపాధ్యాయులు 27,994 మంది ఓటును పొందడానికి ఉత్సాహాన్ని చూపించారు. తిరిగి గత నెల 23వ తేదీ నుంచి డిసెంబరు 9వ తేదీ వరకు కొత్తగా నమోదుతోపాటు అభ్యంతరాలకు సమయం ఇవ్వడంతో కొత్తగా ఓటు నమోదు చేసుకోవడానికి పలువురు ముందుకొచ్చారు. ఈ పక్షం రోజుల వ్యవధిలో పట్టభద్రులవి 28,111 ఓట్లు కొత్తగా చేరగా.. ఉపాధ్యాయుల పరంగా అదనంగా 5,054 మంది ఆసక్తిని చూపించారు. దీంతో మొత్తంగా పట్టభద్ర ఓటర్ల సంఖ్య 3,86,690కి చేరింది. ఉపాధ్యాయ ఓటర్ల సంఖ్య 33,048కి పెరిగింది. మలివిడతలో ఆన్ లైన్, ఆఫ్ లైన్ లో వచ్చిన దరఖాస్తులను ఈనెల 10 నుంచి పరిశీలించి పక్కాగా ఉంటే ఆమోదం తెలుపుతారు. ఏవైనా తప్పుడు ధ్రువపత్రాలుంటే తిరస్కరిస్తారు. ఇంకా ఎవరైనా నమోదు చేసుకునేవారుంటే తుది జాబితా వచ్చిన తరువాత కొన్నాళ్లు ఎన్నికల సంఘం అవకాశం కల్పించనుంది.
పోలింగ్ కేంద్రాల మార్పు కోసం 99 దరఖాస్తులు..పోలింగ్ కేంద్రాల మార్పు, చేర్పుల కోసం 99 దరఖాస్తులు అందినట్లు అధికారులు ప్రకటించారు. వాటిపై నిర్ణయం తీసుకునే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. కరీంనగర్ డీఆర్వో ఈ ప్రక్రియకు ఇన్ఛార్జి అధికారిగా వ్యవహరిస్తుండటంతో ఇక్కడి నుంచే వీటికి సంబంధించిన ఆదేశాలు అన్ని జిల్లాలకు అందిస్తున్నారు. వచ్చిన ఆక్షేపణలకు సంబంధించి క్షేత్ర స్థాయిలో మండలాల వారీగా అధికారులు వాటిని పరిష్కరిస్తారు. ఇదే సమ యంలో మొత్తంగా 121 మండలాల్లో మళ్లీ కొత్తగా నమోదైన ఓటర్ల వివరాలపై క్షేత్రస్థాయిలో పరిశీలనను కొనసాగించనున్నారు.30న తుది జాబితా..పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి సంబంధించి తుది ఓటరు ముసాయిదా జాబితాను ఈనెల 30వ తేదీన ఎన్నికల సంఘం ఆదేశాలతో విడుదల చేయనున్నారు. ప్రస్తుతం ఉన్న 313 పోలింగ్ కేంద్రాల పరిధిలో జాబితాలో ఎక్కడ కూడా లోటుపాట్లు లేకుండా పర్యవేక్షించాలని ఆర్డీవోలకు, తహసీల్దార్లకు ఆదేశాలు అందాయి. ఇందుకు అనుగుణంగా పోలింగ్ బూత్ స్థాయిలో పక్కాగా పరిశీలనలు చేపట్టనున్నారు. 2019లో రూపొందించిన జాబితాలో తప్పుల తడక వల్ల అక్కడక్కడా పోలింగ్ రోజున ఇబ్బంది ఎదురైంది. గత అనుభవాలు దృష్టిలో పెట్టుకుని ఈసారి ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా తుది జాబితాను సిద్ధం చేసే పనిలో యంత్రాంగం నిమగ్నమవుతోంది. ఇదే సమయంలో 700 మంది ఓటర్లు మించిన చోట మరో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనల్ని ప్రాథమికంగా సిద్ధం చేసి ఎన్నికల సంఘానికి అందించనుంది.

విద్యా, వైద్య అవకాశాలు సమానంగా లభించకపోవడం మానవ హక్కుల ఉల్లంఘనే
మానవ హక్కుల కమిషన్ మరింత సమర్థవంతంగా పనిచేయాలి



**సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షుడు, మానవ హక్కుల కార్యకర్త డాక్టర్ రాజలింగు మోతే**

**నమస్తే భారత్,** విద్యా, వైద్య అవకా శాలు అందరికీ సమానంగా లభించకపోవడం కూడా మానవ హక్కుల ఉల్లంఘనే అని, ప్రజల హక్కుల పరిరక్షణకు మానవ హక్కుల కమిషన్ మరింత సమర్థవంతంగా పని చేయాలని సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షుడు, మానవ హక్కుల కార్యకర్త డాక్టర్ రాజలింగు మోతే అన్నారు. మంగళవారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా జిల్లాలోని రామకృష్ణపూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మనిషి మనిషిగా జీవించడానికి హక్కులు అత్యంత అవసరమని, కానీ భారతదేశంలో శతాబ్దాలుగా కులం ఆధారంగా మనుషులపై వివక్ష కొనసాగుతుందని అన్నారు. ఇప్పటికి కూడా జైల్లో కూడా కులవివక్ష కొనసాగుతుందన్నారు. ఇటీవల ఈ విషయాన్ని సుప్రీంకోర్టు తప్పు పట్టిందన్నారు. ఖైదీల చేతనే మరుగుదొడ్లు కడిగించడం, ట్యాంకులు శుభ్రం చేయించడం వంటి పనులపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిందన్నారు. దీన్ని బట్టి భారతదేశంలో కులం పేరుతో మానవహక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నాయన్నారు. స్త్రీలు, బాలికలు, వృద్ధులపై హింస పెరుగుతున్నాయని తెలిపారు. విద్యా, వైద్య అవకాశాలు అందరికీ సమానంగా లభించక, దేశ సంపద కొందరి చేతుల్లోనే ఉండడం కూడా మానవ హక్కుల ఉల్లంఘనే అని అన్నారు. ప్రభుత్వాలు అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని, ప్రజాస్వామిక వాతావరణాన్ని ప్రోత్సహించాలని అన్నారు. అప్పుడే హక్కులు కాపాడబడి ప్రజలు ఆత్మగౌరవంతో జీవించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ నాయకులు అడెపు సురెంధర్, కాగితపు సునీల్, నడిపెల్లి సునీల్ రావు, హనుమండ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హలో విద్యార్థి చలో జాతీయ మహాసభలు యుఎస్ఎఫ్ఐ తొర్రూర్ గర్ల్స్ కమిటీ



**తొర్రూరు :**యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తొర్రూరు మండల కేంద్రంలో గర్ల్స్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ యుఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరబాబు విద్యార్థి ఉద్యమాలు అనేకమైనటువంటి పోరాటాలు చేస్తా ఉన్నారు నిరంతరం విద్యార్థుల సమస్యల మీదనే ఆయన అలుపెరుగని పోరాటాలు చేస్తున్నారని రాబోయే రోజుల్లో విద్యార్థుల సమస్యలు కోసం జాతీయ మహాసభలను ప్రతిష్టాత్మకంగా వారు తీసుకున్నారు జాతీయ మహాసభల్లో తెలంగాణ రాష్ట్ర తరపు నుంచి వీరబాబుతో మేము అందరం జాతీయ మహాసభలకు వెళ్తున్నామని జాతీయ మహాసభల్లో కీలకమైన నిర్ణయాలు తీసుకోబోతున్నామని విద్యార్థి ల సమస్యల పైన తీసుకోబోతున్నామని గర్ల్స్ కమిటీ నాయకులు మాట్లాడుతూ అన్నారు అదేవిధంగా యు ఎస్ ఎఫ్ ఐ జాతీయ మహాసభలు డిసెంబర్14 15 తేదీల్లో విజయవాడ లో నిర్వహించబోతున్నామని గర్ల్స్ కమిటీ నాయకులు మాట్లాడుతూ అన్నారు యు ఎస్ ఎఫ్ ఐ నాయకులతో ఆయన కలిసి ఆలిండియా మహాసభల లోగోను గర్ల్స్ నాయకులు లోగోని ఆవిష్కరించారు భవిష్యత్తులో ఈ మహాసభల ఉద్దేశం విద్యారంగ సమస్యలపై పోరాటాలు నిర్వహించడం కోసం సుదీర్ఘంగా చర్చించబోతున్నామని వారు మాట్లాడుతూ అన్నారు ఈ జాతీయ మహాసభల్లో కీలక నిర్ణయాలు తీసుకోబోతున్నామని గర్ల్స్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ అన్నారు ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ నాయకులు ధనలక్ష్మి దేవి రచన శ్రీలత వెన్నెల భవాని అఖిల ప్రీతిక మానస మంజుల స్రవంతి ఇందు శృతి తదితరులు పాల్గొన్నారు

## సంక్రాంతి ప్రయాణ కష్టాలకు చెక్.. తెలుగు రాష్ట్రాల మీదుగా ప్రత్యేక రైళ్లు.. పూర్తి వివరాలు ఇవే

**హైదరాబాద్:**తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పెద్ద పండగ. ముఖ్యంగా ఏపీలో ఈ పండగకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుంది. అందుకే ఉద్యోగం, ఉపాధి కోసం వివిధ ప్రాంతాలకు వెళ్లినవారు.. సంక్రాంతికి సొంతూరుకు వస్తారు. రాకపోకలకు ఎక్కువగా రైళ్లను ఆశ్రయిస్తారు. దీంతో రైలు టికెట్లకు డిమాండ్ భారీగా ఉంది. ఇప్పటికే దాదాపు అన్నిట్రైన్లలో టికెట్లు అయిపోయాయి. ఈ నేపథ్యంలో.. ప్రయాణికుల కోసం సౌత్ సెంట్రల్ రైల్వే.. ప్రత్యేక రైళ్లను నడుపుతోంది.విశాఖ, చెన్నై మధ్య..విశాఖపట్నం- చెన్నై మధ్య ప్రత్యేక రైలును నడుపుతున్నారు. 08557, 08558 నంబర్లతో ఈ రైలు రాకపోకలు సాగిస్తుంది. 2025 మార్చి 1వ తేదీ వరకు ఈ ట్రైన్ ప్రతీ శనివారం అందుబాటులో ఉంటుంది. సాయంత్రం 7 గంటలకు విశాఖలో బయలుదేరుతుంది. ఆదివారం ఉదయం 8.45 గంటలకు చెన్నై ఎగ్మోర్‌కు చేరుకుంటుంది.ఈ రైలు తిరుగు ప్రయాణంలో ఎగ్మోర్ నుంచి ఉదయం 10.35 గంటలకు బయలుదేరుతుంది. 2025 మార్చి 2వ తేదీ వరకు అందుబాటులో ఉంటుంది. దువ్వాడ, అనకాపల్లి, యలమంచిలి, తుని, సామర్లకోట, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, గూడూరు స్టేషన్లలో ఈ రైళ్లకు హాల్టింగ్ ఉంది.సంబల్‌పూర్, ఈరోడ్ మధ్య..సంబల్‌పూర్- ఈరోడ్ మధ్య స్పెషల్ ట్రైన్‌ను నడపనున్నారు. 08311, 08322 నంబర్లతో ఈ రైలు రాకపోకలు సాగిస్తుంది. ఈనెల 11 నుంచి 2025 మార్చి 7వ తేదీ వరకు ఈ రైలు అందుబాటులో ఉంటుంది. ప్రతీ బుధ, గురువారాల్లో రాకపోకలు సాగిస్తుంది. ఈ రైలు ఏపీలోని పార్వతీపురం, బొబ్బిలి, విజయనగరం, కొత్తవలస, దువ్వాడ, అనకాపల్లి, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, భీమవరం, కైకలూరు, గుడివాడ, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు స్టేషన్లలో ఆగుతుంది. సికింద్రాబాద్, విశాఖ మధ్య..



సికింద్రాబాద్, విశాఖపట్నం మధ్య ప్రత్యేక రైలును నడుపు తున్నారు. 07097, 07098 నంబర్లతో ఈ ట్రైన్ రాకపోకలు సాగించనుంది. ప్రతీ ఆది, సోమవారాల్లో ఈ రైలు అందుబాటులో ఉండనుంది. ప్రతీ ఆదివారం సాయంత్రం 4.30 గంటలకు ఇది సికింద్రాబాద్‌లో బయలుదేరుతుంది. విశాఖ నుంచి సోమవారాల్లో సాయంత్రం 7.50 గంటలకు బయలుదేరి.. మరుసటి రోజు ఉదయం 11.15 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ ట్రైన్‌కు నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, యలమంచిలి, అనకాపల్లి, దువ్వాడ స్టేషన్లలో హాల్టింగ్ ఉంది.భువనేశ్వర్, యశ్వంతాపూర్ మధ్య..భువనేశ్వర్- యశ్వంతాపూర్ మధ్య ప్రత్యేక రైలును నడుపుతున్నారు. 02811, 02812 నంబర్లతో ఈ రైలు రాకపోకలు సాగించనుంది. 2025 ఫిబ్రవరి 24 వరకు ఈ రైలు ప్రతీ సోమ, మంగళవారాల్లో రాకపోకలు సాగించనుంది. సోమవారం తెల్లవారుజామున 12.15 గంటలకు ఈ రైలు భువనేశ్వర్ స్టార్ట్ అవుతుంది. మంగళవారం మధ్యాహ్నం 12.15 గంటలకు యశ్వంతాపూర్ చేరుకుంటుంది.ఈ రైలు బరంపురం, పలాస, శ్రీకాకుళం, విజయనగరం, కొత్తవలస, దువ్వాడ, సామర్లకోట, రాజమండ్రి, విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, మార్కాపురం, గిద్దలూరు, నంద్యాల, డోన్, ధర్మవరం, పుట్టపర్తి, స్టేషన్లలో ఆగుతుంది. ఈ ప్రత్యేక రైళ్లను ప్రయాణికులు వినియోగించుకోవాలని.. రైల్వే అధికారులు సూచించారు.

# పంచాయతీ ఎన్నికలలో భాగంగా పోలింగ్ కేంద్రాల ఏర్పాటులో అభ్యంతరాలు తెలుపండి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల బ్యూరో:-**పంచాయతీ ఎన్నికలలో భాగంగా జిల్లాలో గుర్తించిన పోలింగ్ కేంద్రాల ఏర్పాటులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా తెలియజేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి లతో కలిసి ఎన్నికల అధికారులు, గుర్తింపు



పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ కొరకు జిల్లాలోని 311 గ్రామపంచాయతీలలో 2 వేల 730 పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో 4 లక్షల 57 వేల 157 మంది జనాభా ఉండగా, 3 లక్షల 84 వేల 746 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఒక పోలింగ్ కేంద్రంలో 650 కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉన్నట్లయితే సహాయక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, గ్రామపంచాయతీలు, అంగన్వాడీ కేంద్రాలలో 2 వేల 574 పోలింగ్ కేంద్రాలు, 141 తాత్కాలిక, 15 ప్రైవేట్ పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. మండల స్థాయిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ప్రజాప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి ఈ నెల 12వ తేదీ లోగా ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే స్వీకరించాలని, 13న అభ్యంతరాలు, ఫిర్యాదులను పరిష్కరించడం జరుగుతుందని, 16వ తేదీన తుది జాబితా ప్రచురణ కొరకు ఆమోదం పొంది 17వ తేదీన పోలింగ్ కేంద్రాల తుది జాబితాను ప్రచురించడం జరిగిందని తెలిపారు. పంచాయతీ ఎన్నికలు సజావుగా సాగేందుకు అవసరమైన బ్యాలెట్ బాక్స్ లు సరిపడా అందుబాటులో ఉన్నాయని, బ్యాలెట్ పేపర్ల ప్రచురణ కొరకు ప్రింటింగ్ ప్రెస్ ను గుర్తించడం జరిగిందని, డివిజనల్, జిల్లా స్థాయిలో ఎన్నికల నిర్వహణ కొరకు నోడల్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛకు ఊపిరి మానవ హక్కులే

**హక్కుల దన్నుతోనే ఆత్మగౌరవం**
**మానవ హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు మందడి సంజీవరావుభద్రాద్రి జిల్లాప్రధాన కార్యదర్శి ఎడెల్లి భవాని శంకర్**

**మణుగూరు :**మణుగూరు : హక్కుల దన్నుతోనే ఆత్మగౌరవం నెలకొంటుందని, ప్రజల స్వేచ్ఛకు ఊపిరి మానవ హక్కులే దన్నుగా నిలుస్తున్నాయని, జాతీయ వినియోగదారుల మరియు మానవ హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు మందడి సంజీవరావు అన్నారు.
అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని మణుగూరులో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంజీవరావు కేక్ కట్ చేసి జిల్లా ప్రధాన కార్యదర్శి భవాని శంకర్ కి తినిపించి అందరికీ అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సంజీవరావు మాట్లాడుతూ...1948 డిసెంబర్ 10వ తేదీన ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలోఅంతర్జాతీయ మానవ హక్కుల ఒప్పందం తీర్మానం చేసినట్లు తెలిపారు. మానవ హక్కుల పరిరక్షణ, హక్కుల అణచివేత లేని సమాజ నిర్మాణం



కోసం నిరంతరం సాగాల్సిన కృషికి గుర్తుగా డిసెంబర్ 10న అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. మనుషులందరికీ పుట్టుకతోనే స్వేచ్ఛ, స్వీయ భద్రత, భావ ప్రకటన స్వేచ్ఛ హక్కుగా ఉంటాయని స్పష్టం చేశారు.చట్టం ముందు అందరూ సమానులేనని పేర్కొన్నారు. మానవ హక్కులను ఉల్లంఘిం చిన వారికి చట్ట ప్రకారం శిక్ష పడుతుందన్నారు. భ్రూణహత్యలు, బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా, దళితులపై దాడులు జరగకుండా అడ్డుకున్నప్పుడే మానవ హక్కులను పరిరక్షించినట్లవుతుందని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛ,వాక్ స్వాతంత్ర్యం, సమాజంలో జీవించే హక్కులే మానవ హక్కులని తెలిపారు.ఈ హక్కులను స్వార్థ ప్రయోజనాల కోసం కాకుండా సమాజంలో అట్టడుగున ఉన్న పేద, బలహీనవర్గాలకు ప్రయోజనం కల్పించేలా ప్రతి ఒక్కరూ బాధ్యతలు తీసుకోవాలని కోరారు. ప్రజల హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్యస్ఫూర్తిని కాపాడడంలో భారత రాజ్యాంగందే కీలక పాత్ర అని, రాజ్యాంగ నిర్మాతలైన డాక్టర్ బీఆర్ అంబేద్కర్, న్యాయ కోవిదులు, రాజ్యాంగ నిపుణులు, స్వాతంత్ర్య సమరయోధుల సేవలను స్మరించుకోవడం మన కర్తవ్యమని పేర్కొన్నారు.అనంతరం విద్యాహక్కు, జీవించే హక్కు, రక్షణ హక్కు, అభివృద్ధి చెందే హక్కు, భాగస్వామ్యపు హక్కులపై అవగాహన కలిపించారు.

# హైదరాబాద్ డీఎన్ఏ టెస్టింగ్ కేంద్రంలో అసిస్టెంట్ ఉద్యోగాలు



**హైదరాబాద్:**హైదరాబాద్ లోని డీఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ డయాగ్నస్టిక్స్ కేంద్రంలో 8 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. ఈ నోటిఫికేషన్ ద్వారా జూనియర్ మేనేజరీయల్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, స్కిల్డ్ వర్క్ అసిస్టెంట్ , టెక్నికల్ ఆఫీసర్, టెక్నికల్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయనున్నారు. అర్హులైన అభ్యర్థులు డిసెంబర్ 31వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవచ్చు. 18 నుంచి 30 ఏళ్ల మధ్య వయస్సున్న వారు దరఖాస్తుకు అర్హులు. దరఖాస్తులను ఆన్లైన్ లో సబ్మిట్ చేసిన తర్వాత అప్లికేషన్ ను పోస్టు ద్వారా హైదరాబాద్ లోని డీఎన్ఏ సెంటర్ కు పోస్టు చేయాలి. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ నిర్వహించి ఎంపిక చేస్తారు. ఎంపికైన అభ్యర్థులు హైదరాబాద్ లో పనిచేయాల్సి ఉంటుంది .విద్యార్హతలుజూనియర్ మేనేజరీయల్ అసిస్టెంట్ పోస్టులు- ఏదైనా డిగ్రీతో పాటు మూడేళ్ల పని అనుభవంజూనియర్ అసిస్టెంట్ పోస్టులు - ఇంటర్ విద్యార్హతతో పాటు ఇంగ్లీష్ టైపింగ్ 35 %పీవీ% టైపింగ్ చేయాలి.స్కిల్డ్ వర్క్ అసిస్టెంట్ పోస్టులు - పదో తరగతి విద్యార్హతటెక్నికల్ ఆఫీసర్ పోస్టులు - బీఎస్సీ విద్యార్హత, 5 ఏళ్ల పని అనుభవం, ఎమ్మెస్సీ విద్యార్హతతో పాటు రెండేళ్ల అనుభవంటెక్నికల్ అసిస్టెంట్ పోస్టులు - బీఎస్సీ/ బీటెక్ తో పాటు కనీసం మూడేళ్ల పని అనుభవం లేదా సైన్స్ / టెక్నాలజీలో పీజీ పూర్తి చేసి ఉండాలి.అప్లికేషన్ ఫీజునరల్, ఓబీసీ అభ్యర్థులకు ఫీజు - 200ఎస్సీ/ఎస్టీ/పీడబ్ల్యూడీ, మహిళలకు ఫీజు లేదు.తా లుజి జూనియర్ మేనేజరీయల్ అసిస్టెంట్ ఉద్యోగాలకు రూ.29 ,200 నుంచి రూ.92,300 వరకు జీతం ఇస్తారు. టెక్నికల్ ఆఫీసర్, టెక్నికల్ అసిస్టెంట్ ఉద్యోగాలకు జీతాలు ఇస్తారు.

# ములుగు జిల్లాలో మరోసారి పెద్దపులి కలకలం.. ఆచూకీ కనుగొనే పనిలో అటవీ శాఖ అధికారులు

**ములుగు:**ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని అలుబాక బోధాపురం సమీపంలో పెద్దపులి కలకలం సృష్టించింది. మిర్చి తోటలకు వెళ్లే దారిలోని గోదావరి పాయలో కొందరు స్థానికులు పెద్దపులి అడుగులను గుర్తించారు. భయపడిపోయి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఫారెస్ట్ అధికారులు అలుబాక బోధాపురం శివారులోని అడుగులను పరిశీలించారు.అవి పెద్దపులి అడుగులేనని ఫారెస్ట్ అధికారులు నిర్ధారించారు. గోదావరి తీర ప్రాంతంలో కొంతమంది రైతులు పుచ్చతోటలు సాగు చేస్తున్నారు. సోమవారం రాత్రి తోటల వద్ద



పడుకున్న సమయంలో పెద్ద పులి అరుపులు వినిపించినట్లు స్థానిక రైతులు చెబుతున్నారు. పెద్దపులి జాడ దొరికే వరకు పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడ ఎలాంటి ఆనవాళ్లు కనిపించిన వెంటనే సమాచారం అందించాలని అటవీ శాఖ అధికారులు సూచిస్తున్నారు.ఎటు వైపు వెళ్లింది?వెంకటాపురం మండలం అలుబాక శివారు అటవీ ప్రాంతంలో కనిపించిన పెద్దపులి అడుగులను బట్టి.. అది ఎటువైపు వెళ్లి ఉంటుందోనని అటవీ శాఖ అధికారులు ఆరా తీస్తున్నారు. పెద్దపులి ఆచూకీని కనుగొనే పెట్టారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# సీఎం కప్ ను ప్రారంభించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్



**భద్రాచలం: డిసెంబర్ 10,** సీఎం కప్ 2024 మండల స్థాయి పోటీలను మంగళవారం రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐఏఎస్ భద్రాచలం జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నందు ప్రారంభించడం జరిగింది. వాలీబాల్, కోకో, కబడ్డీ, ఫుట్బాల్, అథ్లెటిక్స్ క్రీడలను ప్రారంభించడం జరిగింది. ఈ పోటీల్లో సుమారు 300 మంది క్రీడాకారులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్రీడాకారులు ఈ పోటీలలో ప్రతిభ చూపి, రాష్ట్రస్థాయిలో కూడా మెడల్స్ సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ స్పోర్ట్స్ ఆఫీసర్, ఎం పరంధామ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఎంఈఓ, డి ఎల్ పి ఓ భద్రాచలం గ్రామపంచాయతీ ఈవో , పీడీ లు మరియు పిఈటి లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జీవి రామిరెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ఆధార్ ఉన్న వారికి శుభవార్త




**ఆంధ్ర ప్రదేశ్ : డిసెంబర్ 10, :**
ఆధార్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ప్రజలు సులభంగా ఆధార్ సేవలు వినియోగించుకునేలా వెయ్యి ఆధార్ కిట్ల కొనుగోలుకు రూ.20 కోట్లు మంజూరు చేస్తూ సీఎం చంద్రబాబు ఉత్తర్వులు జారీ చేశారు. వీలైనంత త్వరగా గ్రామ-వార్డు సచివాలయాల్లో వెయ్యి ఆధార్ సెంటర్లను ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. అటు జనన-మరణ ధ్రువపత్రాలు పొందేందుకు జనవరి 1న కొత్త వెబ్సైటును ప్రారంభించాలన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి మూడు రోజులపాటు రాజస్థాన్ పర్యటనకు వెళ్ళనున్న సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్:డిసెంబర్ 10,** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం ఢిల్లీ కి వెళ్లనున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి సాయంత్రం శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఢిల్లీకి వెళ్లి అక్కడి నుంచి రాజస్థాన్‌లోని జైపూర్ వెళ్లి అక్కడే మూడు రోజుల పాటు పర్యటించనున్నారు. ఈ నెల 11, 12, 13 తేదీల్లో మూడు రోజుల పాటు సీఎం ఫ్యామిలితో జైపూర్ లో జరిగే బంధువుల పెళ్లి వేడుకలకు హాజరయ్యేం దుకు కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లనున్నట్లు అధికా రిక వర్గాలు తెలిపాయి. అక్కడ కార్యక్రమం ముగి సిన అనంతరం వెంటనే ఢిల్లీకి వెళ్లి.. ఏఐసీసీ నేతలతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం అవ్వనున్నట్లు తెలుస్తోంది. అలాగే పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో.. కేంద్ర మంత్రులు ఢిల్లీలో అందుబాటులో ఉన్నారు. దీంతో ఇప్పటికే పలువురు కేంద్ర మంత్రుల అపాయిం ట్మెంట్ తీసుకున్నట్లు సమాచారం అందుతుంది.
రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై వివిధ శాఖల కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి, సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. అలాగే రాష్ట్రంలో పీసీసీ కార్యవర్గం విస్తరణపై కాంగ్రెస్ పెద్దలతో చర్చించ నున్నట్టు సమాచారం అందుతుంది.

# సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ




**బెజ్జూర్ :డిసెంబర్ 10, :**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బెజ్జూరు మండలంలోని మర్తిడి గ్రామానికి చెందిన గోనె బిక్కయ్య కు సీఎం సహాయనిధి నుండి మంజూరైన చెక్కును మంగళవారం బిజెపి మండల అధ్యక్షులు ఉమ్మెర బాలకృష్ణ యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యం కారణంగా ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించుకుని సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్దారులకు మంజూరైన చెక్కులను దళారుల ప్రమేయం లేకుండా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి నేరుగా అందజేయాలని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబులి ఆదేశాల మేరకు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు జాడి దిగంబర్, మాజీ ఎంపీటీసీ తాల్ల ఇంద్ర రామయ్య మాజీ సర్పంచ్ వస్సీ ఉల్లా ఖాన్, ,బిజెపి నాయకులు సమల తిరుపతి, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు..

## న్యాయ పోరాటంలో గెలిచిన వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు అభినందనలు..
## రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల టౌన్, డిసెంబర్ 10 :** వేములవాడ శాసనసభ్యుడు ఆది శ్రీనివాస్ చెసిన సుధీర్ఘ న్యాయపోరాటంలో వేములవాడ మాజీ శాసనసభ్యుడు చెన్నమానేని రమేష్ బాబు భారత దేశ పౌరుడు కాదు అని ఉన్నత న్యాయం స్థానం తీర్పు ఇవ్వడం పట్ల రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు హర్షం వ్యక్తం చేశారు ఈరోజు స్థానిక పత్రిక విలేకరులతో మాట్లాడు చు వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమానేని రమేష్ బాబు భారత దేశ పౌరసత్వం లేనప్పటికీని ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రభుత్వం నుండి జీతభత్యాలు పొందాడని దీనిపై ప్రస్తుత వేములవాడ శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ 15ఏళ్ల సుదీర్ఘ న్యాయపోరాటం చేసి విజయం సాధించినందుకు అభినందిస్తున్నట్లు తెలిపారు చెన్నమనేని రమేష్ బాబు తెలంగాణ ప్రభుత్వం నుండి పొందిన జీతభత్యాలతో పాటు అలవెన్సుల రూపంలో పొందిన డబ్బులు తిరిగి ప్రభుత్వానికి జమ చేయాలని జువ్వాడి కృష్ణారావు అన్నారు భారతదేశ పౌరసత్వం కూడా లేనటువంటి వ్యక్తికి టికెట్ ఇచ్చి శాసనసభ ఎన్నికల్లో పోటీ చేయించినటువంటి టిఆర్ఎస్ పార్టీ పై తగు చర్యలు తీసుకోవాలని జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేశారు.

# 22వ వార్డులో నూతన బూత్ కమిటీ నియామకం ఏర్పాటు




**కోరుట్ల టౌన్, డిసెంబర్ 10 :** భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో 22వ వార్డులో నూతన బూత్ కమిటీలు నియామకం ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్, పట్టణ ఇంచార్జీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాచకొండ యాదగిరి బాబు,కౌన్సిలర్ మడవేణి నరేష్, పోతుగంటి శ్రీనివాస్,బూత్ అధ్యక్షులు, మడవీని స్వప్న,గోనెల రాజశేఖర్,గజ్జి రంజిత్,మరియు బూత్ కమిటీ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్జీఎఫ్ హాకీ టోర్నమెంట్ లో హుజూరాబాద్ అమ్మాయిల జోరు



**హుజూరాబాద్, డిసెంబర్ 10:** 68వ జాతీయస్థాయి ఎస్ జి ఎఫ్ హాకీ టోర్నమెంట్ లో భాగంగా మంగళవారం జరిగిన మ్యాచ్ లో ఢిల్లీపై తెలంగాణ హాకీ జట్టు 2-0 తో విజయం సాధించింది. ఈ విజయంలో నిమ్మటూరి మిధున,
వర్షిత చెరో గోల్ చేసి తెలంగాణ టీం కి విజయంపై కీలక పాత్ర పోషించినట్లు కోచ్ వేముల రవికుమార్, మేనేజర్ శ్రీనివాసులు తెలిపారు. తెలంగాణ జట్టు విజయం సాధించడంతో శాశ్వత అధ్యక్షుడు తోట రాజేంద్రప్రసాద్, కరీంనగర్ జిల్లా హాకీ క్లబ్ ఉపాధ్యక్షులు బండ శ్రీనివాస్, హుజూరాబాద్ హాకీ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, క్లబ్ ఉపాధ్యక్షుడు భూసారపు శంకర్, సీనియర్ క్రీడాకారులు జీ.సమ్మయ్య , హుజూరాబాద్ హాకీ కోచ్ తిరునాహరి శ్రీనివాస్ శు భాకాంక్షలు తెలిపి అభినందించారు.

# వృద్ధిరేటు ద్రవ్యోల్బణం మధ్య సమతుల్యత కీలకం.. ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్



**హైదరాబాద్ :**ద్రవ్యోల్బణానికి, వృద్ధిరేటుకు మధ్య సమతుల్యత పునరుద్ధరించడం అత్యంత ముఖ్యమైన అంశం అని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. సుమారు గత నాలుగేండ్లలో కూరగాయల ధరలు అత్యంత వేగంగా పెరగడంతో గత అక్టోబర్ నెల ద్రవ్యోల్బణం 14 నెలల గరిష్ట స్థాయి 6.21 శాతానికి పెరిగిందన్నారు. మంగళవారం ఆర్బీఐ గవర్నర్‌గా పదవీ విరమణ చేస్తున్న శక్తికాంత దాస్ మీడియాతో మాట్లాడారు. సైబర్ మోసగాళ్ల బెదిరింపులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు కొత్త టెక్నాలజీల వినియోగంపై దృష్టిని కేంద్రీకరించాలని చెప్పారు. అపార అనుభవం గల సంజయ్ మల్హోత్రా.. ఆర్బీఐ గవర్నర్ గా సీబీడీసీ, యూఎల్ఐ వంటి సంస్థలను సమర్థవంతంగా నడుపగలరని ఆశాభావం వయక్తం చేశారు. ఆర్బీఐ గవర్నర్‌గా నియమితులైన సంజయ్ మల్హోత్రా గురించి ప్రస్తావించడంతోపాటు ప్రస్తుతం ఆర్బీఐ ముందు ఉన్న సవాళ్లను గుర్తు చేశారు. ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఆర్బీఐ బృందానికి శక్తికాంత దాస్ కృతజ్ఞతలు తెలిపారు.ఆర్బీఐ గవర్నర్‌గా ఈ రోజు పదవీ విరమణ చేస్తున్నా. ఇప్పటి వరకూ నాకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. ఆర్బీఐ గవర్నర్‌గా పని చేస్తూ దేశానికి సేవ చేసే అవకాశం ఇచ్చినందుకు ప్రధాని నరేంద్రమోదీకి కృతజ్ఞతలు. ఆయన మార్గదర్శకత్వం, ప్రోత్సాహం మరువలేనిది. ఇక కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు హృదయ పూర్వక ధన్యవాదాలు.. ఆర్థికశాఖ, ఆర్బీఐ మధ్య గత ఆరేండ్లుగా అత్యుత్తమ సమన్వయం నెలకొంది’ అని అన్నారు.

# బుధవారం నుంచి కార్తీక మాస శివ దీక్షా విరమణ ప్రారంభం..!



**హైదరాబాద్ :**శ్రీశైల మహాక్షేత్రంలో బుధవారం (11.12.2024) నుంచి కార్తీక మాస శివదీక్షా విరమణ కార్యక్రమం ప్రారంభం కానున్నది. ఐదు రోజుల పాటు ఈ దీక్షా విరమణ కొనసాగుతుంది. ఈ నెల 15న శివ దీక్షా విరమణ ముగుస్తుంది. పాతాళ గంగ మార్గంలోని శివదీక్షా శిబిరాల్లో ఈ దీక్షా విరమణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు శ్రీశైలం దేవస్థానం ఈఓ చంద్రశేఖర్ ఆజాద్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.గత నెల రెండో తేదీన శివ మండల దీక్ష, 21న అర్ధ మండల దీక్ష స్వీకరించిన భక్తులు ఈ దీక్షా విరమణ సమయంలో దీక్ష విరమించవచ్చునని చంద్రశేఖర్ ఆజాద్ పేర్కొన్నారు. ఈ దీక్షా విరమణ సందర్భంగా బుధవారం ఉదయం 7.30 గంటలకు స్వామి ఆలయ దక్షిణ ద్వారం వద్ద స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను పల్లకిలో ఆశీసులను చేయించి విశేష పూజలు నిర్వహిస్తారని వెల్లడించారు. తర్వాత స్వామి అమ్మవార్లను రథవీధిలో మంగళవాయిద్యాల నడుమ వేద మంత్రాలతో ఊరేగింపుగా తీసుకుని వెళ్లి శివదీక్షా శిబిరాల్లో వేంచేబు చేయించడం జరుగుతుందన్నారు. అధిక సంఖ్యలో దీక్షా విరమణ చేసే భక్తుల కోసం మూడు వంతులుగా సిబ్బందికి శివ దీక్షా శిబిరాల్లో ప్రత్యేక విధులు కేటాయి ంచారు.శివదీక్షా ప్రాశస్త్యానికి మన పురాణాల్లోనూ,
వ్యవహారిక గాథల్లోనూ ఎంతో ప్రాశస్త్యం ఉంది. చారిత్రకంగా కూడా ఈ శివ దీక్షకు ఆధారాలు ఉన్నాయి. బాదామి చాళుక్య రాజైన రెండవ విక్రమాదిత్యుడు ఆంగ్లశకం 660 సంవత్సరంలో శివ మండల దీక్ష స్వీకరించారని పురా ణాలు చెబుతున్నాయి. దీక్ష ఇచ్చిన శివ గురువు సుదర్శనాచార్యునికి వంగూరు సీమలోని (ప్ర స్తుత ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా) ఇపరుంకల్ అనే గ్రామానికి గురు దక్షిణగా ఇచ్చినట్లు, ఆలంపూర్ మండలం ఆముదాల పాడులో లభించిన విక్రమాదిత్యుని తామ్ర శాసనం చెబుతోంది.

# గుమ్మడికాయ విత్తనాల్లో దాగి ఉన్న ఆరోగ్య రహస్యాలు..

**హైదరాబాద్ :**గుమ్మడికాయ విత్తనాల్లో మన శరీరానికి ఉపయోగపడే అనేక విటమిన్లు, మినరల్స్‌తోపాటు యాంటీ ఆక్సిడెంట్లు సైతం సమృద్ధిగా ఉంటాయి. ఈ విత్తనాల్లో జింక్, మెగ్నిషియం, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. కండరాల పనితీరుకు దోహదపడతాయి. నాడీ మండల వ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తాయి. గుమ్మడికాయ విత్తనాల్లో ప్రోటీన్లు, ఫైబర్ కూడా సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల ఈ విత్తనాలను తింటే జీర్ణక్రియ మెరుగు పడుతుంది. షుగర్ లెవల్స్ తగ్గుతాయి. గుమ్మడికాయ విత్తనాల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ముఖ్యంగా విటమిన్ ఇ అధికంగా ఉంటుంది. ఇది వాపులను తగ్గిస్తుంది. కణాలు ఆక్సీకరణ ఒత్తిడికి గురికాకుండా రక్షిస్తుంది. ఈ విత్తనాలను రోజూ తింటే అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉండవచ్చు. శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు.ప్రోస్టేట్ ఆరోగ్యానికి..గుమ్మడికాయ విత్తనాల్లో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ముఖ్యంగా వీటిల్లో ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, మెగ్నిషియం, జింక్, ఐరన్ అధికంగా ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. నిద్ర చక్కగా పడుతుంది. గుమ్మడికాయ విత్తనాలను నేరుగా అలాగే తినవచ్చు. లేదా రోస్ట్ చేసి తినవచ్చు. ఇతర ఆహారాలతో కలిపి కూడా తినవచ్చు. గుమ్మడికాయ విత్తనాల్లో జింక్ అధికంగా ఉంటుంది. ఇది ప్రోస్టేట్‌ను ఆరోగ్యంగా ఉంచుతుంది. అధ్యయనాలు చెబుతున్న



ప్రకారం గుమ్మడికాయ విత్తనాలను తరచూ తినడం తినడం వల్ల బినైన్ ప్రోస్టేటిక్ హైపర్‌ప్లేసియా (బీపీహెచ్) వచ్చే అవకాశాలు చాలా తగ్గుతాయి. దీంతోపాటు హార్మోన్ల అసమతుల్యత తగ్గుతుంది. రోగ నిరోధక వ్యవస్థ మెరుగ్గా పనిచేస్తుంది.గాఢంగా నిద్ర పడుతుంది..గుమ్మడికాయ విత్తనాల్లో ట్రిప్టోఫాన్ అనే సహజ సిద్ధమైన అమైనో యాసిడ్ ఉంటుంది. ఇది మన శరీరంలో సెరొటోనిన్, మెలటోనిన్‌ల ఉత్పత్తిని పెంచుతుంది. దీంతో రాత్రిపూట చక్కగా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. రాత్రి పూట గుమ్మడికాయ విత్తనాలను తింటే ఎంతో ఫలితం ఉంటుంది. ఈ విత్తనాల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి.

# మోటరోలా నుంచి ఎంట్రీ లెవల్ ఫోన్ మోటో జీ35 5జీ.. ఇవీ డిటెయిల్స్..!



**హైదరాబాద్ :**ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ మోటరోలా తన మోటో జీ35 5జీ ఫోన్‌ను మంగళవారం భారత్ మార్కెట్లో ఆవిష్కరి ంచింది. యూనిసోక్ టీ760 ప్రాసెసర్, 50-మెగా పిక్సెల్ డ్యుయల్ రేర్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 16-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరాలతో వచ్చింది. కార్ని ంగ్ గ్లాస్ 3 ప్రొటెక్షన్ తోపాటు 6.72 అంగుళాల ఫుల్ హెచ్డీం ఎల్‌సీడీ స్క్రీన్ కలిగి ఉంటుంది. మోటో జీ55 ఫోన్ తోపాటు మోటో జీ35 5జీ ఫోన్ కూడా సెలెక్టెడ్ యూరప్ మార్కెట్లలో గత ఆగస్టు నెలలో ఆవిష్కరించింది.మోటో జీ35 5జీ ఫోన్ 4 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ ధర రూ.9,999 పలుకుతుంది. ఫ్లిప్ కార్ట్, మోటరోలా ఇండియా ఆన్ లైన్ స్టోర్ ద్వారా బుక్ చేసుకోవచ్చు. గువా రెడ్, లీఫ్ గ్రీన్, మిడ్ నైట్ బ్లాక్ కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. ఆండ్రాయిడ్ 14 బేస్డ్ హెల్లో యూఐ స్కిన్ ఓఎస్ వర్షన్‌పై పని చేస్తున్న ఫోన్ విజన్ బూస్టర్, నైట్ విజన్ మోడ్‌లో అందుబాటులో ఉంది. 50-మెగా పిక్సెల్ క్వాడ్ పిక్సెల్ ప్రైమరీ రేర్ సెన్సర్ కెమెరా, 8-మెగా పిక్సెల్ సెన్సర్ విత్ అల్ట్రా వైడ్ యాంగిల్ లెన్స్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 16-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి.డోల్బీ అట్మోస్ బ్యాక్డ్ స్టీరియో స్పీకర్స్ తో వస్తున్న మోటో జీ35 5జీ ఫోన్ సెక్యూరిటీ ఉంటుంది.

# సంస్థాగత ఎన్నికల పర్వం-2024 నర్సంపేట నియోజకవర్గ స్థాయి కార్యాచరణ





**వరంగల్: డిసెంబర్ 10,** నర్సంపేట పట్టణం వాసవి కళ్యాణ మండపంలో భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల పర్వం-2024 జిల్లా కో-రిటర్నింగ్ ఆఫీసర్ గుడిపూడి రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంస్థాగత ఎన్నికల పర్వం-2024 నియోజకవర్గ స్థాయి కార్యశాలకు ముఖ్య అతిథిగా హాజరైన సంస్థానత ఎన్నికల పర్వం జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ వేముల నరేందర్ రావు ,జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఇప్పటివరకు నర్సంపేటలో నియోజకవర్గంలో 27 వేల పైచిలుకు సభ్యత్వాలు జరిగాయని ఇందుకోసం కష్టపడ్డ ప్రతి ఒక్క భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. అదే ఉత్సాహంతో ఈనెల 15వ తేదీ వరకు బూత్ కమిటీలను 100% పూర్తిచేసి మండల ఎన్నికల పర్వం కు అర్హత సాధించాలని తెలియజేశారు. అలాగే క్రియాశీల సభ్యత్వం పొందాలనుకునే వారు కనిసం 25 మందిని పార్టీ సభ్యత్వాన్ని ఇప్పించి క్రియాశీల సభ్యత్వం పొందాలని తెలియజేశారు. అనంతరం వారు బూత్ కమిటీల అర్హత మరియు క్రియాశీల సభ్యత్వ దరఖాస్తులను పరిశీలించి తదుపరి చేయవలసిన కార్యాచరణను మండల అధ్యక్షులకు మండల ఎన్నికల అధికారులకు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపేట కాంటెస్ట్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు , నర్సంపేట నియోజకవర్గం కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారావు , జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ ,జిల్లా క్రియాశీల సభ్యత్వ ఇన్చార్జి ఎరుకల రఘునా రెడ్డి , జిల్లా సంస్థగత ఎన్నికల కో-రిటర్నింగ్ ఆఫీసర్ గడ్డల కుమార్ , ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు , దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామ్, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ట రామచంద్ర రెడ్డి , ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు బానోతు వీరన్న , జిల్లా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ , నర్సంపేట పట్టణ కౌన్సిలర్లు జుర్రు రాజు యాదవ్ , బోడ గొల్య నాయక్ , రూరల్ మండలం అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి , దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్, చెన్నారావుపేట మండల అధ్యక్షులు దుంక దువ్వ రంజిత్ , నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అశోక్ , నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శిలు కొంపల్లి రాజు , గూడూరు సందీప్ , నల్లబెల్లి మండల ప్రధాన కార్యదర్శి తడక వినయ్ , రూరల్ మండల ప్రధాన కార్యదర్శి తాళ్ల పెల్లి రాము , దుగ్గొండి మండలం ప్రధాన కార్యదర్శి చల్ప్రారి రాజు , ఖానాపూర్ మండలం నాయకులు రాధారపు అశోక్ , యువ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు , అలాగే వారితోపాటు మండల ఎన్నికల ఇన్చార్జీలు, సహా ఇంచార్జీలు, జిల్లా నాయకులు, నియోజకవర్గస్థాయి నాయకులు, మండల నాయకులు పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పై ఢిల్లీలో ప్రెస్ మీట్ పాల్గొన్న ఎంపీ రవిచంద్ర, మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్



**ఢిల్లీ : డిసెంబర్ 10,**తెలంగాణ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు, న్యాయమైన హక్కుల సాధనకు కేంద్ర ప్రభుత్వంతో తమ పార్టీ నిరంతరం పోరాడుతూనే ఉంటుందని భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు.ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో మంగళవారం ఆయన ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ తదితరులతో కలిసి విలేకరులతో మాట్లాడారు.ఖాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటునకు తమ పార్టీ మొదటి నుంచి కొట్లాడుతూనే ఉందని, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రధాని నరేంద్ర మోడీని గతంలో పలుమార్లు కలిసి కోరడం, లేఖలు రాయడం జరిగిందన్నారు.అదేవిధంగా వినోద్ కుమార్, కల్వకుంట్ల కవిత లోకసభ సభ్యులుగా ఉన్నప్పుడు సంబంధిత మంత్రులు, అధికారులను కలిసి డిమాండ్ చేయడం,వినతిపత్రాలు అందజేశారని ఆయన వివరించారు.కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం కేసీఆర్ 160ఎకరాల భూమిని కూడా కేటాయించిన విషయాన్ని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పేర్కొన్నట్లు,గతంలో హామీనిచ్చిన మేరకు కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటునకు వెంటనే తగు చర్యలు తీసుకోవలసిందిగా సోమవారం రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కోరామని చెప్పారు.కోచ్ ఫ్యాక్టరీని నెలకొల్పే వరకు బీఆర్ఎస్ విశ్రమించదని,పార్లమెంట్ లోపల,బయట పోరాడుతుందని ఎంపీ వద్దిరాజు స్పష్టం చేశారు.వ్యాగన్ రిపేర్ సెంటర్,వచ్చే కోచ్ ఫ్యాక్టరీ ఉద్యోగాలలో 60శాతం స్థానికులకే ఇవ్వాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తుందన్నారు.తెలంగాణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సభలో అడుగుపెట్టకుండా అరెస్టులు చేయడాన్ని ఎంపీ రవిచంద్ర తీవ్రంగా ఖండించారు.మోడీ-అదానీ ఫోటోలతో ఉన్న టీ షర్ట్ ధరించి రాహుల్ గాంధీ పార్లమెంట్ లో అడుగుపెట్టడాన్ని ఆయన ప్రస్తావిస్తూ,అదే తమ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అదానీ-రేవంత్ రెడ్డి ఫోటోలున్న టీ షర్ట్స్ వేసుకుని వస్తే గేట్ వద్దనే అడ్డుకుని అరెస్టులు చేయడంలో అర్థమేమిటో ప్రజలు గ్రహించారని ఎంపీ వద్దిరాజు వ్యాఖ్యానించారు.

# ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





**భద్రాచలం:డిసెంబర్ 10,** :ముక్కోటి మహోత్సవాలు సజావుగా ప్రశాంతంగా జరిగేందుకు అధికారులకు అప్పగించిన విధులను అంకితభావంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ భద్రాచలం ఆర్డీవో కార్యాలయం లో ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు నిర్వహణ పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్దేశించిన పనులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. మహోత్సవ ఏర్పాట్లు పర్యవేక్షణ భద్రాచలం ఆర్డీవో, బందోబస్తు ఏర్పాట్లు పోలీస్ శాఖ చేపట్టాలని చెప్పారు. లాడ్జి, హోటల్ యజమానలనులతో సమావేశం నిర్వహించి ధరల నిర్ణయించాలని సబ్ కలెక్టర్కు సూచించారు. ఆలయ పరిసరాల్లో సీసీటీవీ లు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. భద్రాచలం, దుమ్ముగూడెం లోని దేవాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని సూచించారు. భక్తులు మహోత్సవాలు వీక్షణకు ఎల్ఈడి స్క్రీన్స్ ఏర్పాటు చేయాలని, హంస వాహనం తనిఖీ చేసి దృవీకరణ నివేదిక సమర్పించాలని ఇరిగేషన్ ఈ ఈ ని ఆదేశించారు. హంస వాహనంలోకి పరిమిత సంఖ్యలో మాత్రమే అనుమతించాలన్నారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా పటిష్ట బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆహార పదార్థాలు నాణ్యతను తనిఖీ చేసి నివేదిక అందజేయాలని ఆహార తనిఖీ, తూనికలు కొలత శాఖల అధికారులను ఆదేశించారు. భద్రాచలం పట్టణంలో మరియు పర్ణశాలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. దుమ్ముగూడెంలో ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతి సెక్టార్కు ఏర్పాట్లు పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించనున్నట్లు తెలిపారు. భక్తులకు సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని చెప్పారు. భక్తులకు బస్సులు, రైల్వే సమయాలను, అలాగే జిల్లాలోని ప్రముఖ దర్శనీయ స్థలాలను తెలియజేయు చార్టులు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి లోటుపాట్లు రాకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులు వాహనాలను పార్కింగ్ చేయడానికి ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలకు సైనేజ్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. భద్రాచలం కరకట్ట వద్ద మరుగుదొడ్ల నిర్మాణం లో ప్రణాళికలు సిద్ధం చేయడంలో అలసత్వం వహించిన అధికారుల పట్ల అసహనం వ్యక్తం చేశారు. తెప్పోత్స వం వైకుంఠ ఏకాదశి కార్యక్రమాలతో పాటు ఈసారి భద్రాచలం పర్యాటక కేంద్రం అభివృద్ధి పరచుటకు గాను రాష్ట్రస్థాయి కళాకా రులచే భద్రాచలం ప్రాముఖ్యత తెలిపే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు మరియు గిరిజన సాంప్రదాయ వంటకాలు, వస్తువులు ప్రతిబింబించే విధంగా స్టాల్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. దేశంలో అన్ని విమానాశ్రయాల్లో భద్రాచలం యొక్క ప్రాముఖ్యత తెలిపే విధంగా గోడ పత్రికలు ఏర్పాటు అయ్యే విధంగా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

భద్రాచలంలో పర్యాటకరంగా అభివృద్ధి పరుచుటకు గాను గిరిజన మ్యూజియం మరియు దుమ్ముగూడెంలో పర్యాటకులు గిరిజనుల యొక్క సాంప్రదాయం ఉట్టిపడేలా మరియు పర్యాటకులు ఆహ్లాదకరంగా గడిపే విధంగా నిర్మించడం జరుగుతుందని అదేవిధంగా కిన్నెరసాని లో పుట్టి ప్రయాణం మరియు కాటేజీల నిర్మాణం చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో గుంతలు పడిన రోడ్డును రెండు రోజుల్లో వెట్ మిక్సర్ తో పుడ్చాలని అధికా రులను ఆదేశించారు. ఈ సమావేశంలోజిల్లా ఎస్పీ రోహిత్ రాజ్,ఐటీడీఏ పీవో రాహుల్, అదన పు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఈవో రమాదేవి, భద్రాచలం ఆర్డీవో దామో దరరావు మరియు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మఠంపల్లి మండల స్థాయి సి.ఎం కప్ గేమ్స్ ప్రారంభించిన మండల ఎం.ఈవో



**సూర్యాపేట జిల్లా, మఠంపల్లి :డిసెంబర్ 10 :**మఠంపల్లి మండల స్థాయి సీఎం కప్ గేమ్స్ ప్రారం భించిన మఠంపల్లి ఎం.ఈవో శ్రీ వెంకటాచారి. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీన యువత క్రీడలలో రానించాలని సి.ఎం కప్ మండలంలో మంచి ప్రతిభ కనబరచి, జిల్లాలో మరియు రాష్ట్ర స్థాయి వరకు వెళ్ళి మఠంపల్లి మండలంకు మంచి పేరు తీసుకురావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్య క్రమంలో ఎంఈవో మరియు వ్యాయామ ఉపాద్యాయులు.వెంకటేశ్వరావు, యం. వీరస్వామి. ఉపందర్ రెడ్డి, నరేష్, ఎస్ నాగరాజు, శివనాగరాజు, వై, ముక్కంటి సతీష్, సునిత, కాశీ లక్ష్మి. విద్యార్థిని, విద్యార్థులు యువకులు పాల్గొన్నారు.

# అదిలాబాద్ జిల్లా కేంద్రంలో మంజూరు అయిన ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలి

**ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి ఐక్యత అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు సిడం సాయికుమార్**



**అదిలాబాద్ :డిసెంబర్ 10, :** అదిలాబాద్ లో ఉన్న విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ శ్యామలాదేవి తో చర్చించి వినతి పత్రం అందించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంవిద్యాశాఖకు మంత్రిని కేటాయించాలి.రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలి. ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలను, విద్యార్థుల ఆత్మహత్యలను నివారించాలి, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్, మెస్, , కాస్మొటిక్ చార్జీల బకాయిలను విడుదల చేయాలి.పీజీ, డిగ్రీ సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులరైజ్ చేయాలి. అమ్మ ఆదర్శ పాఠశాలల అసంపూర్ణ భవన నిర్మాణాలు - గురుకుల, సంక్షేమ వసతి గృహాలకు సొంత భవన నిర్మాణాలు పూర్తిచేయాలి.ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి.జిల్లాలోని నూతన జెఎన్టీయూ సబ్ క్యాంపస్ లో మౌలిక వసతులు కల్పించాలి. సొంత భవన నిర్మాణాలు పూర్తి చేయాలి. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్న కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి.ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలి.
అదిలాబాద్ జిల్లా కేంద్రంలో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలి.
అదిలాబాద్ జిల్లా కేంద్రంలో మంజూరు అయిన ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలను మరియు బీఎస్సీ అగ్రికల్చర్ కాలేజ్ వెంటనే ఏర్పాటు చేయాలి. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొమర అశోక్ సుంగు రవి తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి, బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని ఆసిఫాబాద్ ఎస్,హెచ్, ఓ,కు వినతి పత్రం

**భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డి వై ఎఫ్ ఐ ఆధ్వర్యంలో**



**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :డిసెంబర్ 10,** :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో గంజాయి, బెల్ట్ షాపులు విచ్చలవిడిగా స్మగ్లర్లు యువతకు అమ్ముతున్నారు. వీటి వల్ల యువత బానిసలుగా మారి అగత్యాలకు, దోపిడీ దిలకు,అత్యాచారాలకు, హత్యలకు, పాల్పడుతున్నారు, వారి కుటుంబం రోడ్డున పడుతున్నారు. గంజాయి పై నివారణ చర్యలు చేపట్టాలని, అదే విధంగా బెల్ట్ షాపులు విచ్చలవిడిగా ఎక్కడ పడితే అక్కడ పెడుతూ యువతను బానిసలుగా చేస్తున్నారు. ఈ బెల్ట్ షాపులు గ్రామాలలోని కిరాణా షాపులలో, వీధి, విధులలో, మండలాలో, పట్టణనలో, పాఠశాలల ముందు, మార్కెట్ ఏరియాలలో ఏర్పాటుచేయాడంతో, విద్యార్థులకు, ప్రజలకు, మందుబాబులతో ఇబ్బందులుకలుగుచున్నవి. కనుక గంజాయి, బెల్ట్ షాపులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో డి వై ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులుగేడం,టెకచంద్, జిల్లా కార్యదర్శి గోడిసెలా, కార్తీక్ పాల్గొన్నారు.

# వైద్య, విద్య కోసం భూదానం ఆదర్శనీయం

**ఎంపీడీవో రాణి**



**మద్నూర్: డిసెంబర్ 10,**
కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల మద్నూర్ గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రికి, జూనియర్ కళాశాల, గురుకుల బాలుర పాఠశాల కోసం ఇనాని కుటుంబ సభ్యులు భూదానం చేయడం గొప్ప విషయమని ఎంపీడీవో రాణి అన్నారు. మంగళవారం రోజున పాత బస్టాండ్ వద్ద సేఠ్ రాం ప్రసాద్ ఇనాని జయంతి వేడుకలో పాల్గొన్నారు. ఆయన విగ్రహానికి ఘనంగా నివాళి అర్పించారు. గ్రామ పంచాయతీ కార్య దర్శి సందీప్ కుమార్, డాక్టర్ విజయ్, హన్మాండ్లు స్వామి, గడం లక్ష్మణ్,ఇనాని కుటుంబ సభ్యులు శ్రీకాంత్ ఇనాని శ్రీకుమార్ఇనాని,రాఘవ్ ఇనాని, అజయ్, తమ్మే వార్ వారు అజయ్, రౌత్వార్ కృష్ణ పటేల్, సుంకరి అంజయ్య,కొండ వార్ మొగుళాజీ, పాల్గొన్నారు.

# చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ లో వార్షిక తనిఖీలు నిర్వహించిన డిసిపి రవీందర్



**చెన్నారావుపేట: 10 డిసెంబర్** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో డిసిపి రవీందర్ మంగళవారం వార్షిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ ఉద్యోగుల హాజరు వివరాలను, స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు, వాటిపై కొనసాగుతున్న విచారణలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులను వేచి ఉంచకుండా, వచ్చిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించాలని సూచించారు. ఫిర్యాదుదారులతో ఆప్యాయతంగా మాట్లాడుతూ వారి ఫిర్యాదులను సేకరించి, చట్టపరంగా విచారణ చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఏసిపి కిరణ్ కుమార్, నెక్కొండ ఇంచార్జ్ సిఐ సాయి రమణ, చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## మడికొండలో అయ్యప్ప స్వాముల పంబఆరట్టు ఘనంగా నిర్వహించారు



**కాజీపేట: డిసెంబర్10,** :కాజీపేట మండలంలోనిమడికొండ గ్రామంలో పంబ ఆరట్టు కార్యక్రమం అయ్యప్ప స్వాములు ఘనంగా నిర్వహించినారు. మడికొండ శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం నుండి రథం పై ఊరేగింపుగా బయలుదేరిన అయ్యప్ప స్వామి శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామిని దర్శించుకొని తదాన తరం పాలగుండంలో స్వామివారికి పంచ అమృత తో అభిషేకం చేసి తధానంతరం మ హా అన్నదానం కార్యక్రమం దువ్వ సుమతీస దానందం దంపతులు చేసిన అన్న ప్రసాద కార్య క్రమంలో సుమారు 400 మంది అయ్యప్ప స్వా ములు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప పూజారి శ్రీకాంత్ మెట్టుగుట్ట చైర్మన్ రఘు చం దర్, గురు స్వాములు దండిగం సతీష్ పల్లపు, నర్సింగారావ్, పల్లపు రాజేందర్, కుర్ల మోహన్, బుర్ర రాజన్ బాబు, పల్లపు కుమార్, ముంజ రమేష్, దువ్వ నవీన్, కల్లెపు బిక్షపతి, పల్లపు అర్జున్, కళ్లెపు నరసయ్య, దువ్వ శ్రీకాంత్, బుర్ర రాజ్ కుమార్, పేర్ల రమేష్, నాగరాజు, రాజేష్, శివ ,అయ్యప్ప భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## నాగబాబుకు మంత్రి పదవి.. సీఎం చంద్రబాబు ప్రకటన

**ఆంధ్రప్రదేశ్ : డిసెంబర్ 10,**
నాగబాబుకు మంత్రి పదవి.. సీఎం చంద్రబాబు ప్రకటనఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సోదరుడు నాగబాబుకు కేబినెట్‌లో చోటు దక్కింది. ఆయన్ను మంత్రివర్గంలోకి తీసుకోవాలని నిర్ణయించినట్లు సీఎం చంద్ర బాబు ప్రకటించారు. 25 మంత్రి పదవులకు అవకాశం ఉండగా.. ప్రస్తుత మంత్రివర్గంలో 24 మంది ఉన్నారు. కూటమి పొత్తులో భాగంగా ఆ ఒక్క స్థానం జనసేన నుంచే భర్తీ కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో నాగబాబును మంత్రి మండలిలోకి తీసుకోవాలని నిర్ణయించినట్లు చంద్రబాబు ఓ ప్రకటనలో తెలిపారు.



## తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన "తెలంగాణ తల్లి" చిత్రాన్ని, రూపాన్ని వక్రీకరించడం గాని, వేరేవిధంగా చూపించడం గాని నిషేధించడమైనది



**హైదరాబాద్ : డిసెంబర్ 10,**తెలంగాణ తల్లి చిత్ర రూపు ే ంఖలను బహిరంగ ప్రదేశాలలో గాని, ఇతర ప్రదేశాలలో గాని, ఆన్ లైన్లో గాని, సామాజిక మాధ్యమాలలో గాని, మాటలు లేక చేతలతో అగౌరవపరచడం, ధ్వంసం చేయడం, కాల్చడం, అవహేళన చేయ డం, అవమానించడం లేదా కించ పరచడం నేరంగా పరిగణించబడుతుంది.

## పార్లమెంట్ ఆవరణలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీని కలిపిన మంత్రి సీతక్క



**ఢిల్లీ : డిసెంబర్ 10,** :పార్లమెంటు ఆవరణలో కాంగ్రెస్ అగ్ర నేతలు రాహు ల్ గాంధీ, ప్రియాంక గాంధీతో భేటీ అయిన తెలంగాణ పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మ హిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్కతెలంగాణలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థి తు లు, అమలవుతున్న సంక్షేమ పథకాలను రాహుల్ గాంధీకి వివరించిన మంత్రి సీతక్కవయనాడ్ ఎన్ని కల్లో ఘన విజయం సాధించిన ప్రియాంక గాంధీని కలిసి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సీతక్క

## దాతల సహకారంతో రోడ్డుకు మరమ్మత్తులు





**పెంచికల్ పేట్ :డిసెంబర్ 10,**:కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం లోని పెంచికల్ పేట్ మండలం జిల్లెడ,మురళీగూడ గ్రామస్తులుమొర్లిగూడ గ్రామానికి వెళ్లే రహదారి రాళ్ళు రప్పలతో అద్వానంగా మారిపోయింది. దీంతో గ్రామస్తుల సహకారంతో రోడ్డుకు మంగళవారం ట్రాక్టర్ సహాయంతో మరమ్మతులు చేయించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బీటి రోడ్డు మంజూరు చేయాల్సిందిగా కోరుతున్నామనీ గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఆదివాసీ అధ్యక్షుడు తలండి మధుకర్,మురళీగూడ ఉపసర్పంచ్ కామెర ప్రభాకర్,పోర్తేటి జగదీష్,గౌరారం రామయ్య,కూడ్మే త గురుదాస్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఎంతకాలం ఉచిత పథకాలు ఇస్తారు? ఉపాధి కల్పించండి: సుప్రీంకోర్టు

**ఢిల్లీ : డిసెంబర్ 10,**ఎంతకాలం ఉచిత పథకాలు ఇస్తూ పోతారు. ఉపాధి కల్పించలేరా? అని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వా న్ని ప్రశ్నించింది, 81 కోట్ల మందికి ఉచితంగా లేదా సబ్సిడీపై రేషన్ అంద జేయడంపై సుప్రీంకోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది.ఎంతకాలం ఉచితంగా వస్తువులను ఇస్తారని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఈ వలస కార్మికులకు ఉపాధి అవకాశాలు, సామర్థ్యాల పెంపుదలపై మనం ఎందుకు పని చేయకూడదని కోర్టు గట్టిగానే అరుసుకున్నది కోవిడ్ దగ్గర నుంచి వలస కార్మికులకు ఫ్రీ రేషన్ ఇస్తు న్న విషయాన్ని గుర్తు చేస్తూ వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించి.. నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వాల్సి ఉందని పేర్కొంది.జాతీయ ఆహార భద్రత చట్టం 2013 కింద 81 కోట్ల మందికి ఉచితంగా గానీ, రాయతీపైన గానీ రేషన్ పంపిణీ చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వం ధర్మాస నానికి తెలిపింది. కేంద్రం మాటలు విన్న ధర్మాసనం ఆశ్చర్య పోయింది.పన్ను చెల్లింపుదార్లనే విడిచిపెట్టారు అంటూ వ్యాఖ్యానించింది. కోవిడ్ సమయంలో వలస కార్మికుల సమస్యలపై సుమోటోగా చేపట్టిన వ్యాజ్యంపై సోమవారం అత్యున్నత ధర్మాసనం విచారణ



జరిపింది.ఓ స్వచ్ఛంద సంస్థ తరపున న్యాయవాది ప్రశాంత్ భూషన్ వాదనలు వినిపించారు. కోవిడ్ సమయంలో ఈ శ్రమ్ పోర్టల్ లో పేర్లు నమోదు చేసుకున్న వలస కార్మికు లకు కూడా ఫ్రీగా రేషన్ ఇచ్చారంటూ.. దాన్ని కొనసాగించాలని కోరారు. దీనిపై సుప్రీంకోర్టు స్పందించింది.
ఇంకెంత కాలం ఉచితాలు కొనసాగిస్తారు. వారికి ఉపాధి ఎందుకు కల్పించ డం లేదని ప్రశ్నించింది. ఉచిత వస్తువులను ఎప్పటి వరకు ఇవ్వగలం? ఈ వలస కార్మికులకు ఉపాధి అవకాశాలు, సామర్థ్యాన్ని పెంపొందించడంపై మనం ఎందుకు పని చేయకూ డదు? అని ప్రశ్నించింది..వలస కార్మికులకు రేషన్ కార్డులు జారీ చేయాలని, కేంద్రం అందించే ఉచిత రేషన్ ప్రయోజనాలను పొందేందుకు వీలుగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఈ కోర్టు ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీచేస్తోందని ప్రశాంత్ భూషణ్ తెలిపారుఎవరికైనా రేషన్‌కార్డు లేకుంటే, ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్నట్ల యితే, వారికి కూడా కేంద్ర ప్రభుత్వం ఉచిత రేషన్‌ను అందజేస్తుందని,తాజా ఉత్తర్వుల్లో పేర్కొంది.

## వైద్య సిబ్బందిని నియమించాలని పల్లెదవాఖాన ఎదుట సిపిఎం అందోళన



**గార్ల: డిసెంబర్ 10,**:మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామంలో పల్లెదవాఖాన లో వైద్యుడు, రెగ్యులర్ ఏ ఎన్ యం ను నియమించాలని డిమాండ్ చేస్తూ సబ్ -సెంటర్ ఎదుట సిపిఎం గ్రామ శాఖ అధ్వర్యంలో గ్రామస్థుల తో కలిసి మంగళవారం అందోళన నిర్వహించారు. వైద్య అధికారి,ఏఎన్ యం లు లేక బి.పి,షుగర్ వ్యాధులు, ఇతర సీజనల్ వ్యాధు లతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచ్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మం డల కార్యదర్శి అలవాల సత్యవతి లు మాట్లాడారు.
ఈ కార్యక్రమంలో నాయకులు వి.వెం కటే శ్వర్లు, యం.నాగమణి, కె.బాల, జి.సీతారాం,వి.పద్మ,వి.వీరభద్రం, బి.నరేష్, యం.కొ ండ య్య ,సిహెచ్. ఉపేందర్, సురేష్, సా యి, గ్రామపెద్దలు బి.ఆనంద్, ఈ.తుల స్య,ఎ.భద్రు, శ్రీన ు ,సు నీల్, సుశీల, తారాసింగ్, మంగమ్మ, సీతా,తులసి, లక్ష్మీ,చత్రియా,సునీతా, మంగిలాల్ తదితరులు ఉన్నారు.

## బొల్లారం గ్రామస్తుల ఆధ్వర్యంలో హనుమాన్ మహాయజ్ఞం



**గుర్రంపోడు : డిసెంబర్ 10,** :గుర్రంపొడు మండలం బొల్లారం గ్రామంలో హనుమాన్ గాయత్రి మహా యజ్ఞం,ఆంజనేయ స్వామికి అభిషేకం గురు స్వామి కృష్ణారెడ్డి, రాంబాబు రావు గురుస్వామి పడిపూజ ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని వి కేర్ కన్స్ట్రక్షన్స్ అధినేత వెలగపూడి కరుణాకర్ రావు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కర్ణాకర్ రావు మాట్లాడుతూ బొల్లారం గ్రామంలో యజ్ఞం, అభిషేకం,పడిపూజ స్వాములు అంతా కలిసి ఘనంగా నిర్వహిం చినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఆ ఆంజనేయ స్వామి కృప ఎల్లప్పుడూ బొల్లారం గ్రామ ప్రజలపై ఉండాలని,గ్రామ ప్రజలంతా సుభిక్షంగా ఉండేలా, ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడు బొల్లారం గ్రామంపై ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ దేవాలయ కమిటీ సభ్యులు, స్వాములు, గ్రామస్తులు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు .

## పెద్దపులి సంచారం,వరుస దాడులతో గ్రామాల్లో భయాందోళన



**కొమరం భీమ్ : డిసెంబర్ 10,**మహారాష్ట్ర-తెలంగాణ సరిహద్దులోని మాకోడి రైల్వే క్యాబిన్ సమీపంలో పెద్దపులి సంచారం కలకలం రేపుతోంది. మంగళవారం రాత్రి, అన్నూరు గ్రామం వద్ద రైల్వే పట్టాలు దాటుతున్న పులిని స్థానికులు గమనించి, తమ ఫోన్లలో చిత్రీకరించారు. ఈ విషయాన్ని రైల్వే అధికారులు వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు.ఈ ఘటనతో స్థానికులు భయాందోళనకు గురవుతుండగా, బుధవారం ఉదయం హుడికిలి గ్రామంలో జరిగిన మరొక దాడి మరింత కలవరానికి దారితీసింది. గ్రామంలో ఓ ఇంటి వద్ద కట్టేసి ఉన్న దూడపై పులి దాడి చేసి చంపేసింది.ఫారెస్ట్ అధికారులు ఈ సంఘటనలపై స్పందించి, పులి కదలికలను ట్రాక్ చేయడానికి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. రాత్రివేళ గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పులి ప్రదేశం పరిధిని గుర్తించి, దానిని సురక్షితంగా అటవీ ప్రాంతానికి తరలించడానికి చర్యలు చేపట్టనున్నట్లు గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన మండల పార్టీ అధ్యక్షులు నాగులవంచ తిరుపతిరావు



**గుర్రంపోడు: డిసెంబర్:10** :బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ గ పిలుపు మేరకు నాగార్జునసాగర్ నియోజ కవర్గ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్ర హానికి పాలాభిషేకం చేసి పూలమాల చేసిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నాగులవంచ తిరుపతి రావు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి - సంప్రదాయాలను పక్కదారి పట్టించే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నాడని విమర్శించారు. తెలంగాణ తల్లి విగ్రహముగా లేదని కాంగ్రెస్ తల్లి విగ్రహంగా ఉందని విమర్శించారు... బతుకమ్మ చీరలు ఇవ్వకపోవడం, టీఎస్ ను టీజీ గా మార్చడం, రాజముద్రను మార్చడం, తెలంగాణ తల్లి విగ్రహం మార్చడం రేవంత్ రెడ్డి చేతకానితనానికి నిదర్శనం అని విమర్శించారు. వచ్చే స్థానిక ఎలక్షన్లలో కాంగ్రెస్ ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెట్టాలని తెలిపారు.ఈకార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు లెప్రసీ,పల్స్ పోలియో పెండింగ్ డబ్బులను వెంటనే ఇవ్వాలి


**సయ్యద్ రన్ మియా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు**



**సూర్యాపేట జిల్లా : మఠంపల్లి : డిసెంబర్ 10:** మంగళవారం.ఆశ వర్కర్లకు లెప్రసీ, పల్స్ పోలియో పెండింగ్ డబ్బులను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లతో కలిసి మఠంపల్లి ప్రభుత్వ హాస్పిటల్ ముందు ధర్నా నిర్వహించి అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పిహెచ్సి డాక్టర్ సుధాకర్ నాయక్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఆ సందర్భంగా సయ్యద్ రన్ మియా మాట్లాడుతూ గతంలో సర్వే చేసిన లెప్రసీ, పల్స్ పోలియో పెండింగ్ డబ్బులను వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అషాలతో పని చేయించుకొని డబ్బులు ఇవ్వకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో చేసిన సర్వేల పైసలు ఇవ్వకుంటే ఇప్పుడు చేయాల్సిన లెప్రసి సర్వేచేయమని చెప్పడం జరిగిందన్నారు.ఆశ వర్కర్లకు కనీస వేతనం 26,000 చెల్లించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా 10 లక్షల మంది ఆశ వర్కర్లు పనిచేస్తున్నారు.గత 30 సంవత్సరాల నుండి కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ గత 20 సంవత్సరాల నుండి ఆశలు ఎన్ హెచ్ ఎం స్కీముల్లో భాగంగా పనిచేస్తున్నారు. కరోనా లాంటి మహమ్మారి కాలంలోకూడా ముందు వరుసలో ఉండి ప్రజలకు సేవలు అందించారు. డబ్ల్యూహెచ్ఓ సంస్థ ఆశా వర్కర్లకు గ్లోబల్ హెల్త్ లీడర్స్ అవార్డును కూడా అందించింది. అయినా కూడా కేంద్ర ప్రభుత్వం ఆశాలను నేటికీ గుర్తించడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్లకు ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యం కల్పించి, లెప్రసి సర్వే డబ్బులను వెంటనే చెల్లించి, పనికి తగ్గ పారితోషకం కాకుండా కనీస వేతనాలు అమలు చేసి, లేబర్ కార్డులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష ఆశ వర్కర్లు.మండల అధ్యక్షురాలు కుర్రి వినోదబి. ఝాన్సీఎం భవాని.ఫాతిమా స్వరాజ్యలక్ష్మి వి నాగమణి టి.ఉమా.సునీత.రంగమ్మ. తదితరులు పాల్గొన్నారు.

## మెంటాడ ఎంపీడీవో ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ కు పదోన్నతతో బదిలీ

**విజయనగరం జిల్లా, మెంటాడ ,డిసెంబర్ 10,** మెంటాడ ఎంపీడీవో ఆఫీస్ లో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేసిన సుధాకర్ పట్నాయక్ కు పదోన్నతి ద్వారా మెరక ముడదాం మండలానికి ఏవో గా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా మెంటాడ ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు సహసర ఉద్యోగులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు మాట్లాడుతూ మండలంలో సీనియర్ అసిస్టెంట్ గా తన బాధ్యతలు సక్రమంగా నిర్వహించాడని బాధ్యతాయుతంగా మండల అభివృద్ధికి తను వంతు సహకరిస్తూ మంచి పేరు సంపాదించుకున్నట్లు ఆయన తెలిపారు. ఇక్కడలాగే పదోన్నతతో బదిలీ అయిన మండలానికి చక్కటి సేవలు అందించి ఇంకా మంచి పేరు సంపాదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పట్నాయక్ , ఏవో భానుమూర్తి, మండలంలో గల అన్ని పంచాయతీల కార్యదర్శులు , మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆస్ట్రేలియాపై మూడో టెస్టులో భారత్ గెలవాలంటే..

## ఈ మూడు పనులు చేస్తే చాలన్న హర్భజన్ సింగ్



భారత్, ఆస్ట్రేలియా మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ప్రస్తుతం 1-1తో సమంగా ఉంది. బ్రిస్బేన్లోని గబ్బా స్టేడియంలో మూడో టెస్టు మ్యాచ్ శనివారం (డిసెంబర్ 14) నుంచి ప్రారంభం కానుంది. గబ్బాలో భారత్ జట్టు గెలవాలంటే.. మూడు పనులు చేయాలని మాజీ వెటరన్ స్పిన్నర్ హర్భజన్ సింగ్ సూచించాడు.బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఇప్పటికే జరిగిన పెర్త్ టెస్టులో భారత్ జట్టు 295 పరుగుల తేడాతో విజయం సాధించగా.. గత ఆదివారం అడిలైడ్ వేదికగా ముగిసిన డే/నైట్ టెస్టులో ఆస్ట్రేలియా టీమ్ 10 వికెట్ల తేడాతో గెలుపొందింది. దాంతో సిరీస్ సమం అయ్యింది. భాగస్వామ్యాలపై ఫోకస్‌మూడో టెస్టు ముంగిట హర్భజన్ సింగ్ మాట్లాడుతూ "గబ్బాలో భారత్ జట్టు బ్యాటర్లు కాస్త సహనంతో క్రీజులో నిలవాలి. కనీసం 30-40 పరుగుల చిన్న భాగస్వామ్యం నెలకొల్పడానికైనా టాప్ ఆర్డర్ బ్యాటర్లు ప్రయత్నించాలి. ఒక్కసారి క్రీజులో కుదురుకున్నాక.. ఆ తర్వాత స్కోరు అదే వస్తుంది. తొలి టెస్టులో ఇలాంటి భాగస్వామ్యాలను చూశాం. గబ్బా మైదానంలో గెలవాలంటే.. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో కనీసం 300-350 పరుగులు చేయాలి" అని సూచించాడు. ట్రావెస్ హెడ్ బలహీనత ఇదే"రెండో విషయం ఏమిటంటే గబ్బాలో వ్యూహాత్మకంగా బౌలింగ్ చేయాలి. అడిలైడ్‌లో సెంచరీ బాది భారత్ జట్టుకి దూరం చేసిన ట్రావిస్ హెడ్ బౌన్సర్లను సమర్థంగా ఆడలేడు. అలానే అతను ఎక్కువగా పాయింట్, కవర్స్‌లో పరుగులు చేస్తుంటాడు. కాబట్టి.. బౌన్సర్లు సంధిస్తూనే అతను లెగ్ సైడ్ బాల్స్‌ను ఆడేలా టెంప్ట్ చేయాలి. అప్పుడు అతడ్ని సులువుగా అతడ్ని బోల్తా కొట్టించొచ్చు" అని భజ్జీ చెప్పుకొచ్చాడు.టీమ్‌లో అతనొస్తే బెటర్"మూడవ విషయం ఏమిటంటే బౌలింగ్ విభాగంలో మార్పులు చేయాలి. ఫాస్ట్ బౌలర్లు ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాశ్ దీప్‌లో ఒకరికి గబ్బాలో ఛాన్స్ ఇవ్వాలి. అలా అని హర్షిత్ రాణా సరిగా బౌలింగ్ చేయడం లేదు అని నా ఉద్దేశం కాదు. కానీ.. బౌలింగ్ విభాగానికి కొత్తదనం జోడిస్తే బాగుంటుంది. గబ్బా పిచ్‌లో వేగం, బౌన్స్ కూడా ఉంటుంది. కాబట్టి.. బౌన్స్‌ను రాబట్టే సామర్థ్యం ఉన్న ప్రసీద్ టీమ్‌లో ఉంటే ఆస్ట్రేలియా బ్యాటర్లను ఇబ్బంది పెట్టొచ్చు" అని హర్భజన్ సింగ్ వెల్లడించాడు.భారత్ జట్టు ఈ మూడు మార ్పులను చేసుకోగలిగితే.. గబ్బా టెస్టులో ఆస్ట్రేలియాపై విజయం సాధించొచ్చని హర్భజన్ సింగ్ ధీమా వ్యక్తం చేశాడు.

# రూ.10 వేల నెలవారీ సిప్‌లో ఎన్ని సంవత్సరాలు ఇన్వెస్ట్ చేస్తే 5 కోట్లకు చేరుకుంటుంది



మ్యూచువల్ ఫండ్స్‌లో రిస్క్ అయినా.. దీర్ఘకాలిక పెట్టుబడి మంచి రాబడిని ఇస్తుందని నిపుణులు చెప్పే మాట. ఈ మధ్యకాలంలో మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేసే వారి సంఖ్య పెరుగుతోంది. ఇక్కడ మీరు మంచి వడ్డీ పొందుతారు. 12 శాతం సగటు రాబడితో రూ.5 కోట్లకు చేరుకోవడానికి ఎన్ని సంవత్సరాలు పడుతుందో ఇక్కడ చూద్దాం.స్టాక్ మార్కెట్ లేదా మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టడం వల్ల రిస్కులు ఉంటాయి. నిజానికి బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు, కేంద్ర ప్రభుత్వ పథకాలు, గోల్డ్ బాండ్‌లు వంటి సాంప్రదాయ పెట్టుబడి పథకాలు రిస్క్ లేనివి. హామీ ఆదాయాన్ని అందిస్తాయి. కానీ స్టాక్ మార్కెట్లు, మ్యూచువల్ ఫండ్స్‌లో దీర్ఘకాలికంగా మంచి రాబడిని అందజేస్తాయని నిపుణులు అంటున్నారు. మ్యూచువల్ ఫండ్స్ మీద జనాలు ఆసక్తి చూపడానికి కారణం ఇక్కడ పొందే వడ్డీ.చాలా మ్యూచువల్ ఫండ్స్ సగటు రాబడి 12 శాతం కంటే ఎక్కువ. మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టే ముందు మీరు మునుపటి సంవత్సరాల రాబడిని చూడాలి. ఆర్థిక నిపుణుల సలహా తీసుకుంటే ఇంకా మంచిది. సరైన దాంట్లో ఇన్వెస్ట్ చేయాలి. మ్యూచువల్ ఫండ్స్ ముఖ్యంగా సిప్‌లు, దీర్ఘకాలంలో అద్భుతమైన రాబడిని అందిస్తాయి.సిప్‌లో కనిష్టంగా రూ. 500 నుండి పెట్టుబడి పెట్టవచ్చు. మీ ఆదాయాన్ని బట్టి పెంచుకోవచ్చు. ఏడాదికి సగటున 12 శాతం రాబడిని ఆశించి, సిప్ ద్వారా మ్యూచువల్ ఫండ్స్‌లో నెలకు రూ.10 వేల నుంచి గరిష్టంగా రూ.లక్ష వరకు పెట్టుబడి పెడితే, రూ. 5 కోట్లు సంపాదించాలంటే ఎంత కాలం పడుతుందో చూద్దాం.నెలవారీ రూ. 10,000 సిప్ చేస్తే సంవత్సరానికి 12 శాతం చొప్పున రూ. 5 కోట్లకు పెరగడానికి 32 సంవత్సరాల 11 నెలల సమయం పడుతుంది. నెలకు రూ. 20 వేల సిప్ చేస్తే 27 సంవత్సరాల 3 నెలల్లో రూ.5 కోట్లు సంపాదించవచ్చు. నెలవారీ రూ.25 వేలు సిప్ చెల్లిస్తే రూ.5 కోట్లు రావాలంటే 25 ఏళ్ల 6 నెలల సమయం పడుతుంది. నెలవారీ రూ.30,000 సిప్‌తో 24 ఏళ్లు పడుతుంది. 40,000 నెలవారీ ఇన్వెస్ట్‌తో 21 సంవత్సరాల 9 నెలల వరకు పడుతుంది. రూ. 50,000 నెలవారీ సిప్ 12 శాతం వార్షిక రేటుతో 20 సంవత్సరాలు అవుతుంది. నెలకు రూ. రూ.75,000 సిప్ లెక్కింపుపై 5 కోట్లు సంపాదించడానికి 17 సంవత్సరాలు పడుతుంది. లక్ష పెట్టుబడి పెడితే 15 ఏళ్లలో రూ.5 కోట్లు పొందవచ్చు. నెలవారీ సిప్ మీకు మంచి రాబడులను అందిస్తుంది.గమనిక : మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి ఎప్పుడు ఒకే విధంగా ఉంటుందని చెప్పలేం. భవిష్యత్తులో మారుతూ ఉండవచ్చు. ఆర్థిక నిపుణుల సలహా తీసుకుని పెట్టుబడి పెట్టండి.

# ఒకప్పటి స్టార్ జింబాబ్వే క్రికెటర్ ఇప్పుడు పెయింటింగ్‌లు వేస్తూ.. ఇండియా, ఆస్ట్రేలియా టెస్టు మ్యాచ్‌లో..



హెన్రీ ఒలొంగా పేరు వినిపించగానే ఇండియన్ క్రికెట్ అభిమానులకు సచిన్ టెండూల్కరే గుర్తొస్తాడు. ఒకప్పుడు సచిన్ టెండూల్కర్ ను ఔట్ చేశానని రెచ్చిపోయి సెలబ్రేట్ చేసుకున్న ఈ బౌలర్ ను తర్వాతి మ్యాచ్ లోనే మాస్టర్ చితకబాదాడు. అలా ఫ్యాన్స్ కు గుర్తుండిపోయిన ఈ పేస్ బౌలర్.. ఇప్పుడు ఆస్ట్రేలియాలో పొట్టపోసుకోవడం కోసం పెయింటింగ్స్ వేస్తుండటం గమనార్హం.హెన్రీ ఒలొంగా.. పెయింటర్1990ల చివర్లో జింబాబ్వే క్రికెట్ లో కొంతకాలం పాటు ఓ వెలుగు వెలికిన పేస్ బౌలర్ హెన్రీ ఒలొంగా. అంతేకాదు 2003 వరల్డ్ కప్ సందర్భంగా తన దేశంలో నియంత పాలన చేస్తున్న రాబర్ట్ ముగాబేకు వ్యతిరేకంగా నల్ల బ్యాండు ధరించిన ప్లేయర్ అతడు. ఆ తర్వాత పదేళ్ల పాటు ఇంగ్లండ్ లో గడిపిన అతడు.. 2015లో ఆస్ట్రేలియాకు మకాం మార్చాడు.అప్పటి నుంచి పెయింటింగ్ వేస్తూ జీవిస్తున్నాడు. ఈ మధ్యే ఇండియా, ఆస్ట్రేలియా మధ్య అడిలైడ్ లో జరిగిన రెండో టెస్టు సందర్భంగా గ్రౌండ్ లో పెయింటింగ్ వేస్తూ కనిపించాడు. అక్కడి లైవ్ పెయింటింగ్ వేస్తే అతనికి గంటకు కొంత మొత్తం లభిస్తుంది. దానితోనే అతడు గడుపుతున్నాడు. ఈ సందర్భంగా ఒలొంగాతో మాట్లాడగా.. 1998లో షార్జాలో సచిన్ తన బౌలింగ్ ను చితకబాదడం గురించి గుర్తు చేసుకున్నాడు.1998లో ఏం జరిగిందంటే?1998లో షార్జాలో ఇండియా, జింబాబ్వే మధ్య ఓ మ్యాచ్ జరిగింది. అందులో ఓ షార్ట్ బాల్ తో సచిన్ ను ఒలొంగా ఔట్ చేశాడు. ఆ మ్యాచ్ లో జింబాబ్వే కేవలం 205 పరుగులను డిఫెండ్ చేసుకుంది. ఒలొంగా 46 పరుగులు ఇచ్చి 4 వికెట్లు తీసుకున్నాడు. అయితే అతనికి ఆ ఆనందం ఎక్కువ రోజులు నిలవలేదు.రెండు రోజుల గ్యాప్ లో జరిగిన ఫైనల్ మ్యాచ్ లో సచిన్ లెక్క సరిచేశాడు. ఆ మ్యాచ్ లో ఇండియా 197 పరుగుల లక్ష్యాన్ని సులువుగా ఛేదించింది. సచిన్ 92 బంతుల్లోనే 124 రన్స్ చేశాడు. ముఖ్యంగా ఒలొంగాను టార్గెట్ చేయడం విశేషం. దీంతో అతడు 6 ఓవర్లలోనే 50 పరుగులు సమర్పించుకున్నాడు."ఫైనల్లో అతడు చితకబాదేశాడు. నేను చాలా పరుగులు ఇచ్చాను. ఆ రోజు అతడు అద్భుతంగా ఆడాడు. అతడు చాలా మంచి ప్లేయర్. సచిన్.. అతన్ని ఎప్పుడూ గౌరవిస్తాను" అని హెన్రీ ఒలొంగా అన్నాడు.బుమ్రా, సిరాజ్‌లకు వీరాభిమానిని: ఒలొంగా"నేను సిరాజ్, బుమ్రాలకు అభిమానిని. బుమ్రా బెస్ట్ బౌలర్. ప్రత్యేకమైన యాక్షన్. హై రిలీజ్.. అద్భుతమైన మణికట్టు. షార్ట్ రనప్. అతడు వసీం అక్రమ్ ను గుర్తుకు తెస్తాడు. అతడు ఊపు మీదుంటే ఇండియా తక్కువ స్కోర్లను కూడా డిఫెండ్ చేసుకోగలదు.నేను ఆడే రోజుల్లో ఇండియా అంటే స్పిన్నర్లే. కానీ ఇప్పుడు గంటకు 140 కి.మీ. వేగంతో బౌలింగ్ చేసే వాళ్లు ఎంతో మంది ఉన్నారు. బ్యాటింగ్ లోనూ మంచి ప్లేయర్స్ ఉన్నారు" అని ఒలొంగా అన్నాడు. గత కొన్నేళ్లుగా ఇండియన్ క్రికెట్ చాలా మారిపోయిందని చెప్పాడు.


# గూగుల్ పిక్సెల్ 7ఏపై కనీవినీ ఎరుగని డిస్కౌంట్.. రూ.18 వేల వరకు ఆదా చేసుకోవచ్చు



గూగుల్ ఫోన్‌లకు మంచి డిమాండ్ ఉంది. టెక్ దిగ్గజం గూగుల్ వివిధ శ్రేణి మొబైల్స్ ద్వారా కస్టమర్లను ఆకర్షిస్తోంది. ప్రస్తుతం గూగుల్ పిక్సెల్ 7ఏ ఫోన్ ధరను తగ్గించింది. ఈ మొబైల్ కొంటే 18,000 వరకు ఆదా చేసుకోవచ్చు. ఈ ఫోన్ కొత్త ధర, ఆఫర్లు, ప్రత్యేక ఫీచర్లను తెలుసుకుందాం.ఈ-కామర్స్ వెబ్‌సైట్ ఫ్లిప్‌కార్ట్ గూగుల్ పిక్సెల్ 7 స్మార్ట్‌ఫోన్‌పై భారీ ఆఫర్‌ను ప్రకటించింది. కొత్త ఫోన్ కొనుగోలుదారులకు ఇది బెటర్ ఆప్షన్. ఈ మొబైల్‌లో 64 మెగాపిక్సెల్ కెమెరా ఉంది. ఇది ప్రాసెసర్‌పై పనిచేస్తుంది. ఫోన్ 6.1 అంగుళాల డిస్‌ప్లేను కలిగి ఉంది. ఇందులో 128జీబీ స్టోరేజ్, 4300బ్యాటరీ, 18 ఫాస్ట్ ఛార్జింగ్ ఉన్నాయి. కంపెనీ గత ఏడాది గూగుల్ పిక్సెల్ 7 ఫోన్‌ను విడుదల చేసింది. ఫోన్ 8జీబీ ర్యామ్ ప్లస్ 128జీబీ స్టోరేజ్ వేరియంట్ ధర రూ.43,999 ఉంది. ప్రస్తుతం ఫ్లిప్‌కార్ట్‌లో 36 శాతం తగ్గింపును అందిస్తోంది. ఈ ఫోన్ కేవలం రూ.27,999కే విక్రయిస్తున్నారు. బ్యాంక్ డిస్కౌంట్ అందుబాటులో ఉంది. డిస్కౌంట్ తర్వాత మీరు ఈ మొబైల్‌ను రూ.25,999కి కొనుగోలు చేయవచ్చు. దీని ద్వారా 18,000 వరకు సేవ్ చేయవచ్చు. ఎక్స్ఛేంజ్ ఆఫర్ కూడా అందుబాటులో ఉంది. అలాగే, మీరు ఫ్లిప్‌కార్ట్ యాక్సెస్ బ్యాంక్ కార్డ్‌ని ఉపయోగిస్తే 5 శాతం క్యాష్‌బ్యాక్ పొందవచ్చు. ఈ ఫోన్ చార్‌కోల్, కోరల్, సీ, స్నో రంగులలో కొనుగోలు చేయడానికి అందుబాటులో ఉంది.గూగుల్ పిక్సెల్ 7 మొబైల్ 6.1 అంగుళాల ఫుల్ హెచ్‌డీ ప్లస్ డిస్‌ప్లేను కలిగి ఉంది. ఇది 2400 1080 పిక్సెల్‌ల రిజల్యూషన్, 90రిఫ్రెష్ రేట్‌తో వస్తుంది. ఈ డిస్‌ప్లే గొరిల్లా గ్లాస్ 3 రక్షణను కలిగి ఉంది. గూగుల్ పిక్సెల్ 7 ఫోన్‌లో ప్రాసెసర్ ఉంది. ఇందులో టైటాన్ ఎమ్2 ప్రాసెసర్ కూడా ఉంది. ఈ స్మాం ్ట్‌ఫోన్ ఆండ్రాయిడ్ 13 ఆధారిత ఓఎస్‌తో పనిచేస్తుంది. సరికొత్త ఆండ్రాయిడ్ 15 ఓఎస్‌కి కూడా సపోర్ట్ చేస్తుంది.ఈ స్మార్ట్‌ఫోన్‌లో డ్యూయల్ కెమెరా సెటప్ ఉంది. ఫోన్ ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ మద్దతుతో 64 మెగాపిక్సెల్ ప్రధాన కెమెరాను కలిగి ఉంది. ఇందులో 1 మెగాపిక్సెల్ సెకండరీ కెమెరా కూడా ఉంది. సెల్ఫీలు, వీడియో కాల్స్ కోసం ఫోన్ 13 మెగాపిక్సెల్ ఫ్రంట్ కెమెరాను కలిగి ఉంది.గూగుల్ పిక్సెల్ 7 మొబైల్ 4300 బ్యాటరీ సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఈ బ్యాటరీని ఛార్జ్ చేయడానికి, 18ఫాస్ట్ ఛార్జింగ్ సౌకర్యం ఉంటుంది.

# అబు దాబి టీ10 లీగ్‌లో ఫిక్సింగ్..

## అసిస్టెంట్ కోచ్‌పై ఆరేళ్ల నిషేధం



**దుబాయ్:** మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడిన సన్నీ థిల్లాన్‌కు ఆరేళ్ల బ్యాన్ విధించింది ఐసీసీ. ఎమిరేట్స్ క్రికెట్ బోర్డు ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అబు దాబి టీ10 క్రికెట్‌ఓ ఫ్రాంచైజీకి చెందిన మాజీ అసిస్టెంట్ కోచ్‌ను అన్ని ఫార్మాట్ల క్రికెట్ నుంచి బహిష్కరిస్తున్నట్లు అంతర్జాతీయ క్రికెట్ మండలి తన ప్రకటనలో తెలిపింది. యాంటీ కరప్షన్ కోడ్‌ను ఉల్లంఘించిన 8 మందిలో అసిస్టెంట్ కోచ్ థిల్లాన్ ఒకరు. 2021లో జరిగిన అబుదాబి టీ10 క్రికెట్ లీగ్‌లో ఫిక్సింగ్‌కు పాల్పడినట్లు థిల్లాన్‌పై ఆరోపణలు ఉన్నాయి. అతను మ్యాచ్‌ను ప్రభావితం చేసే ప్రయత్నం చేసినట్లు అభియోగాలు నమోదు అయ్యాయి.

# ఆస్ట్రేలియా వర్సెస్ ఇండియా.. బాక్సింగ్ డే టెస్టు తొలి రోజు టికెట్లు సోల్డౌట్




**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా, ఇండియా మధ్య జరిగే బాక్సింగ్ డే టెసు చెందిన తొలి రోజు టికెట్లు పూర్తిగా అమ్ముడుపోయాయి. డిసెంబర్ 26వ తేదీన నాలుగవ టెస్టు ప్రారంభంకానున్నది. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా జరుగుతున్న టెస్టు సిరీస్‌లో.. ఇరు జట్లు చెరో విజయాన్ని నమోదు చేశాయి. తొలి టెస్టును ఇండియా గెలుచుకోగా, రెండో టెస్టును ఆసీస్ సొంతం చేసుకున్నది. శనివారం నుంచి బ్రిస్బేన్‌లో మూడవ టెస్టు ప్రారంభంకానున్నది. అయితే మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగే బాక్సింగ్ డే టెస్టుకు ప్రత్యేక క్రేజీ ఉంటుంది. ఆ టెస్టుకు చెందిన డే వన్ టికెట్లు అన్నీ అమ్ముడుపోయినట్లు క్రికెట్ ఆస్ట్రేలియా ఇవాళ ప్రకటించింది. నాన్ మెంబర్స్ కోసం డిసెంబర్ 24వ తేదీన కొన్నిటికెట్లను అమ్మకానికి రిలీజ్ చేయనున్నట్లు క్రికెట్ ఆస్ట్రేలియా తెలిపింది.అడిలైడ్ టెస్టును లక్షా 35 వేల మంది ప్రేక్షకులు ప్రత్యక్షంగా వీక్షించారు. తొలి రోజు స్టేడియానికి సుమారు 36 వేల మంది ప్రేక్షకులు హాజరయ్యారు. పెర్త్ టెస్టుకు కూడా భారీ సంఖ్యలో ప్రేక్షకులు హాజరైనట్లు రికార్డులు చెబుతున్నాయి.

# శ్రీలంకతో సిరీస్ గెలిచి.. డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో తొలి స్థానానికి దక్షిణాఫ్రికా



**గబేహా:** స్వదేశంలో శ్రీలంకతో జరిగిన రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను దక్షిణాఫ్రికా 2-0తో గెలుచుకుంది. 348 పరుగుల భారీ ఛేదనలో భాగంగా ఆట చివరిరోజు ఓవర్ నైట్ స్కోరు 205/5తో బ్యాటింగ్‌కు వచ్చిన లంకేయులు.. మరో 33 పరుగులు మాత్రమే జోడించి 238కు ఆలౌట్ అయ్యారు. సఫారీ స్పిన్నర్ కేశవ్ మహారాజ్ (5/76) లంక పనిపట్టాడు. కెప్టెన్ ధనంజయ డిసిల్వ (50) కుశాల్ మెండిస్ (46) ఔట్ అవడంతో సఫారీల విజయం ఖాయమైంది. డేన్ పీటర్సన్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, సౌతాఫ్రికా సారథి టెంబ బవుమాకు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు దక్కింది.ఇక ఈ విజయంతో వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) పాయింట్ల పట్టికలో సౌతాఫ్రికా అగ్రస్థానానికి చేరుకుంది. 63.33 శాతంతో దక్షిణాఫ్రికా తొలి స్థానాన్ని దక్కించుకోగా 60.71తో ఆస్ట్రేలియా రెండో స్థానాన నిలిచింది. 57.29 శాతంతో భారత్ మూడో స్థానంలో ఉంది. ఈనెలాఖరున పాకిస్థాన్‌తో సొంతగడ్డపై జరుగబోయే రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో ఒక్కటి గెలిచినా సఫారీలు డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్తును ఖాయం చేసుకుంటారు. భారత్ విషయానికొస్తే.. ఆసీస్‌తో ఆడబోయే మిగిలిన మూడు మ్యాచ్‌లలో గెలిస్తేనే మిగతా సమీకరణాలతో సంబంధం లేకుండా మూడోసారి ఫైనల్‌కు చేరుకునే అవకాశముంటుంది.

# 7 సీటర్ కార్ల అమ్మకాల్లో ఇదే నెంబర్ వన్.. ప్రారంభ ధర రూ.8.69 లక్షలు!

భారతీయ ఆటోమొబైల్ మార్కెట్లో అనేక 7 సీటర్ కార్లు ఉన్నాయి. ఈ విభాగంలో నెలనెలకు మెరుగైన విక్రయాలు కూడా జరుగుతున్నాయి. నవంబర్ 2024లో అమ్మకాల్లో చూస్తే.. మారుతి సుజుకి ఎర్టిగా నంబర్ 1గా ఉంది. అయితే ఇదే కాలంలో టాటా సఫారీ విక్రయాల్లో భారీ క్షీణత కనిపించింది. 7 సీటర్ కార్లలో టాప్ ఏం ఉన్నాయో చూద్దాం..మారుతి సుజుకి ఎర్టిగామారుతికి చెందిన ఈ సరసమైన 7 సీటర్ కారు గత నెలలో మంచి అమ్మకాలను చూసింది. నవంబర్ 2024లో మొత్తం 15,150 యూనిట్లు ఎర్టిగా అమ్ముడయ్యాయి. ఇది గత ఏడాది ఇదే నెలలో విక్రయించిన 12,857 యూనిట్లతో పోలిస్తే 18 శాతం ఎక్కువగా ఉంది. ఎర్టిగా ప్రారంభ ఎక్స్ షోరూమ్ ధర రూ.8.69 లక్షలు. ఈ 7 సీటర్ కారు పలు ఎయిర్‌బ్యాగ్‌లతో వస్తుంది. సీఎన్జీ మోడ్‌లో 26.11 కి.మీ/కేజీ మైలేజీని అందిస్తుంది. అనేక అధునాతన ఫీచర్లతో వస్తుంది.మహీంద్రా స్కార్పియోమహీంద్రా ఈ సూపర్ ఎస్‌యూవీ అమ్మకాల పరంగా రెండో స్థానాన్ని సంపాదించింది. గత నెలలో స్కార్పియో, స్కార్పియో ఎన్ 12,704 మంది కొత్త కస్టమర్‌లను పొందాయి. ఇది నవంబర్ 2023 నెలలో విక్రయించిన 12,185 కొత్త వాహనాల కంటే 4 శాతం ఎక్కువగా ఉంది.మహీంద్రా ఎక్స్ యంూవీ700మంహీంద్రా ఎక్స్‌యూవీ700 విక్రయాలలో దూసుకెళ్లింది. గత నెలలో మొత్తం 9,100 యూనిట్లను విక్రయించింది. నవంబర్ 2023 నెలలో 7,221 అమ్మకాలు చేసింది. 26 శాతం పెరుగుదలను చూసింది.మహీంద్రా బొలెరోబొలెరో టాప్ 7 సీటర్ కార్ల జాబితాలోకి చేరింది. కానీ దాని అమ్మకాలు క్షీణించాయనే చెప్పాలి. ఎందుకంటే నవంబర్‌లో కంపెనీ మొత్తం 7,045 యూనిట్లను విక్రయించింది. గతేడాది ఇదే నెలలో 9,333 యూనిట్ల అమ్మకాలు చేసింది. దీనితో పోలిస్తే 24 శాతం క్షీణతను చూపుతోంది.టయోటా ఇన్నోవాటాప్ 7 సీటర్ కార్ల లిస్టులో ఇన్నోవా కూడా ఉంది. టయోటా గత నెలలో మొత్తం 7,867 యూనిట్లను విక్రయించింది. ఇది నవంబర్ 2023లో విక్రయించిన 6,910 యూనిట్ల కంటే 14 శాతం ఎక్కువగా ఉంది.నవంబర్ 2024లో విక్రయించిన మరికొన్ని టాప్ 7-సీటర్ కార్లు చూస్తే.. కియా కేరెన్స్ 5672 యూనిట్లు, టయోటా ఫార్చ్యూనర్ 2865 యూనిట్లు, మారుతి సుజుకి ఎక్స్‌ఎల్6 2483 యూనిట్లు అమ్ముడయ్యాయి. హ్యుందాయ్ అల్కాజర్ 2134 యూనిట్లు, టాటా సఫారీ 1563 యూనిట్లుతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# రాం గోపాల్ వర్మకు భారీ ఊరట..

## మూడు కేసుల్లో ముందస్తు బెయిల్

టాలీవుడ్ డైరెక్టర్ రాంగోపాల్ వర్మ ఏపీ హైకోర్టులో భారీ ఊరట లభించింది. వర్మపై నమోదైన మూడు కేసుల్లో ముందస్తు బెయిల్ మంజూరైంది. వర్మపై ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఫొటోలు మార్ఫింగ్ చేసి ఎక్స్‌లో పోస్ట్ చేసిన ఘటనలో ప్రకాశం జిల్లా మద్దిపాడు పీఎస్‌లో కేసు నమోదైన విషయం తెలిసిందే.. దీంతోపాటు సినిమా పోస్టర్లపై అనకాపల్లి, తుళ్లూరు పోలీస్ స్టేషన్‌లలో వర్మ మీద కేసులు నమోదు కాగా.. తాజాగా ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.






కేసు సాగిందిలా..మద్దిపాడు పీఎస్‌లో నమోదైన కేసులో ఏపీ పోలీసులు పలు మార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ.. విచారణకు హాజరుకాని వర్మ ఏపీ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ కూడా దాఖలు చేశాడు. ఇటీవలే ఈ కేసులో రాంగోపాల్ వర్మకు ఏపీలో హైకోర్టులో ఊరట లభించింది. ఇటీవల ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఆర్జీవీ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ చేపట్టిన కోర్టు ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం ముందస్తు బెయిల్ పిటిషన్‌పై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

# అందుకే పోరాటం చేస్తున్నా.. మోహన్ బాబు ఫ్యామిలీ హైడ్రామాపై మంచు మనోజ్

టాలీవుడ్ యాక్టర్ మంచు మోహన్ బాబు ఫ్యామిలీ వార్ కొన్ని రోజులుగా సర్వత్రా చర్చనీయాంశమైంది. ఇప్పటికే మోహన్‌బాబు, కుమారుడు మంచు మనోజ్ మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది, ఈ ఘటనలో కాళ్లకు గాయాలవడంతో మంచు మనోజ్ బంజారాహిల్స్‌లోని టీఎక్స్ ఆస్పత్రిలో చేరాడు. ఈ వ్యవహారంలో ఇప్పటికే మంచు మనోజ్, మోహన్ బాబు ఒకరిపై ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

తన ఇంటి దగ్గర హైడ్రామా నేపథ్యంలో నా బిడ్డలు ఇంట్లో ఉండగా ఇలా చేయడం సరికాదు. నా భార్యా పిల్లలకు రక్షణ లేకుండా పోయింది. నా భార్యాపిల్లలకు రక్షణ ఉండేందుకే బౌన్సర్లను తెచ్చుకున్నా. మా బౌన్సర్లను ఎందుకు బయటకు పంపారు. నా కుటుంబానికి రక్షణ కల్పించాలని పోలీసులను కోరా. పోలీసులను ప్రొటెక్షన్ అడిగితే నా అనుచరులను బెదిరిస్తున్నారు. వారు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు. న్యాయం కోసం అందరినీ కలుస్తానన్నాడు. నేను డబ్బు కోసమే, ఆస్తి కోసం పోరాటం చేయడం లేదు. నా ఆత్మగౌరవం కోసం పోరాటం చేస్తున్నానన్నాడు. .మనోజ్ నుంచి తనకు ప్రాణహాని ఉందని తెలియజేస్తూ రాచకొండ సీపీకి మోహన్ బాబు లేఖ రాశారు. తనకు రక్షణ



కల్పించాలని రాచకొండ సీపీని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు మంచు మనోజ్ పహాడి షరీఫ్‌లో తనపై 10 మంది వ్యక్తులు దాడి చేశారని, విజయ్, కిరణ్ సీసీటీవీ ఫుటేజ్ తీసుకెళ్లారని.. తనకు ప్రాణహాని ఉన్న నేపథ్యంలో రక్షణ కల్పించాలని పోలీసులను కోరాడు. ఈ వ్యవహారంలో ఇప్పటికే మంచు విష్ణు, మంచు లక్ష్మి కూడా ఎంట్రీ ఇవ్వగా.. మరి ఎలాంటి మలుపులు తిరుగుతుందనేది తెలియాల్సి ఉంది.మోహన్‌బాబు ఫిర్యాదులో ఏముంది?రంగారెడ్డి జిల్లా జల్‌పల్లిలోని మంచుటౌన్ షిప్‌లో తాను పదేండ్లుగా నివాసముంటున్నాని మోహన్‌బాబు తన ఫిర్యాదులో తెలిపారు. తన చిన్న కొడుకు మనోజ్, కోడలు మౌనిక అనుచరులతో వచ్చి ఇబ్బందులకు గురిచేస్తున్నారని వెల్లడించారు. తన 7 నెలల కూతురిని వదిలేసి మనోజ్ అతని భార్య బయటకు వెళ్లిపోతారని, ఆ పాపను ఇంట్లో పనిచేసే మహిళనే సంరక్షకురాలిగా ఉంటుందని వెల్లడించారు. ఆదివారం ఉదయం 10 గంటల సమయంలో మనోజ్, 30 మంది అనుచరులు దౌర్జన్యంగా ఇంట్లోకి చొరబడ్డారని, ఇంట్లో ఉన్నవారిని బెదిరించి ఇల్లు ఖాళీ చేయాలంటూ భయపెట్టారని పేర్కొన్నారు. తన ఆస్తులను కాజేసేందుకు మనోజ్ కుట్ర చేస్తున్నారని, తనకు ప్రాణహాని ఉందని, తనకు, తన ఆస్తులకు రక్షణ కల్పించాలని కోరారు.మనోజ్ ఫిర్యాదులో ఏముంది?ఈ నెల 8వ తేదీన ఉదయం సమయంలో గుర్తుతెలియని పది మంది వ్యక్తులు తన ఇంట్లోకి ప్రవేశించి అరుపులు, కేకలు వేశారని, అడ్డుకోబోయిన తనపై దాడి చేసి పరారయ్యారంటూ మనోజ్ సోమవారం పహాడీషరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దవాఖానలో చికిత్స చేయించుకున్నానని, తన కుటుంబానికి ప్రాణహాని ఉందని, బాధ్యులపై చర్యలు పేర్కొన్నాడు.

# ఎన్ని కోట్లు ఇచ్చిన ప్రభాస్, మహేశ్ బాబు, జూనియర్ ఎన్టీర్ జీవితంలో అస్సలు చేయని పనులు ఇవే! ఎందుకంటే?

స్టార్ హీరోలు వారు చేసే సినిమాకు కోట్లల్లో రెమ్యునరేషన్ తీసుకుంటారు. పారితోషికంతోనే కాకుండా ఫ్యాన్స్, ఛరిష్మా, క్రేజ్ ఇలా అన్ని రకాలుగా తెలుగులో స్టార్ హీరోలుగా స్టార్‌డమ్ సంపాదించుకున్నారు ప్రభాస్, మహేశ్ బాబు, జూనియర్ ఎన్టీఆర్. అయితే, వీరికి ఎన్ని కోట్ల రెమ్యునరేషన్ ఇచ్చిన కొన్ని పనులను జీవితంలో అస్సలు చేయరట. మరి ఆ పనులేంటీ?, అవి ఎందుకు చేయరు? అనే ఇంట్రెస్టింగ్ విషయాలు తెలుసుకుందాం.ప్రభాస్జిబాహుబలి సినిమా తర్వాత డార్లింగ్ ప్రభాస్ రేంజ్ పాన్ ఇండియా లెవెల్‌కి వెళ్లిపోయింది. రాజమౌళి తెరకెక్కించిన ఆ సినిమా నుంచి ప్రతి మూవీని పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కిస్తూ గ్లోబల్ స్టార్‌గా ఎదిగాడు ప్రభాస్. అలాంటి ప్రభాస్ కొన్ని కోట్లు ఇచ్చిన చేయని పని బ్రాండ్స్ ప్రమోషన్స్.బాహుబలి మూవీ తర్వాత ప్రభాస్ క్రేజ్ వరల్డ్ వైడ్‌గా విపరీతంగా పెరగడంతో పలు బ్రాండింగ్ సంస్థలు డార్లింగ్‌ను అప్రోచ్ అయ్యాయట. ఓ బ్రాండ్‌కు ప్రమోషన్ చేయమని, అందుకు రూ. 100 కోట్ల రెమ్యునరేషన్ ఇస్తామని చెప్పారట. అయితే, ముందు నుంచ





బ్రాండింగ్ ప్రమోషన్స్‌కు దూరంగా ఉన్న ప్రభాస్ వారి ఆఫర్‌ను సున్నితంగా తిరస్కరించాడని టాక్.మహేశ్ బాబుసూపర్ స్టార్ మహేశ్ బాబు కోట్లు ఇచ్చిన చేయని పని హిందీ సినిమాల్లో నటించడం. ఈ విషయాన్ని ఓ ఈవెంట్‌లో మహేశ్ బాబు ఓపెన్‌గా చెప్పాడు. తనను వాళ్లు భరించలేరని మహేశ్ బాబు చేసిన కామెంట్స్ కాస్తా కాంట్రవర్సీ కూడా అయ్యాయి.

టాలీవుడ్‌లో విపరీతమైన స్టార్‌డమ్ ఉన్న మహేశ్ బాబుకు ఆ స్థాయిలో రెమ్యునరేషన్ ఇచ్చుకోలేం, అందుకే ఆయన అలా అన్నారు అని కంగనా రనౌత్ సపోర్ట్ కూడా చేసింది. మహేశ్ బాబు సినిమాలు పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ అవుతాయ్ కానీ డైరెక్ట్ హిందీ చిత్రాలు చేసే ఛాన్స్ లేదు.జూనియర్ ఎన్టీఆర్‌యంగ్ టైగర్‌గా పేరు తెచ్చుకున్న జూనియర్ ఎన్టీఆర్ ఆర్‌ఆర్‌ఆర్ సినిమాతో గ్లోబల్ స్థాయిలో ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు. సినిమాల్లో ఎలాంటి పాత్రతోపాటు ద్విపాత్రాభినయం, త్రిపాత్రాభినయం చేసి అదరగొడతాడు ఎన్టీఆర్. అలాంటి తారక్ ఒక్క పాత్రను మాత్రం జీవితంలో చేయను అని చెప్పాడు. అదే తారక్ తాత, స్వర్గీయ నందమూరి సీనియర్ ఎన్టీఆర్ పాత్ర. కోట్లు ఇచ్చిన సరే సీనియర్ ఎన్టీఆర్ పాత్ర గానీ, ఆయనకు ఎంతో పేరు తెచ్చిన శ్రీకృష్ణుడి పాత్రను యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ మాత్రం అస్సలు వేయడు. అందుకు ఉదాహరణే ప్రభాస్ కల్కి 2898 ఏడీ మూవీ. ఈ సినిమాలో కృష్ణుడి పాత్రను ఎన్టీఆర్‌నే వేయమని నిర్మాత కోరారు.

# గర్ల్‌ఫ్రెండ్ ఇంట్లో పద్నాలుగు రోజులు

అంకిత్ కొయ్య, శ్రియా కొంతం జంటగా రూపొందిన రొమాంటిక్ లవ్‌స్టోరీ ‘14డేస్ గర్ల్‌ఫ్రెండ్ ఇంట్లో’. శ్రీహర్ష దర్శకుడు. సత్య నిర్మాత. నిర్మాణం పూర్తి చేసుకున్న ఈ చిత్రం త్వరలో విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా ఈ సినిమా స్నీక్ పీక్‌ను సోమవారం హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మేకర్స్ లాంచ్ చేశారు. నిర్మాత మాట్లాడుతూ ‘సెన్సిబుల్ మెసేజ్ ఇస్తూనే ఆద్యంతం నవ్వించేలా సినిమా ఉంటుంది. ఇదో



కొత్త కంటెంట్. అన్ని వయసులవారూ చూడదగ్గ సినిమా ఇది.’ అన్నారు. కొత్తవాళ్లమంతా కలిసి ఈ సినిమా తీశామని, హీరో అంకిత్‌కి మంచి పేరు తెచ్చిపెట్టే సినిమా అవుతుందని దర్శకుడు నమ్మకం వెలిబుచ్చారు. ‘అమృతం’ సీరియల్‌లా అందరికీ నచ్చే సినిమా ఇదని, గర్ల్‌ఫ్రెండ్ ఇంటికి వెళ్లిన హర్ష అనే కుర్రాడు, అక్కడ డోర్ లాక్ అవ్వడంతో ఎలాంటి ఇబ్బందులు పడ్డాడు? అనేది ఫన్నీగా చూపించామని తెలుగమ్మాయి శ్రియ అద్భుతంగా నటించిందని, అంకిత్ తెలిపారు.

# మొదలైన గేమ్ ఛేంజర్ అడ్వాన్స్ బుకింగ్స్.. నెల రోజుల ముందే రామ్ చరణ్ హంగామా




తెలుగులో మోస్ట్ అవేటెడ్ సినిమాల్లో ఒకటైన గేమ్ ఛేంజర్.. సరిగ్గా మరో నెల రోజుల్లో అంటే జనవరి 10న సంక్రాంతి సందర్భంగా థియేటర్లలోకి రాబోతోంది. ఈ సినిమా కోసం చరణ్ ఫ్యాన్స్ ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నారు. మన దగ్గర అడ్వాన్స్ బుకింగ్స్ ఇంకా ప్రారంభం కాలేదు కానీ.. యూకేలో మాత్రం అదిరిపోయే రెస్పాన్స్ తో బుకింగ్స్ మొదలయ్యాయి.
గేమ్ ఛేంజర్ అడ్వాన్స్ బుకింగ్స్మూడేళ్లుగా ఊరిస్తూ వస్తున్న మూవీ గేమ్ ఛేంజర్. రామ్ చరణ్, శంకర్ కాంబినేషన్ లో వస్తున్న పాన్ ఇండియా సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. అందులోనూ ఆర్ఆర్ఆర్ తర్వాత చరణ్ నటించిన పూర్తి స్థాయి మూవీ ఇప్పటి వరకూ రిలీజ్ కాలేదు. దీంతో గేమ్ ఛేంజర్ ఎప్పుడెప్పుడా అని అతని ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు.
ఈ నేపథ్యంలో జనవరి 10న రిలీజ్ కాబోతున్న ఈ మూవీ అడ్వాన్స్ బుకింగ్స్ యూకేలో మొదలయ్యాయి. ఆ దేశంలో జనవరి 9నే ప్రీమియర్ షో పడనుంది. అక్కడి కేంబ్రిడ్జ్ లోని ప్రతిష్టాత్మక ది లైట్ సినిమాస్ చెయిన్ లో ఈ టికెట్ల బుకింగ్ సోమవారమే (డిసెంబర్ 9) ప్రారంభమైంది. ఇప్పటికే ఒక షో టికెట్లు అమ్ముడైపోవడం విశేషం. మిగిలిన షోలకు కూడా చాలా వేగంగా బుకింగ్స్ జరుగుతున్నాయి.
నిజానికి ఇప్పటికే సినీవరల్డ్ చెయిన్ లోనూ గేమ్ ఛేంజర్ అడ్వాన్స్ బుకింగ్స్ మొదలయ్యాయి. అందులోనూ అదిరిపోయే రెస్పాన్స్ వస్తోంది. ఇక అక్కడి ఒడియన్ సినిమాస్, ఇతర చెయిన్స్ కూడా త్వరలోనే బుకింగ్స్ ప్రారంభించనున్నాయి. యూకేలో ఈ మూవీని డ్రీమ్స్ ఎంటర్టైన్మెంట్ యూకే రిలీజ్ చేస్తోంది.గేమ్ ఛేంజర్ మూవీ గురించి..గేమ్ ఛేంజర్ మూవీని శంకర్ డైరెక్ట్ చేస్తున్న విషయం తెలిసిందే. ఇది దిల్ రాజు నిర్మిస్తున్న 50వ సినిమా కూడా. దీంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా భారీ బడ్జెట్ తో సినిమాని నిర్మిస్తున్నారు. ఎప్పుడో ఆర్ఆర్ఆర్ కంటే ముందే ఈ మూవీ మొదలైంది. కానీ మొదట కొవిడ్, ఆ తర్వాత ఇండియన్ 2 షూటింగ్ లో శంకర్ బిజీగా మారడంతో గేమ్ ఛేంజర్ వాయిదా పడుతూ వస్తోంది.మొత్తానికి వచ్చే సంక్రాంతికి సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి రెండు సాంగ్స్ రిలీజైన విషయం తెలిసిందే. జరగండి, నానా హైరానా పేరుతో రిలీజైన ఈ రెండు పాటలూ మంచి హిట్ అయ్యాయి. తమన్ మ్యూజిక్ అందించాడు. ఈ సినిమాలో రామ్ చరణ్, కియారా అద్వానీతోపాటు ఎస్జే సూర్య, అంజలి, శ్రీకాంత్, నవీన్ చంద్ర, సునీల్ లాంటి వాళ్లు నటిస్తున్నారు.గేమ్ ఛేంజర్ మూవీకి పోటీ కాస్త గట్టిగానే ఉండనుంది. సంక్రాంతికే వెంకటేశ్, బాలకృష్ణ నటిస్తున్న మూవీస్ కూడా వస్తున్నాయి. బాలయ్య నటిస్తున్న డాకూ మహరాజ్ మూవీ జనవరి 12, వెంకటేశ్ నటిస్తున్న సంక్రాంతికి వస్తున్నాం మూవీ జనవరి 14న రిలీజ్ కానున్నాయి. ఇక జనవరి 15న సందీప్ కిషన్ మూవీ మజాకా కూడా రాబోతోంది.


# నాగబాబుకు మంత్రి పదవి.. ఇంతకీ శాఖ ఏంటో..?



నటుడు, నిర్మాత, జనసేన ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు ఏపీ కేబినెట్‌లో చోటు దక్కింది. ఆయనను మంత్రివర్గంలోకి తీసుకుంటున్నట్లు ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఇంతకీ నాగబాబుకు ఏ శాఖను కేటాయిస్తారని సినీ, రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.ప్రస్తుతం ఏపీ కేబినెట్‌లో 24 మంది మంత్రులున్నారు. ఏపీ అసెంబ్లీ స్థానాల ప్రకారం 25 మందిని మంత్రి వర్గంలోకి తీసుకునే వీలుంది. మిగిలిన ఆ ఒక్క మంత్రిపదవిని తాజాగా నాగబాబుతో భర్తీ చేయాలని నిర్ణయించారు. జనసేన చీఫ్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విజ్ఞప్తి మేరకు నాగబాబును కేబినెట్‌లోకి తీసుకోవాలని నిర్ణయించినట్టు సమాచారం.

# లాంగ్ గ్యాప్ తర్వాత.. విక్రమ్ తంగలాన్ ఓటీటీలో ఇంప్రెస్ చేసేనా..?

కోలీవుడ్ స్టార్ హీరో చియాన్ విక్రమ్ కాంపౌండ్ నుంచి వచ్చిన చిత్రం తంగలాన్ హిస్టారికల్ డ్రామాగా పా రంజిత్ దర్శకత్వం వహించిన ఈ మూవీలో మాళవికా మోహనన్, పార్వతి తిరువొత్తు ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషించగా.. పశు పతి, డానియెల్ కల్టగిరోన్ కీలక పాత్రలు పోషించారు. ఆగస్టు 15న తెలుగు,తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో గ్రాండ్‌గా



విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద విమర్శకుల ప్రశంసలు అందుకుంది.ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఓటీటీ ప్రీమియర్ అప్‌డేట్ వచ్చేసింది. 100 రోజుల తర్వాత ఓటీటీలోకి వచ్చేసింది. ప్రస్తుతం పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌లో ప్రీమియర్ అయింది. ప్రస్తుతం తమిళం, తెలుగు, కన్నడ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. మరి ఓటీటీలో తంగలాన్‌కు ప్రేక్షకులను ఎలాంటి స్పందన వస్తుందనేది చూడాలి.ఇంకేంటి తంగలాన్‌పై మీరూ లుక్కేయండి. ఈ మూవీని స్టూడియో గ్రీన్, నీలమ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై కేఈ జ్ఞానవేల్ రాజా తెరకెక్కించగా.. జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించాడు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861